తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 101 పేజీలు: 16 వెల: 6.50

SHOWROOM: **ANDHRA PRADESH:** RENAULT **VISAKHAPATNAM** Ph: 8527240397.

12-5pg2exHMNWJQE.qxd:12-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1

భారత్ ఎవరికీ తలవంచదు..

>> ఈ దివ్య సాన్నిధ్యం, ఈ సౌందర్యం, భూమి, ఆకాశం నుండి కురుస్తున్న పుష్ప వర్షం, కాషాయ జెండాల కాంతి, కళ, సంగీతం, నృత్యాల అద్భుత ప్రదర్శనలు, వేద మంత్రాల పఠనం, గర్భగుడిలో నిరంతరం జరుగుతున్న శివ పంచాక్షరీ పారాయణం, వీటన్నిటితో పాటు సముద్రపు అలల ఘోష... సృష్టి అంతా ఏకమై "జై సోమనాథ్! జైజై సోమనాథ్" అని పలుకుతున్నట్లు అనిపిస్తోంది!" అని ప్రధాని మోడీ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. భారత ఆధ్యాత్మిక శక్తి, సాంస్కృతిక చైతన్యాన్ని ఈ అమృతోత్సవం ప్రతిబింబిస్తుందని అన్నారు. పునర్నిర్మించిన ఆలయంలో మహాదేవుని ప్రతిష్ఠ జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగిందని, ఇది 'వెయ్యేళ్ల అమరత్వ ప్రయాణాన్ని' ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. 'తన మూలాలకు కట్టుబడి ఉంటూనే, ఆధునికత శిఖరాలను చేరుకోవడానికి సిద్ధంగా ఉండే భారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పానికి సోమనాథ్ అమృత్ మహోత్సవం ప్రతీక' అని అన్నారు. 'సత్యాన్ని అణచివేయవచ్చు కానీ తుడిచివేయలేమని ఈ సోమనాథ్ ఆలయం మనకు బోధిస్తుంది. విశ్వాసాన్ని సవాలు చేయవచ్చు కానీ ఓడించలేము' అని ఆయన వ్యాఖ్యాంచారు. పవిత్ర పుణ్యక్షేత్రం వారసత్వానికి గుర్తుగా ఒక స్మారక తపాలా బిళ్లను, నాణేన్ని కూడా విడుదల చేశారు.

పోఖ్రాన్ అణు పరీక్షల ప్రస్తావన: 1998లో భారతదేశం నిర్వహించిన పోఖ్రాన్ అణు పరీక్షలను దేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అనుసంధానించారు. పోఖ్రాన్ అణు పరీక్షల వార్షికోత్సవం సోమనాథ్ వేడుకలతో ఒకే సమయంలో రావడం విశేష ప్రాముఖ్యతను కలిగి ఉందని ప్రధాని మోడీ అన్నారు. "ఈ రోజు మరొక కారణం వల్ల కూడా ప్రత్యేకమైనది. సరిగ్గా ఇదే రోజున, అంటే 1998 మే 11న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో ప్రోఖ్రాన్-2 పేరుతో అణు పరీక్షలను నిర్వహించింది" అని పేర్కొన్నారు. "మన శాస్త్రవేత్తలు ప్రపంచం ముందు భారతదేశ బలాన్ని, సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా అలజడి రేగింది. ప్రపంచ అగ్రరాజ్యాలు వ్యూహరచన చేయడం ప్రారంభించాయి. అనేక ఆంక్షలు విధించబడ్డాయి, ఆర్థిక అవకాశాలకు దారితీసే అన్ని మార్గాలూ మూసివేయబడ్డాయి" అని ఆయన అన్నారు. ఈ పరీక్షల తర్వాత భారతదేశం తీవ్రమైన అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొన్నప్పటికీ, రెండు రోజుల తర్వాత అదనపు అణు పరీక్షలను నిర్వహించి ముందుకు సాగిందని ప్రధానమంత్రి తెలిపారు. "మే 11న శాస్త్రవేత్తలు తమ పనిని పూర్తి చేశారు, కానీ మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించబడ్డాయి. భారతదేశ రాజకీయ సంకల్పం ఎంత దృఢమైనదో అప్పుడు ప్రపంచం గ్రహించింది" అని ఆయన అన్నారు. "ఆ సమయంలో, ప్రపంచం మొత్తం భారతదేశంపై ఒత్తిడి తెస్తోంది. కానీ అటల్ జీ నాయకత్వంలో, మాకు దేశమే సర్వస్వం అని బిజెపి ప్రభుత్వం నిరూపించింది. ప్రపంచంలో ఏ శక్తి కూడా భారతదేశాన్ని తలవంచేలా చేయలేదు, లేదా ఒత్తిడికి లొంగేలా బలవంతం చేయలేదు. "శివుడితో పాటు శక్తిని ఆరాధించడం ఎప్పటి నుంచో మన సంప్రదాయంగా వస్తోందని, అందుకే ఈ అణు పరీక్షలకు "ఆపరేషన్ శక్తి" అని పేరు పెట్టారని ప్రధాని మోడీ తెలిపారు. "అర్ధనారీశ్వరుడైన శివుడు కూడా శక్తితోనే పరిపూర్ణమవుతాడు" అని ఆయన అన్నారు. ఈ అంశాన్ని భారతదేశ చంద్రయాన్ యాత్రతో కూడా ప్రధానమంత్రి అనుసంధానించారు. "చంద్రయాన్ యాత్ర విజయవంతమైనప్పుడు, చంద్రునిపై భారతదేశ రోవర్ దిగిన ప్రదేశానికి "శివ శక్తి పాయింట్" అని పేరు పెట్టడం మీకు గుర్తుండే ఉంటుంది" అని ఆయన అన్నారు. "ఎందుకంటే మన విశ్వాసంలో, చంద్రుడు శివునితో, శివుడు శక్తితో ముడిపడి ఉన్నారు. ఈ జ్యోతిర్లింగాన్ని సోమ అంటే చంద్రుడు అనే పదం నుండి సోమ నాథ్ అని పిలవడం ఎంత ఆహ్లాదకరమైన విషయం. "శివశక్తి" తత్వం భారతదేశ శాస్త్రీయ, సాంకేతిక పురోగతికి స్ఫూర్తినిస్తూనే ఉండాలని ప్రధాని మోడీ అన్నారు. "శివశక్తి ఆరాధన అనే ఈ తత్వం దేశ శాస్త్రీయ పురోగతికి స్ఫూర్తినిస్తూనే ఉండాలి" అని ఆయన అన్నారు.

ఆపరేషన్ శక్తి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరీక్షలను భార తదేశ సంకల్పానికి, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి నిదర్శనంగా అభివర్ణించారు. 1951లో పునర్నిర్మించిన ఆలయ ప్రారంభోత్స వానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమనాథ్ అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా, ప్రధాని మోడీ సోమవారం సోమనాథ్ ఆలయంలో కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ బృందం ప్రదర్శించిన వైమానిక ప్రదర్శనను వీక్షి ంచారు.

సోమవారం సోమనాథ్ ఆలయం వద్ద పోస్టల్ స్టాపులు, నాణెం విడుదల చేస్తున్న ప్రధాని మోడీ

సోమనాథ్ ఆలయం భారతదేశ నాగరికత, ఆత్మగౌరవానికి శాశ్వత చిహ్నం: సిఎం చంద్రబాబు

విజయవాడ,మే11, ప్రభాతవార్తప్రతినిధి: సోమనాథ్ అమృత్ మహోత్సవం సందర్భంగా భక్తు లకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలను తెలి యజేశారు. మన దేశం విశ్వాసాలను గౌరవించే భూమిగా సీఎం అభివర్ణించారు. ఈ విశ్వాసం మనం దరినీ ఏకంచేసే గొప్ప శక్తిగా నిలుస్తుంద న్నారు. సోమనాథ్ ఆలయం భారతదేశ నాగరికత, ఆత్మగౌరవానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తుందని కొని యాడారు. ఆలయ పునర్నిర్మాణానికి అంకితమైన వారి త్యాగాలకు, భక్తికి ఇది నిదర్శనంగా సీఎం చంద్రబాబు భావించారు. వికాస్ భీ, విరాసత్ భీ స్ఫూర్తిని ఎన్డీయే ప్రభుత్వం అందిపుచ్చుకుందన్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించం

>> సమకూర్చారు. ఇందులో 4 ఆపరేషన్ టేబుళ్లు, 5మల్టీపారా మానిటర్లు, వీన్ ఫైండర్లు, రోగుల విశ్రాంతి కోసం 20 కుర్చీలను అంద జేసి, వాటిని తక్షణమే వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే బాధ్యతారాహిత్య సిబ్బందిపై కఠినంగా ఉం టామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎం.కృష్ణ మూర్తి, ఆసుపత్రి ఇన్చార్జి సూపరిం టెండెంట్ డాక్టర్ మహారాజ్, పలువురు వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు స్వీకరించారు. అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా తరలివచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని అధికారులను ఆదే శించారు. కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, ఆర్డీఓ ఎమ్.కృష్ణ మూర్తి, తహసిల్దార్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

13 మంది విద్యార్థులను అభినందించిన మంత్రి: ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన వెంటనే రూపొందించిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అద్భుత ఫలితాలను ఇచ్చింది. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

దేశ పురోగతిని ఆపలేరు

>> దోహద పడుతుందని అన్నారు. ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన పశ్చిమ బెంగాల్, గత కొంతకాలంగా అభివృద్ధి ఆలోచనలే లేకుండా వెనుకబడిపోయిందని ఆయన అభిప్రాయ పడ్డారు. 1990లలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఎన్నో అవకాశాలు కల్పించాయని, టెలికాం, విద్యుత్, రహదారుల రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ఆ సంస్కరణల్లో తాను కూడా భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ప్రోజ్యూమర్‌ఖి (ఉత్పత్తిదారువినియోగదారు) విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. మైక్రో గ్రిడ్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా నష్టాలను తగ్గిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నారని, దీని ద్వారా భూసారాన్ని పెంచుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నామని వివరించారు. ప్రతీ సవాలు ఒక అవకాశాన్ని సృష్టిస్తుందని, భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరని (అన్‌స్టాపబుల్), త్వరలోనే దేశం ఒక గ్లోబల్ జెయింట్‌గా మారుతుందని చంద్రబాబు అన్నారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని ఆయన స్పష్టం చేశారు.

లింక్‌కు అనుమతులివ్వండి

>> వివరించారు. ప్రస్తుతం కుడి కాలువ 95 శాతం మేర ఎడమ కాలువ పనులు 78 శాతం మేర పూర్తి అయినట్టు తెలిపారు. కాలువల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీఎంబర్సు చేయాలని జలశక్తిశాఖ మంత్రికి చంద్ర బాబు విజ్ఞప్తిచేశారు. ప్రాజెక్టు తదుపరి పనులకు సంబంధించి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రధానమంత్రి కృషి సీంచాయి యోజన కింద రాష్ట్రంలోని వివిధ పథకాల పునరుద్ధరణ, ఆధునీకరణకు నిధులు మంజూరు కోరుతూ లేఖ ఇచ్చిన సీఎం." హర్ ఖేత్ కో పానీ "కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల మరమ్మతులు, పునరుద్ధరణ ,ఆధునీకరణ, కాలువల పూడిక తీత, గట్ల బలోపేతం లాంటి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 200 టీఎంసీల వరద జలాలలను మళ్లించేలా పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నట్టు వెల్లడించారు.. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్తామని పేర్కొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ నీటి అవసరాలకు అనుగుణంగా 8 వేల క్యూసెక్కుల సామర్థంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనికి అవసరమైన భూసేకరణ కోసం ఒడిశాను ఆదేశించాల్సి ందిగా కేంద్ర జలశక్తి శాఖకు లేఖ ఇచ్చిన సీఎం చంద్రబాబు వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి గెజిట్ ప్రకారం ముందుకెళ్తామన్నారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కేంద్రమంత్రి పాటిల్ తో భేటీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరవు రహితంగా మార్చే ప్రాజెక్టు పోలవరమని అన్నారు. కేంద్రం అందిస్తున్న సహకారానికి మంత్రి నిమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి కానుందని పేర్కొన్నారు. ప్రధాని చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ పట్టించుకోని తుంగభద్రకు మొత్తం గేట్లను కొత్తవి నిర్మిస్తున్నామని అన్నారు. గోదావరికావేరి నదుల అనుసంధానం యాక్షన్ ప్లాన్ తయారీపై కేంద్రమంత్రి పాటిల్‌తో చర్చించామని నిమ్మల వెల్లడించారు.

సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి సిఆర్‌పాటిల్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నిమ్మల

మాజీ మంత్రి కాకాణిపై మరో కేసు నమోదు

>>పట్ల నిరసిస్తూ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయం అడిగిన బాధితుడిని ఎటువంటి రిపోర్టులు లేకపోయినా పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హనీఫ్ తీవ్రంగా కొట్టి బెదిరించి కొట్టడాన్ని వీడియో తీసి ఆయన్ను ఆదేశించిన టిడిపి శ్రేణులకు పంపి ఎస్ఐ అవాచికంగా వ్యవహరించాడని ఆరోపణతో కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసిపి శ్రేణులతో కలిసి స్టేషన్ ముందు నడి రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కానీ దురుసుగా వ్యవహరించిన ఆ ఎస్ఐ పై విచారణ ఏమైందో తెలియదు కానీ నిరసన వ్యక్తం చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులపై ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించారంటూ తాజాగా ఎస్ఐ మరో కేసును నమోదు చేసారు. ఈ విషయమై సర్వత్రా కేసు విషయం చర్చనీయాశమైయింది.

నీట్ 2026 పేపర్ లీక్!

>> సరిపోలాయని గుర్తించింది. ఈ గెస్ పేపర్ కేరళలోని ఒక మెడికల్ కాలేజీలో చదువుతున్న విద్యార్థికి చెందినదని , అతను మే 1న తన స్నేహితుడికి ఇవ్వగా అది వాట్సాప్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కోచింగ్ , పీజీ సెంటర్లలోని విద్యార్థులకు చేరిందని తేలింది. గెస్ పేపర్ ను ఒక్కో అభ్యర్థికి భారీ మొత్తాలకు విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు సుమారు 13 మంది అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేసి లోతుగా విచారిస్తున్నారు.

లీకు వార్తలపై ఎన్‌టిఏ స్పందన: ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం పై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) స్పందించింది. దీనిపై ఆదివారం ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది. ప్రశ్నపత్రం లీక్ అయిందన్న వార్తలను కొట్టిపారేసింది. 2026 మే 3న పరీక్ష పూర్తి భద్రతా ప్రోటోకాల్‌లతో నిర్వహించామని పేర్కొంది. ప్రశ్నాపత్రాలు జిపిఎస్ ట్రాకింగ్ వాహనాల ద్వారా, ప్రత్యేక వాటర్‌మార్క్ గుర్తులతో రవాణా చేయబడ్డాయని తెలిపింది. పరీక్షా కేంద్రాల్లో ఏ ఐ ఆధారిత నిఘా వుంటుందని స్పష్టం చేసింది. అయితే మే 7 రాత్రి పరీక్ష జరిగిన నాలుగు రోజుల తర్వాత పరీక్షకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందిందని తెలిపింది. మీడియాలో వస్తున్న వార్తలు, కొందరిని అదుపులోకి తీసుకోవడాలు తదితర చర్యల్లో పాల్గొంటున్న సంస్థలకు కృతజ్ఞతలు తెలిపింది. విచారణకు కావలసిన సహకారాన్ని ఎన్ టి ఏ అందిస్తోందని స్పష్టం చేసింది. నిజాయితీగా పరీక్ష రాసిన విద్యార్థుల కృషి , నిబద్ధతపై ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. ఈ తరహా వార్తలు కలిగించే ఆందోళనను తమకు తెలుసని, దర్యాప్తు సంస్థలు తమ పని పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించింది.

తెలుగు రాష్ట్రాల నుండి 1.50 లక్షలకు పైగా విద్యార్థుల్లో ఆందోళన: డాక్టరు అవ్వాలనే కల నెరవేర్చుకునేందుకు దేశవ్యాప్తంగా సుమారు 22.05 లక్షల మంది విద్యార్థులు నీట్ 2026 పరీక్షకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుండి 58 వేలకు పైగా విద్యార్థులు, పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుండి సుమారు 91వేలకు పైగా అభ్యర్థులు పరీక్ష రాశారు. అయితే ఈ లీక్ వ్యవహారంతో విద్యార్థులు , తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు స్పందిస్తూ నీట్ పరీక్ష పై వస్తున్న ఆరోపణలు లక్షలాది విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. 2024లో జరిగిన అక్రమాల తర్వాత కూడా 2026లో మళ్లీ ఇలాంటి వివాదం రావడం ఎన్‌టీఏ భద్రతా వ్యవస్థలో లోపాలను ఎత్తి చూపుతోం దని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం పై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో లేదా సీబీఐ నేతృత్వంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, ఎన్ టి ఏ భద్రతా ఏర్పాట్లు, ప్రశ్నాపత్రం సిద్ధం చేసే ప్రక్రియ, కోచింగ్ సెంటర్ల పాత్రను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.

డిజిటల్ వాణిజ్య కారిడార్

>> ముఖ్యంగా సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం . కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాంఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "సీఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ఫార్మాస్యూటికల్ రంగాల్లో వాణిజ్య అనుసంధానం కోసం సీఐసీ సహకారం ఆశిస్తున్నా అన్నారు.. సీఐసీకి చెందిన బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి కాగిత రహిత వాణిజ్యం, సరుకు రవాణాలో పారదర్శకత తీసుకురావచ్చు. దీని కోసం ఏపీలోని ఓడరేవుకు, సింగపూర్‌కు మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలి" అని కోరారు. కోవిడ్ మహమ్మారికి ముందు సీఐసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి చైనాకు మిర్చి ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని, అయితే సంస్థాగత మద్దతు కొరవడటంతో ఆగిపోయిందని లోకేష్ గుర్తుచేశారు. "ఆ వాణిజ్య కారిడార్‌ను పునరుద్ధరించడం ద్వారా గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్‌ను అందించవచ్చు. ఇందుకు సీఐసీ తమ ప్లాట్‌ఫాం ద్వారా సహకరించాలి. రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ) నాణ్యమైన సరుకును గ్రేడింగ్ చేసి సరఫరా చేస్తాయి. కొనుగోలుదారులతో అనుసంధానం, వాణిజ్య ఫైనాన్సింగ్ వంటి విషయాల్లో సీఐసీ తోడ్పాటు అందించాలి. ముందుగా మిర్చి ఎగుమతులపై పైలట్ ప్రాజెక్టు ప్రారంభిద్దాం" అని లోకేశ్ సూచించారు. ఇందుకోసం సీఐసీ తన చైనా కొనుగోలుదారుల నెట్‌వర్క్‌ను, ఫైనాన్స్ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయాలని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశానికి సూచన

మిర్చితో పాటు ఏపీ నుంచి ఎగుమతికి అనువైన ఇతర సరుకులను గుర్తించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. "ఏపీలోని ఎగుమతిదారులు, సీఐసీ, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, ఎస్‌జీఎక్స్‌లను ఒకచోట చేర్చి ఖిఏపీ-సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్ఖి సమావేశాన్ని నిర్వహించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓడరేవుల ఆధారిత పారిశ్రామికీకరణపై దృష్టి సారించిందని, తద్వారా రాష్ట్ర ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, మిర్చి ఎగుమతుల్లో 4045 శాతం వాటా కలిగి ఉందని వివరించారు.

ప్రతిపాదనలు పరిశీలిస్తామన్న సీఐసీ సీఈవో

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై సీఐసీ సీఈవో గ్లోరియా ఊ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులు, అమ్మకందారులు, లాజిస్టిక్స్ ప్రొవైడర్లను అనుసంధానించే ఒక డిజిటల్ బీ2బీ మార్కెట్‌ప్లేస్ అని ఆమె వివరించారు. బ్లాక్‌చెయిన్ ఆధారిత భద్రత, ఒకే క్లిక్‌తో కస్టమ్స్ క్లియరెన్స్, సప్లై చైన్ ఫైనాన్స్ వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని గ్లోరియా వూ హామీ ఇచ్చారు.

14న రాష్ట్ర కేబినెట్ సమావేశం

విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 14న ఉదయం 10.30 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను 13వ తేదీ ఉదయం 11 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలపి అన్ని శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఏపీ పెట్టుబడుల మండలి సమావేశం ఆమోదించిన అంశాలు మూడు రోజుల అసెంబ్లీ నిర్వహణ తదితర అంశాలపై మంత్రి మండలి సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది.

కానిస్టేబుల్ దారుణ హత్య

>> సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఏఎస్పీ మనీష్ పాటిల్ దేవరాజ్, టూ టౌన్ సీఐ అప్పలనాయుడు, క్లూస్‌టీం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ నిందితుల కదలికలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటన పాత కక్షలా లేక వ్యక్తిగత కక్షల అనేదానిపై పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పడవ మునిగి ఇద్దరు మృతి

గుంటూరు, మే 11 ప్రభాత వార్త ప్రతినిధి : పల్నాడు జిల్లా జిల్లా నరసరావుపేట మండలంలోని కాకాని చేపల చెరువులో పడవ మునిగి ఇద్దరు కూలీలు మృతి చెందారు. చేపలకు ఆహారం వేసేందుకు సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ముగ్గురు కూలీలు పడవలో వెళ్లారు. ఈ క్రమంలో పడవ అదుపు తప్పి చెరువులో బోల్తా పడింది. ముగ్గురిలో ఒకరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకోగా మరో ఇద్దరు చెరువులో మునిగిపోయారు. గల్లంతైన వారు పిట్టంబండ్ల హస్సాన్ బుడే (53), అగ్రహారం హుస్సేనా (32)లుగా గుర్తించారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఫైర్ సిబ్బంది, స్థానికులు చెరువులో గాలింపు చేపట్టగా హస్సాన్ బుడే మృతదేహం లభ్యమయ్యింది. మరొకరి కోసం ఫైర్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చేపట్టారు.

హోంమంత్రి అమిత్ షాతో సిఎం చంద్రబాబు భేటీ

విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి: దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. సోమవారం ఉదయం హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు.. విభజన హామీలు, పెండింగ్ ప్రాజెక్టలతోపాటు నిధుల కేటాయింపులపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటు గతంలో హామీ ఇచ్చిన మేరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారు. విభజన అంశాలతో పాటు వివిధ పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల్ని మంజూరు చేయాలని ఆయన కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లో చేసిన కేటాయింపులతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్ట్ సత్వరం పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. అమిత్‌షా, చంద్రబాబుల మధ్య ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికలు, ముఖ్యంగా బెంగాల్ ఎన్డీఏ విజయం తదితరంశాలపై కీలక చర్చ జరిగిందని సమాచారం. ఏపీలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి ప్రభుత్వ విధానాల అమలుపై ఈ బేటీలో ప్రస్తావనకు వచ్చిందంటున్నారు. ఇక ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్రదేవ్‌తో సహా నీతిఆయోగ్ సభ్యులతో సీఎం సమావేశం కానున్నారు.

సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సమావేశమైన సిఎం చంద్రబాబు

నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం

విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి: ఉత్తర శ్రీలంక తీరం, నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం నెలకొంది. దాంతో రాగల 48 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశముంది. దాని ప్రభావంతో రేపు పలు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో తేలికపాటి వర్ష సూచన ఉంది. రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోలవరం అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, తూ.గో., ప.గో., కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, చిత్తూరు, జిల్లాల్లో వర్ష సూచన ఉం డగా, తిరుపతి, పోలవరం, అల్లూరి జిల్లాల్లో పలుచోట్ల వడగాలులు వీచే అవకాశముంది. ఇక విజయవాడలో 42.3, ఏలూరు జిల్లా కుక్కునూరులో 42.1డిగ్రీలు, కూనవరం (పోలవరం)లో 42.1, మంత్రాలయంలో 41.5 డిగ్రీలు కొప్పెరపాడు (ప్రకాశం)లో 41.4, కడపలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కానుంది. అదే విధంగా తాడేపల్లి (ప.గో.)లో 41.2, అచ్చంపేట (పల్నాడు)లో 40.9 డిగ్రీలు, రాయదుర్గం (అనంతపురం)లో 40.8, పెదపారుపూడి (కృష్ణా)లో 40.7డిగ్రీలు, దోర్నిపాడు (నంద్యాల)లో 40.7, నందనమారెళ్ల (మార్కాపురం)లలో 40.6 డిగ్రీలు నమోదు కానుంది.

ప్రజా అర్జీలపై త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలి

శ్రీకాకుళం, మే 11 ప్రభాతవార్త : పబ్లిక్‌గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించే ప్రజా అర్జీలను త్వరితగతిన పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 62 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదులపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీ లించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అమరావతిలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం

>> బృందానికి అధికారులు వివరించారు. నగరంలో 40 కిలోమీటర్ల మేర భారీగా 'అవెన్యూ ప్లాంటేషన్' (పచ్చదనం) చేస్తున్నారు. రాజధానిలోని మూడు ప్రధాన ప్రాంతాల్లో భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ రిజర్వాయర్ల పైన ఎకో టూరిజం తరహాలో భారీ పర్యాటక ప్రాజెక్టులను రూపొందిస్తున్నామన్నారు. ఇక్కడ నిర్మిస్తున్న గ్రావిటీ కెనాల్ పొడవు 7.8 కిలోమీటర్లు ఉంటుంది. ఇందులో ప్రత్యేకంగా బోటింగ్ సదుపాయం తీసుకురానున్నారు. 5 వేల స్క్వేర్ మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లు చేశారు. ఆ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. ఈ పర్యాటక ప్రాజెక్టుల రూపకల్పన కోసం ఇప్పటికే నిపుణులైన ఆర్కిటెక్టులను నియమించినట్లు వెల్లడించారు. వీటన్నింటితో పాటు రాజధాని ప్రజల కోసం అత్యున్నత స్థాయి రవాణా వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ కూడా ప్రపంచ బ్యాంకు బృందంతో పాటే ఉన్నారు. క్షేత్రస్థాయి పనుల పరిశీలన అనంతరం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి వెళ్లింది.

అక్కడ యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన క్వాంటం కంప్యూటర్ సెంటర్‌ను వారు ఎంతో ఆసక్తిగా చూశారు. అక్కడ విద్యార్థులు, అధ్యాపకులు చేస్తున్న సాంకేతిక, పరిశోధనా కార్యకలాపాలను యూనివర్సిటీ అధికారులు బృందానికి వివరించారు. సాంకేతికత వినియోగంపై బృందం హర్షం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ సందర్శన పూర్తయిన తర్వాత ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం తిరిగి సీఆర్డీఏ కార్యాలయానికి చేరుకుంది.

అక్కడ ఏపీ సీఆర్డీఏ కమిషనర్ విజయ రామరాజుతో ప్రతినిధుల బృందం సమావేశమైంది. ప్రస్తుతం అమరావతిలో జరుగుతున్న భారీ భవనాల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో కమిషనర్ వారికి వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పురోగతి గురించి ప్రపంచ బ్యాంకు బృందానికి కమిషనర్ విజయరామరాజు తెలియజేశారు.

వారం - వర్జ్యం

12-05-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
దశమి మ.2.46
పూర్వాభాద్ర రా.1.13
వర్జ్యం : ఉ.7.46-ఉ.9.21
దు.ఉ.8.11-ఉ.9.02, 2) రా.11.38-రా.12.29
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

వార్తాఫలం

మేషం: బాధ్యతల వెనుక ఉన్న క్లిష్టమైన సమస్యలు ఒక్కొక్కటిగా మీ ముందుకు వస్తాయి. వాహన యోగం కలదు.

వృషభం: సంతాన పురోగతిపై పునః పరిశీలన చేసి కొన్ని కొత్త నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ గౌరవానికి హాని ఉండదు.

మిథునం: ప్రతిష్ఠ పెరుగుతుంది. కొనుగోలు, అమ్మకాలు విషయాలు లాభిస్తాయి. అప్రయత్నంగా పనులు పూర్తి చేస్తారు.

కర్కాటకం: కొద్దిపాటి ఒడిదుడుకులు మినహా ఈ రోజు సాఫీగా సాగుతుంది. ఆప్తుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

సింహం: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

కన్య : కుటుంబ విషయములో ఇతరుల జోక్యం అధిక మౌతుంది. పోటీ పరీక్షలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు.

తుల : ఓర్పు బాగా అవసరము. ఋణ యత్నము ఫలిస్తుంది. మీకు రావలసిన ప్రతిఫలము కొద్దికొద్దిగా చేతికి అందుతుంది.

వృశ్చికం: విదేశీ వస్తువుల ఆకర్షణనుండి బయట పడుటకు జాగ్రత్త వహించండి. స్థిరాస్తి విషయములో ఒక నిర్ణయమునకు వస్తారు.

ధనుస్సు: శ్రేయోభిలాషుల సలహాలు సంప్రదింపులు పాటించడం మంచిది. స్వయంగా వాహనాలు నడపకపోవడం మంచిది.

మకరం: చికాకులు ఉన్నప్పటికీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించ గలుగుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

కుంభం: అస్తవ్యస్తంగా ఉన్న చాలా వ్యవహారాలను మీ ప్రతిభతో అనుకూలంగా మలచుకుంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

మీనం: శుభకార్యములకు బహుమతులకు చందాలను, ధనమును అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. మిత్రుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-5Pg3exHMNWJQE.qxd:12-5Pg3exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 101 పేజీలు: 16 వెల: 6.50

హోంమంత్రి అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

నైరుతి బంగాళా ఖాతంలో అల్పపీడనం

2లో

దేశ పురోగతిని ఆపలేరు

సోమవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

గ్లోబల్ జెయింట్‌గా భారత్ ఆవిర్భావం

క్వాంటం, ఎఐ, ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఎంతో అభివృద్ధి

ప్రధాని సూచించిన 8 అంశాలతో ముందుకు

సిఐఐతో సుదీర్ఘ అనుబంధం: సిఎం చంద్రబాబు

విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి: దేశ స్వయం సమృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచిన 8 అంశాల జాతీయ మిషన్‌ను ప్రతిఒక్కరూ స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సంస్కరణల వాది అయిన ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థానానికి చేరుతుంది అన్నారు. తాజ్ ప్యాలస్ లో జరుగుతోన్న సీఐఐ బిజినెస్ సమ్మిట్‌కు హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ సీఐఐతో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. పెట్టుబడుల గురించి సీఐఐతో కలిసి పనిచేశాను అన్నారు. దేశ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలే నా అజెండా. అన్నారు. నాలెడ్జీ, టెక్నాలజీ, ట్రస్ట్, స్పీడ్ అనే అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా పోటీ ఉందిఅన్నారు. పరిశ్రమల ఎకోసిస్టమ్, పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఐఐ చాలా కృషి చేసింది. 1990లో వచ్చిన సంస్కరణలను అందిపుచ్చుకుని మనం అంతా కలిసి ముందుకు వెళ్లాంఅన్నారు. క్వాంటం, ఏఐ, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్, ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్ రంగాలను అందిపుచ్చుకునేలా మనం పనిచేస్తున్నాంఅన్నారు. వేర్వేరు రంగాల్లో గ్లోబల్ ట్యాలెంట్ కూడా మనకు ఉంది అన్నారు. దేశానికి సరైన చోట సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు అన్నారు. ఆర్థిక సంస్కరణలు దేశానికి చాలా అవకాశాలు కల్పించాయి. చాలా ఆవిష్కరణలకు కారణం అయ్యాయి. టెలికామ్ డీరెగ్యులేషన్, ఓపెన్ స్కై పాలసీ, విద్యుత్ సంస్కరణలు, రహదారులు లాంటి విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ సంస్కరణల్లో నేను కూడా భాగస్వామిని కావటం సంతోషంగా ఉంది అన్నారు. ప్రస్తుతం దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయి అన్నారు. పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో మంచి ఫలితాలు వచ్చాయి గతంలో పశ్చిమ బెంగాల్ దేశానికే ఆదర్శంగా ఉండేది. కాని గత కొంత కాలంగా ఆ రాష్ట్రానికి అభివృద్ధి ఆలోచనలే లేకుండా పోయాయి అన్నారు. 8 అంశాలతో కూడిన నేషనల్ మిషన్ ను ప్రధాని మోదీ ప్రజలకు ఇచ్చారు. బంగారం కొనుగోలును వాయిదా వేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, విద్యుత్ ఉత్పత్తిని కూడా సూచించారు. ప్రతీ ఇల్లూ, పరిశ్రమ, పొలం అన్నీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కావాలి. ప్రజా రవాణాను వినియోగించాలని కూడా ప్రధాని స్పష్టంగా పేర్కొన్నారు. యుద్ధానంతర పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు మనం చూశామన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అన్న నినాదాన్ని కూడా ప్రధాని ఇచ్చారు. దానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మనకు ఉన్నాయి. గ్రేటర్ సెల్ఫ్ రిలయన్స్ అనే అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. ప్రకృతి సేద్యం అన్నది ఓ కీలకమైన అంశంగా మారింది. తద్వారా ఎరువుల దిగుమతి తగ్గుతుంది. మనం స్వయం సమృద్ధి సాధిస్తాం. ఈ జాతీయ టాస్క్ ను మనం అంతా కలిసి సాధించాలి. ప్రతీ సవాలూ ఓ అవకాశాన్ని మనకు సృష్టిస్తుంది.

దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్: ప్రధాని ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలోప్రోజ్యూమర్ (ఉత్పత్తిదారువినియోగదారు) విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. మైక్రో గ్రిడ్ వ్యవస్థ ద్వారా విద్యుత్‌సరఫరా నష్టాలను తగ్గిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యం వల్ల ఎరువుల దిగుమతి తగ్గి దేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది. ప్రకృతి సేద్యం వల్ల ఎరువుల దిగుమతి తగ్గి దేశం స్వయం సమృద్ధి అన్నారు. మొతమ్మీద ఇది ఒక జాతీయ టాస్క్ అని, దీన్ని అందరూ కలిసికట్టుగా సాధించాలని ఆయన అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ లభించారని చంద్రబాబు ప్రశంసించారు. సంస్క రణల వాది అయిన మోదీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయని, ఇది అభివృద్ధికి >>2

సోమవారం సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోదీ

భారత్ ఎవరికీ తలవంచదు..

దేశ అభేద్య స్ఫూర్తికి సోమనాథ్ ప్రతీక

మన 'ఆపరేషన్ శక్తి' దుర్భేద్యం

పోఖ్రాన్ అణుపరీక్షలతో భారత్ శక్తి ప్రపంచానికి వెల్లడి

సోమనాథ్ అమృతోత్సవాలలో 'మహాపూజ'లు నిర్వహించిన ప్రధాని మోడీ

ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

గిర్ సోమనాథ్(గుజరాత్), మే 11: గుజరాత్‌లోని ప్రభాస్ పటాన్‌లో సోమవారం నిర్వహించిన "సోమనాథ్ అమృత్ మహోత్సవ్" వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, సోమనాథ్ ఆలయాన్ని భారతదేశపు "అభేద్య స్ఫూర్తికి", "నాగరిక చైతన్యానికి" ప్రతీకగా అభివర్ణించారు. శతాబ్దాలుగా విధ్వంసాలు, దండయాత్రలు ఎదురైనా పదేపదే పుంజుకునే దేశ సామర్థ్యానికి ఈ ఆలయం ప్రతీక అని అన్నారు. "జై సోమనాథ్", "హర హర మహాదేవ్" నినాదాలతో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, "ప్రభాస్ పటాన్ ప్రాంతం ఒక ప్రత్యేకమైన ఉత్సాహంతో నిండిపోయింది. దైవిక కాంతితో వేగిపోతోంది" అని కొనియాడారు. "ఈ మహాదేవుని >>2

అమరావతిలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం

విజయవాడ.మే 11,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతిలో. ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో చేపడుతున్న వరద నియంత్రణ ప్రణాళికలు, పర్యాటక అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులను ఈ బృందం క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించింది. రాజధానిపై భవిష్యత్తులో వరద ప్రభావం పడకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. ప్రతినిధుల బృందం ఎన్16 జంక్షన్ సమీపానికి చేరుకుంది. అక్కడ వేగంగా జరుగుతున్న గ్రావిటీ కెనాల్ అభివృద్ధిపనులను ప్రత్యక్షంగా పరిశీలించింది. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్, సీఎండీ లక్ష్మీ ్మ పార్థసారథి వరద నియంత్రణ చర్యలను ప్రపంచ బ్యాంకు బృం దానికి వివరించారు. వందేళ్లలో ఎప్పుడూ లేనంత వరద వచ్చినా సులభంగా తట్టుకునేలా ఒక బృహత్తర ప్రణాళికను రూపొం దించామని బృందానికి స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ ఆధారంగా వాగులు, కాలువలను వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. రాజధాని పరిధిలోని చెరువుల అభివృద్ధి పనులను కూడా ఎంతో శాస్త్రీ యంగా చేపడుతున్నామని ఆమె వివరించారు. అమఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలను కూడా >>2

మాజీ మంత్రి కాకాణిపై మరో కేసు నమోదు

పొదలకూరు (నెల్లూరు), మే 11, ప్రభాత వార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై కేసుల నమోదు పర్వం ప్రారంభమైయ్యింది. దాదాపు 25 కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షుడుగా కాకాణి ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఏదో ఒక కారణం చూపిస్తూ కేసులు పెడుతున్నారని వైసిపి ఆరోపణ చేస్తోంది. ఏది ఏమైనా తాజాగా ఓ రైతు విద్యుత్ కనెక్షన్ విషయంలో పొదలకూరు విద్యుత్ ఎఇ లంచం తీసుకుని మరీ పని చేయకుండా తెలుగుదేశం నాయకులతో చెప్పియమని చెప్పటంతో ఈ విషయం కాస్త బయటకు పొక్కింది. వైసిపి శ్రేణులపై కక్ష సాధిస్తున్న తెలుగుదేశం నాయకుల తీరు పట్ల విద్యుత్ శాఖ ఎఇ అవినీతి >>2

నీట్ 2026 పేపర్ లీక్!

పరీక్షకు ముందు కేరళ నుండి రాజస్థాన్ విద్యార్థులకు గెస్ పేపర్

సుమారు 140 ప్రశ్నలు యథాతథంగా పరీక్షలో..

విచారణ చేపట్టిన రాజస్థాన్ ప్రత్యేక దర్యాప్తు బృందం

పేపర్ లీక్ ఆరోపణలను కొట్టిపారేసిన ఎన్‌టిఎ

తెలుగు రాష్ట్రాల నుండి 1.50లక్షల మంది విద్యార్థులు నీట్‌కు హాజరు

గుంటూరు, మే 11 ప్రభాతవార్త ప్రతినిధి : అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల ఎంపిక కోసం నిర్వహించే నీట్ పరీక్ష పై మరోసారి నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద పరీక్షగా చెప్పబడుతున్న నీట్ నిర్వహణలో ఎన్ టి ఏ సామర్థం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీట్ 2026 పరీక్ష ప్రశ్నావళిలోని కొన్ని ప్రశ్నలు గెస్ పేపర్ రూపంలో ముందుగానే లీక్ అయ్యాయనే వార్తలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం అయ్యాయి. 2024లో జరిగిన నీట్ పరీక్ష గందరగోళం తర్వాత కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశాయి. అయినా ఇలా ప్రతి సంవత్సరం లీక్ వార్తలు రావడం పరీక్షల విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈసారి కూడా కొన్ని కోచింగ్ , పిజి సెంటర్లలో వుండే విద్యార్థులకు కొంతమంది బ్రోకర్ల ద్వారా భారీ మొత్తాలకు ప్రశ్నాపత్రాల్లోని ప్రశ్నలను గెస్ పేపర్ రూపంలో లీక్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వెలుగులోకి వచ్చింది ఇలా.. రాజస్థాన్‌లోని సికార్ ప్రాంతంలో నీట్ పరీక్షకు ముందు కొన్ని పీజీ సెంటర్లలోని విద్యార్థులకు పిడీఎఫ్ రూపంలో సుమారు 80 పేజీల ఒక గెస్ పేపర్ వివిధ సోషల్ మీడియా గ్రూపుల ద్వారా చేరింది. ఈ గెస్ పేపర్ కొంతమంది లైట్ తీసుకోగా మరికొందరు సీరియస్‌గా ప్రిపేర్ అయ్యారు. అయితే మే 3 వ తేదీన పరీక్ష పూర్తయిన తర్వాత విద్యార్థులు ప్రశ్నపత్రం సరి చూసుకోగా గెస్ పేపర్‌లో పేర్కొన్న సుమారు 140 ప్రశ్నలు మక్కీకి మక్కీ నీట్ ప్రశ్నపత్రంలో వచ్చినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని విద్యార్థులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గెస్ పేపర్ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ గెస్ పేపర్ పై దర్యాప్తు చేపట్టిన రాజస్థాన్ స్పెషల్ ఆపరే షన్స్ గ్రూప్‌ప్రాథమిక విచారణలో సుమారు 140 ప్రశ్నలు అసలు పేపర్‌తో ఖచ్చితంగా >>2

పోలవరం-బనకచర్ల లింక్‌కు అనుమతులివ్వండి

కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన సిఎం చంద్రబాబు

గోదావరి పుష్కరాలలోగా పోలవరం పూర్తికి సహకరించాలని వినతి

సోమవారం న్యూఢిల్లీలో కేంద్రజలశక్తి శాఖమంత్రి సిఆర్‌పాటిల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

విజయవాడ,మే 11, ప్రభాతవార్తప్రతినిధి: పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరుకు చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా ప్రాజెక్టు చేపడుతున్నట్టు వెల్లడించారు. సీఎం చంద్రబాబు సోమవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ సీఆర్ పాటిల్ కు విజ్ఞప్తి చేసిన సీఎం చంద్రబాబు. 2027 గోదావరి పుష్కరాల లోపు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందించాలని జలశక్తి శాఖను సీఎం చంద్రబాబు కోరారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని కోరిన సీఎం. ఇప్పటికే తాను స్వయంగా 5 మార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్టు వెల్లడించిన ముఖ్యమంత్రి. 2026 ఏప్రిల్ 2 నాటికి కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, గ్యాప్ 1, గ్యాప్ 2 లలో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉందన్న కారణంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. దీని వల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్టు సీఎం చంద్రబాబు >>2

జి.నాగేశ్వరరావు(ఫైల్)

కానిస్టేబుల్ దారుణ హత్య

ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే 11,ప్రభాతవార్త: కాకినాడ గాంధీనగర్ రెడ్ క్రాస్ సమీపంలో ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ జి.నాగేశ్వరరావు(46) దారుణ హత్యకు గురయ్యారు. ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న దారుణ ఘటనకు జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. రెడ్ క్రాస్ సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న నాగేశ్వరరావుపై గుర్తుతెలియని దుండగులు కత్తితో దాడిచేసి పరారయ్యారు. స్థానికులు పోలీసులకు >>2

వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించం

సోమవారం టెక్కలి ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని తనిఖీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

మంచినీటి సమస్యపై ఆగ్రహం.. 36 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం

రోగుల సౌకర్యాలపై బాధ్యతతో వ్యవహరించాలని సిబ్బందికి హెచ్చరిక

శ్రీకాకుళం/టెక్కలి, మే 11 ప్రభాతవార్త: జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి అలసత్వం వహించినా సహించేది లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను హెచ్చరించారు. సోమవారం ఉదయం 9 గంటలకే ఆకస్మికంగా టెక్కలి జిల్లా ఆసుపత్రికి చేరుకున్న మంత్రి,సుమారు గంటన్నర పాటు ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా తనిఖీచేశారు. ప్రధానంగా వైద్యులు, సిబ్బంది సమయపాలనపై ఆరా తీసిన ఆయన విధులకు ఆలస్యంగా వచ్చిన 42 మంది సిబ్బందికి మరోసారి పునరావృతం కాకుండా పద్ధతి మార్చుకోవాలని సుతిమెత్తగా హెచ్చరించారు. ఆసుపత్రిలో తాగునీటి సమస్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దీనిపై కమిటీ వేసి 36 గంటల్లోగా నివేదిక సమర్పించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, రోగులకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఆసుపత్రిలో నీటి లభ్యత ఉన్న చోట వెంటనే కొత్త బోరు తవ్వించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించడంతో పాటు, రోగుల రాకపోకల సౌకర్యార్థం ప్రధాన గేటు వద్ద రెండు మాన్యువల్ గేట్లను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఆసు పత్రికి వచ్చే కేసులకు సాధ్యమైనంత వరకు ఇక్కడే చికిత్స అందించాలని, అత్యవసరమైతేనే జిల్లా కేంద్రానికి రిఫర్ చేయాలని వైద్యులకు దిశానిర్దేశం చేశారు. ఓపీ విభాగాన్ని సందర్శించి రోగులతో మాట్లాడిన మంత్రి మరుగుదొడ్ల నిర్వహణ, ఫ్యాన్లు, లైట్లు, లిఫ్ట్ సౌకర్యాలను స్వయం గా పరిశీలించారు. మంత్రి చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.18 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి >>2

సింగపూర్ కమాడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సిఐసి) సిఇఒ గ్లోరియా వూతో మంత్రి లోకేష్

సింగపూర్, విశాఖ-కృష్ణపట్నం మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్

సింగపూర్‌లో సిఐసి సిఇఒతో మంత్రి లోకేష్ చర్చలు

గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్ లభ్యం

విజయవాడ,మే 11, ప్రభాతవార్తప్రతినిధి: సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం- కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య పైలట్ ప్రాజెక్టుగా కారిడార్ నిర్మించే దిశలో ఆలోచన చేయాలని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ కోరారు. ఏపీ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌కు చేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రణాళికలను కార్యచరణలోని తీసుకుని వస్తోంది. ఈ క్రమంలో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. సోమవారం ఆయన సింగపూర్ కమాడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో గ్లోరియా వూతో సమావేశమై రాష్ట్ర ఎగుమతులను ప్రోత్సహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు. >>2

12-5pg4.qxd:12-5pg4.qxd 1/1/02 6:00 AM Page 1

వార్త

ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కరే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం కొనసాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

న-థామస్ ఫుల్లర్

దేశహితమే సమ్మతం!

నిన్నటివరకు రాజకీయ హితం గురించి మాట్లాడిన ప్రధాని మోడీ ఒక్కసారిగా తన గొంతు సవరించుకొని అభివృద్ధి సంక్షేమాల తాళింపుతో దేశహితోపదేశం చేశారు. అదీ తెలంగాణ గడ్డమీద. పశ్చిమాసియా యుద్ధ సంక్షోభంలో ఇంధన సమకూర్పుకు ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నామో ఏకరువు పెడుతూ విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకోవడమెలాగో హితవు పలికారు. నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా! అంటూనే తెలుగు ప్రజలతో మమేకమై ఎంతో ప్రియాతిప్రియమైన హితవచనాలు వారి చెవికెక్కేలా ప్రసంగాన్ని పండించారు. సంక్షోభం తలెత్తినప్పుడు దేశహితం కోసం పనిచేయడానికి ప్రతీపౌరుడు కట్టుబడి ఉండటం ఈ దేశానికి శ్రేయస్కరమన్న పలుకులు ఆయన నోటంట వినిపించాయి. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రతి భారతీయుడు సంకల్పం చెప్పుకోవాల్సిన అవసరముందని చెప్పగానే జనం జేజేలు పలికారు. ప్రపంచంలో పెట్రోలు ధరలు బాగా పెరిగాయి. వాటి కొనుగోలుపై ఖర్చయ్యే విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయాలి. ప్రస్తుతానికిది మోడీ మంత్రంగానే పనిచేస్తుంది. దేశంలో వంటనూనె కోసం పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని వ్యయపరుస్తున్నాం. నూనెల వినియోగాన్ని కనీసం పది శాతాన్ని తగ్గిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం, దేశానికి లాభం కలుగుతుంది. మానవాళి సౌభాగ్యం కోసం పండించే 'పంట సిరి'లను కూడా అధిక ఎరువుల వినియోగం ద్వారా వృధా చేయవద్దని ఆయన అభిలాష. కొన్నిటి విషయమై శాస్త్రజ్ఞులు చెబితే ఎంత ఆతృతంగా వింటామో అంతే ఆతృతగా ప్రధాని స్వయంగా చెప్పారంటే వినని, వినిపించుకోని జనం ఉండనే ఉండరు. దేశ సౌభాగ్యానికి ప్రతీక రైతు.అలాంటి రైతు నుంచి ప్రధాని ఆశిస్తున్న అంశాలేవైనా ఉన్నాయంటే అది రసాయనిక ఎరువుల వినియోగం రెట్టింపైపోతుండగా వాటి దిగుమతులకు హెచ్చు వ్యయం జరుగుతోంది. క్షేత్రీయ అవసరాలను నియంత్రించుకుని 25, 30, 40, 45 శాతం తగ్గించుకోవాలి. రసాయనిక ఎరువులు అతిగా వాడితే పంట నాశనమౌతోంది. భూమిని కాపాడుకోవడమూ కష్టమే. అందుకే మితిమీరిన ఎరువుల వినియోగం ఆపాలి. సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారిస్తే మేలు. తద్వారా నేచరల్ ఫామింగ్‌తో భూసారాన్ని వ్యవసాయ క్షేత్రాలను, రక్షించుకోవాలని రైతుల్ని కోరారు. డీజిల్ పంపుల బదులు సోలార్ పంపుల వినియోగంపై దృష్టి పెట్టాలి. ఇంటి ఇల్లాలికి పనిపెట్టారు. విదేశీ దిగుమతులను ఆపడం ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని తగ్గించుకోవచ్చని ప్రధాని ఉవాచ. ప్రత్యేకించి మహిళలు ఒక ఏడాది పాటు బంగారు కొనుగోళ్లు ఆపేస్తే కూడా మారకద్రవ్యం నిలబడుతుందన్నారు. ఇంధన ఉత్పత్తుల విషయంలో ప్రపంచమంతటా సప్లై చైన్ ఇబ్బందులు ఏర్పడినందున పెట్రోలు, డీజిల్ వినియోగాన్ని కూడా తగ్గించుకోవడంలో సంయమనం పాటించాలి. ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో ఆహారం, ఎరువులు, ఇంధనం ధరలు ప్రపంచవ్యాప్తంగా బాగా పెరిగిపోయాయి.కరోనా కారణంగా సరఫరావ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయిపోయాయి. ఇలా ప్రపంచ పరిస్థితుల్ని చెబుతూనే ప్రజల్ని కార్యోన్ముఖుల్ని చేయడం స్వాగతించదగిన విషయం. రాజకీయ ప్రసంగాన్ని ఒక్కసారిగా కట్టడిచేసి తెలంగాణలో అడుగుపెట్టగానే అభివృద్ధి గణాంకాలను వల్లె వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినట్లు అభివృద్ధి నిధులు కావాలంటే తెలంగాణకు పెద్దగా నిధులు సమకూరవని, గణాంకాలు మార్చుకుని 'డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధించడంలో కేంద్రప్రభుత్వానికి సహకరించాలని స్థానిక ప్రభుత్వాన్ని కోరారు. గతంలోనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై సుంకాలు రుద్దగానే ఒక్కసారిగా ప్రధాని 'స్వదేశీ నినాదాన్ని ఎత్తుకున్నారు.స్వదేశీ ఉద్యమం ఈనాటిది కాదు. కొత్తగా వచ్చింది కాకపోయినా స్వావలంబన సిద్ధాంతాన్ని, స్వయం సమృద్ధి ఆవశ్యకతను ఆయన పలికారు. ఇళ్లల్లో వాడే టూత్‌పేస్ట్, బ్రష్, దువ్వెన వంటి నిత్య వినియోగ వస్తువులు కూడా విదేశాల్నించి తెచ్చుకోవడాన్ని ఆయన నిరసించారు.అయితే వీధి గుమ్మం దాటి వంటింట్లోకి చేరిన విదేశీ వస్తు నియంత్రణకు మహిళల సహకారం ఎంతో అవసరమన్నది ప్రధానంగా చాటి చెప్పారు. స్వదేశీ అనగానే దీపావళి దివ్వెలను వాడుతున్నాం కదా! అని సరిపెట్టుకోరాదని ప్రధాని వివరించారు. తాను చెప్పినవన్నీ ప్రతి పౌరుడు, రాజకీయ పార్టీ, ప్రతిసంస్థ పాటించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరడం విశేషం. భారత దేశాభివృద్ధిలో సంక్షోభాలను జయించడం కూడా ఒక భాగమేనన్నారు.ప్రపంచమార్కెట్‌లో ఎరువుల బస్తా రూ.3వేలు ఉండగా భారత్ కేవలం రూ.300లకే అందించగలుగుతోందని వెల్లడించారు. భారత్‌లో పెద్ద పెద్ద పెట్రోలు బావులు లేనందున దిగుమతులు తప్పడం లేదని, వాటి వలన సామాన్యులపై భారం పడకుండా కేంద్రమే భరిస్తోంది.వీటన్నిటినీ క్రోడీకరించుకుంటే విదేశీ మారకద్రవ్య నిల్వలు భారీగా తగ్గిపోతున్నందున వ్యయకర్తనం తప్పదన్నది ఆయన ఆందోళనకు కారణం. ఇంధన వినియోగం తగ్గించే పరిష్కార మార్గంలో సాధ్యమైనంతవరకు రైల్వే సరుకు రవాణాను మాత్రమే వినియోగించాలి. ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని ఆయన సూచిస్తున్నారు. ఓ యేడాదిపాటు విదేశీ పర్యటనలను ఆపేయాలి. భారత్‌లో గల అనేక పర్యాటక ప్రాంతాలను మాత్రమే సందర్శించాలి. భారత్‌ను ఆత్మనిర్భర్ కాకుండా అడ్డుకునే అన్ని అంశాల్లోనూ అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత భారతీయులదేనన్నారు. అటు పార్టీ శ్రేణులను ఎంతగా తట్టిలేపారో, ఇటు సామాన్య ప్రజానీకాన్ని ప్రధాని నరేంద్రమోడీ తన చైతన్యవంత ప్రసంగం ద్వారా స్ఫూర్తి కలిగించారు.



సంకల్పబలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు. సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.

సోక్రటీస్

సత్యమనేది మహావృక్షం లాంటిది. దానికి మనం నీళ్లుపోసి పెంచితే అది ఎన్నో పూలు, పండ్లు మనకు ఇస్తుంది.

మహాత్మా గాంధీ

‘విజయ’ ఢంకా మోగింది!

హీరోగా మొదలుపెట్టినవాడు జీరోగా ఎందుకు మారు తాడు అన్న ఆశావాదంతో అతని అభిమానులు ఈలలతో చప్పట్లతో రాబోయే కథను చూడానికి సిద్ధంగా ఉన్నారు. సినిమా హీరోలు రాజకీయాల్లోకి ప్రవేశిస్తే ఆ కథే వేరు అన్నది ఎంజీఆర్, ఎన్‌టిఆర్, హీరోయిన్ జయలలిత నిరూపించగలిగారు. విజయాన్నే పేరులో ధరించిన విజయ్, అపజయాన్ని ఎదుర్కోడన్న నమ్మకంతో అతని ఫాన్స్‌తో బాటు తమిళనాడంతటా సుపరిపాలనతో ప్రజలను ఆకట్టుకోగలడని ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. వారే కాదు దేశమంతటా అదే మాదిరి తమిళనాడును ముఖ్య రంగస్థలంగా భావిస్తూ ఏమవుతుందో అని ఎదురు కావులు కాస్తున్నది. రాజకీయం, క్రికెట్ ఉత్కంఠ భరితంగానే ఉంటాయి. కానీ చివరి మలుపులో గెలుపుతో దోబూచులాట ఉంటుందని అందరికీ తెలుసు.

రావులపాటి సీతారాం రావు

తమిళనాడు ఎన్నికలు చరిత్రను తిరగరాసాయి. సినిమా నటుడు విజయ్ విజయం చారిత్రాత్మకంగా మారింది. దానికి కారణం రెండు బలమైన ద్రవిడ పార్టీలను ఎదుర్కోవటమేకాకుండా రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్‌కు అంతు చిక్కని రీతిలో విజయం సాధించగలిగారు. ఆ విజయం ముఖ్యమంత్రి కుర్చీకి పది సీట్ల దూరంలో ఆగిపోవడం కూడా. మనదేశంలో పాతుకొనిపోయినపార్టీల తీరుతెన్నులను పరిపూర్ణంగా ప్రజలు అర్థం చేసుకోటానికి విధి ఇచ్చిన అవకాశంగా భావించాలేమో! కాలికి వేస్తేమెడకు, మెడకేస్తే కాలికి మెలికలు పెట్టి గవర్నర్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని వాయిదాల మీద వాయిదాలు వేయడం కూడా ఒక విధంగా దేశంలోని ప్రజలందరికీ, నామినేట్ చేయబడ్డ రాజ్యాంగ పదవిలోని వారి పనితనం తెలియచేసినట్లయింది. రామ్‌లాల్ గవర్నర్ గిరీని జ్ఞప్తికి తెచ్చే రీతిలో ఈ ఉదంతం సాగటం ఉత్కంఠను కలిగించింది కానీ ప్రజాస్వామ్యవాదులను తీవ్రంగా నిరుత్సాహపర్చింది.అసామాన్య రీతిలో డబ్బును ఎరజూపకుండా విజయ్ (చాలా ఉచితాలు ప్రకటించడం కూడా ఈ సందర్భంగా విమర్శించవచ్చు) విజయాన్ని దిగ్గజాలను ఢీకొట్టి సాధించడం చరిత్రలో నిలిచిపోతుంది. విజయం తర్వాత తరువాయి భాగం ఏవిధంగా నడుస్తుందో గొప్పగొప్ప రాజకీయ పండితులకూ, విశ్లేషకుల ఊహలకు అందకుండా ఉండటం కూడా విడ్డూరంగానే ఉంది. 2024లో విజయ్ స్థాపించిన టి.వి.కే పార్టీ అన్యూహంగా రెండు సంవత్సరాలలోనే అధికారాన్ని చేజిక్కించుకోవటం ఇప్పుడు విశేషవార్తగా కొనియాడబడుతుండడంలో ఆశ్చర్యంలేదు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి.ఆర్ తొమ్మిది నెలల్లోనే అనూహ్యంగా రాజ్యాధికారం సంపాదించగలిగారు. ఈ రెండింటికి పోలికలు అనివార్యమని అనుకోవచ్చు. కానీ అప్పటి ఏపి పరిస్థితులువేరు, ఇప్పటి తమిళనాడు పరిస్థితులు వేరు. అప్పుడు ఏపిలో రాజకీయంగా ఖాళీ ఉంది. అంటే కాంగ్రెస్‌తో విసిగిపోయిన ఆంధ్ర ప్రజానీకం మార్పు కోసం అర్రులు చాచిన రోజులవి. ఆధిపత్య ధోరణితో ఢిల్లీ కాంగ్రెస్‌ను దర్బార్ ఇష్టమొచ్చిన రీతిలో ముఖ్యమంత్రులను మార్చి ప్రజల మనోభావాలను పట్టించుకోకపోవడం పతాక స్థాయికి చేరుకున్నప్పుడు ఎన్.టి.ఆర్ రంగప్రవేశం చేసి అప్పటికే నట సార్వభౌముడిగా సినీరంగాన్ని తిరుగులేని రీతిలో ఏలుతుండడంతోపాటు, ప్రచారంలో కొత్తపోకడలతో, చైతన్యరథంతో నవచైతన్యంతోపాటు 'పొగడరా నీ తల్లి భూమి భారతిని అనితెలుగు జాతి గౌరవాన్ని తెలుగు వారి మనోభావాలను దెబ్బతీసిన వైనాన్నినిలువెత్తు అద్దంలోహావభావాలతో డైలాగ్‌లతో చూపిస్తూ కదిలిరా అంటూ నిద్రలో ఉన్న జనాన్ని రాజకీయ రీతిలో మేల్కొల్పగలిగారు. అందువల్లే కాంగ్రెసును ప్రక్కకు నెట్టేసి ఎన్.టి.ఆర్‌కు పట్టకట్టారు. ఇప్పుడు విజయ్ పరిస్థితి రెండు పులులతోనే కాదు, కనపడని మరో అజ్ఞాత వ్యక్తితో పోరాటం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ద్రవిడ మనోభావాలకు నిలువెత్తు నిదర్శనమైన తమిళజాతిని ప్రాణం పోసిన డియంకే, ఎడియంకెలతోపాటు ఇతర బిజెపి, లెఫ్ట్ పార్టీలను చివరకు కాంగ్రెసును కూడా ఒక్కడంటే ఒక్కడిగా ఓడించి విజయం సాధించడం అపూర్వం. కారణాలు అందరికీ కనపడినవే. నిజాయితీకి, అవినీతిరహిత ఎన్నికలలో పాల్గొన్న విధానానికి విజయ్‌ని నిదర్శనంగా అక్కడి ప్రజలు భావించారు. పెరియార్, కామరాజ్, అంబేద్కర్‌లతో తమిళులకు ఆదర్శులైన మరో ఇద్దరు, నాయకుల వేలు నాచియార్ అంజలాయి అమ్మాల్ విగ్రహాలను ఒక వేదికపై అధిష్టింపచేసి, వారే తనకు ఆదర్శప్రాయులని ఆ స్థలాన్ని సందర్శిస్తూ

ఇన్నేళ్లు తమిళులకు తనేమిటో, తన విధానాలూ, ఆదర్శాలు ఆ విధంగా తెలియచెప్పారు. ప్రచారం మొదటి దశలోనే టి.వి.కె నిర్వహించిన బహిరంగ సభలో తొక్కిసలాటలో దాదాపు నలభైకిపైగా మృత్యువాతపడినప్పుడు ఆ సందర్భంగా అప్పటి ప్రభుత్వం కేసులే కాకుండా ప్రచారంలో ఆ సంఘటనను అస్త్రంగా మల్చుకున్నప్పుడు వెనుకడుగు వేయకుండా ప్రచార శైలిని మార్చుకొని పెద్దఎత్తున బహిరంగ సభలు నిర్వహించకుండా సోషల్ మీడియా మీద ఆధారపడకుండా, ప్రెస్‌మీట్స్ పెట్టకుండా ఎవరినీ అసభ్యకరంగా విమర్శించకుండా హుందాగా ప్రచారాలను విజయవంతంగా ముగించటం ఓటర్లను ఆకట్టుకుంది. నిజానికి 2009లోనే విజయ్ మక్కల్ ఇయ్యాకం (వి.యం.ఐ) ఒక ఆర్గనైజేషన్ స్థాపించారు.(వి.యం.ఐ) పేరిట 80వేలకుపైగా ఉన్న ఫాన్స్ అసోసియేషన్స్‌తో విజయ్ ఓటర్లలోకి చొచ్చుకొని వెళ్లగలిగాడు. 'స్టాలిన్ అంకుల్' అని హ్యూమర్‌తో డియంకే నాయకుడ్ని తిట్ల పురాణం లేకుండా ఏదైనా ఆ పిలుపుతో సద్విమర్శలకు పూనుకోవటం ఓటర్లకు ప్రచారం వీనులవిందుగా మారింది. అందరికీ కొత్తవారికే పార్టీ టికెట్లు ఇవ్వటం ధైర్యంతో కూడుకున్న పని. చివరకు తన డ్రైవర్ కొడుకును కూడా అభ్యర్థిగా ఎంచుకొని ప్రజల మనోభావాలకు ఆప్యాయతకు మరింత దగ్గరయ్యాడు. ఇవి మచ్చుకు కొన్ని కారణాలు మాత్రమే. అయినా ఇవి చాలవా ఓటర్ల హృదయాలలో స్థానం సంపాదించుకోవటమే కాకుండా పోలింగ్ బూతులకు క్యూలు కట్టడానికి ఆడవారికి ఉచితాలు కొన్ని సహేతుకంగా తోచే రీతిలో ఇస్తానని హామీ ఇవ్వటం తోపాటు విద్యార్థులకు 'మీ మామా మిమ్మల్ని అన్నివిధాలా ఆదుకుంటాడని, మీ పేరంట్స్‌కు చెప్పి నాకు ఓటు వేయమనండి అన్న కొత్త తరహా ప్రచార నిర్వహణ సాగించటం అందర్నీ ఆకట్టుకుంది. చివరకు చిన్నారులను కూడా మీ అమ్మా, నాన్నలకు చెప్పి నాకు ఓటు వేయించండి అని విజ్ఞప్తి చేయడం వారిని కూడా ఉత్సాహంగా విజయ్‌కు చెందిన ప్రచారంలో పాల్గొనేట్లు చేసింది. అన్నిటికంటే మించినది తను హద్దులు మీరకుండా ఇతరులు హద్దు మీరటాన్ని వెలికి తీయటం! వెకిలితనం ఎక్కడా విజయ్‌లో కనపడకపోవడంతో హెచ్చుసంఖ్యలో విజయఢంకా మ్రోగించారు. టి.వి.కె పార్టీ కొత్త రకంగా ఇతర పార్టీలకు భిన్నంగా రాజకీయాలు నడపగలదని ఎన్నికల్లో 108సీట్లతో 35శాతం ఓట్ల షేర్‌తో అందరికంటే మించిన విజయాన్ని తమిళనాడులో సాధించగలిగింది. చివరకు ఎక్కడా ఎవరికీ లొంగకుండా ఓపికతో గవర్నర్ దగ్గర మాటమీరకుండా, ఇతర పార్టీలను ఈ తతంగంలో విమర్శించకుండా పట్టువదలని విక్రమార్కుడు మాదిరి ప్రతిసారీ తనకున్న ఓట్ల బలాన్ని గవర్నర్ అడిగినా అడగకపోయినా వినయంగా ప్రదర్శించటం, అతని రాజనీతిజ్ఞతతోపాటు చతురత, కృత్రిమ ఓటమని ఒప్పుకోకుండా 'జయమ్ము నిశ్చమ్మురా' అన్న ధోరణిలో హీరోలా ప్రవర్తించారు. ప్రజలకు మరింత దగ్గరగా ఆ వైఖరి విజయ్‌ను చేర్చింది. ఇప్పుడు అసలు కథ విజయ్‌కు కానీ, ఇతర పార్టీలకు కానీ కేంద్రానికి కానీ మొదలవుతుంది. ఉత్కంఠ భరితంగా మొదలైన సన్నివేశాలు మరింత ఆసక్తికరంగా ఉంటాయా, విజయ్ వ్యవహారశైలి, ముఖ్యమంత్రిగా ఏ విధంగా ఉండబోతుంది అన్నది, ఈ హీరో విజయాపజయాలను తెరమీద కాదు లైవ్‌లో తమిళనాడే కాదు దేశమంతటా చూడడానికి ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్నది. హీరోగా మొదలుపెట్టినవాడు జీరోగా ఎందుకు మారుతాడు అన్న ఆశావాదంతో అతని అభిమానులు ఈలలతో చప్పట్లతో రాబోయే కథను చూడానికి సిద్ధంగా ఉన్నారు. సినిమా హీరోలు రాజకీయాల్లోకి ప్రవేశిస్తే ఆ కథే వేరు అన్నది ఎంజీఆర్, ఎన్‌టిఆర్, హీరోయిన్ జయలలిత నిరూపించగలిగారు. విజయాన్నే పేరులో ధరించిన విజయ్, అపజయాన్ని ఎదుర్కోడన్న నమ్మకంతో అతని ఫాన్స్‌తో బాటు తమిళనాడంతటా సుపరిపాలనతో ప్రజలను ఆకట్టుకోగలడని ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. వారే కాదు దేశమంతటా అదే మాదిరి తమిళనాడును ముఖ్య రంగస్థలంగా భావిస్తూ ఏమవుతుందో అని ఎదురుచూపులు చూస్తున్నది. రాజకీయం, క్రికెట్ ఉత్కంఠ భరితంగానే ఉంటా యి. కానీ చివరి మలుపులో గెలుపుతో దోబూచులాట ఉంటుందని అందరికీ తెలుసు.

రహదారి వ్యవస్థలో సాంకేతిక విప్లవం

తిప్పర్తి శ్రీనివాస్

భారతదేశంలో రహదారి మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో టోల్ వసూళ్ల విధానంలో కూడా సాంకేతిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిణామంలో భాగంగా మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ వ్యవస్థను ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇది సంప్రదాయ టోల్ ప్లాజాల యుగానికి ముగింపు పలుకుతూ, వాహనాలు ఆగకుండా ప్రయాణిస్తూ టోల్ చెల్లించే సరికొత్త విధానంగా భావించబడుతోంది. ఇప్పటి వరకు మనం చూసిన టోల్ ప్లాజాలలో వాహనాలు తప్పనిసరిగా ఆగాలి. ఫాస్టాగ్ వంటి డిజిటల్ చెల్లింపు విధానం వచ్చినప్పటికీ, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయాల్లో టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం సహజం. ఇది ఇంధన వ్యర్థాన్ని, సమ య నష్టాన్ని మాత్రమే కాకుండా పర్యావరణ కాలుష్యాన్ని కూడా పెంచుతుంది. ఈ సమస్యలకు పరిష్కారంగా ఎం ఎల్ ఎఫ్ ఎఫ్ వ్యవస్థను తీసుకురావడం సముచితమైన చర్యగా కనిపిస్తుంది. ఎం ఎల్ ఎఫ్ ఎఫ్ విధానంలోటోల్ ప్లాజాలు ఉండవు. వాటి స్థానంలో హైవే పై గ్యాంట్రీలు (గేట్లు వంటి నిర్మాణాలు) ఏర్పాటు చేస్తారు. ఈ గ్యాంట్రీ లపై ఉన్న సెన్సర్లు, కెమెరాలు వాహన నంబర్ ప్లేట్లను చదివి, సంబంధిత బ్యాంక్ ఖాతా లేదా డిజిటల్ వాలెట్ నుండి టోల్ మొత్తాన్ని ఆటోమేటిక్‌గా డెబిట్ చేస్తాయి. అంటే వాహనం ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండా నిరంతరంగా ప్రయాణం కొనసాగుతుంది. ఈ విధానం వల్ల ప్రయాణికులకు అనేక ప్రయోజనాలున్నాయి. మొదటగా, సమయం ఆదావుతుంది. ముఖ్యంగా దీర్ఘదూరప్రయాణాల్లో టోల్‌ప్లాజాల వద్ద వృథా అయ్యే సమయం గణనీయంగా తగ్గుతుంది. రెండవది, ఇంధన వినియోగం తగ్గుతుంది. వాహనాలు ఆగి మళ్లీ స్టార్ట్ అయ్యే అవసరం లేక పోవడం తో ఇంధన పొదుపు సాధ్యమవు తుంది. మూడవది కాలుష్యం

తగ్గుతుంది. ట్రాఫిక్ నిలిచిపోవడం తగ్గడం వల్ల కార్బన్ ఉద్గారాలు కూడా తగ్గుతాయి. అయితే, ఈ కొత్త వ్యవస్థపై కొన్ని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా గోప్యత అంశం ప్రధానంగా చర్చకు వస్తోంది. వాహనాల కదలికలను నిరంతరం ట్రాక్ చేసే అవకాశం ఉండటంతో, వ్యక్తిగత డేటా భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈడేటా ఎక్కడ నిల్వఅవు తుంది? దాన్ని ఎవరు ఉపయోగిస్తారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలుఅవసరం. ఇంకా ఒక సమస్య - సాంకేతిక లోపాలు. కెమెరాలు తప్పుగా నంబర్ ప్లేట్లుచది వితే? లేదా ఖాతాలో సరిపడా డబ్బు లేకపోతే? ఇలాంటి సందర్భాల్లో వాహనదారులు అన్యాయంగా జరిమానాలు చెల్లించాల్సి రావచ్చు. అందుకే ఈ వ్యవస్థను అమలుచేసే ముందు పటిష్టమైన సాంకేతిక మౌలిక వసతులు, పారద ర్శకమైన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో లేదా సాంకేతిక అవగాహన తక్కువగా ఉన్న వాహనదారుల విషయంలో కూడా సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందరికీ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలు అందు బాటులో ఉండకపోవచ్చు. ఈనేపథ్యంలో ప్రభుత్వం అవ గాహన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైన సహాయాన్ని అందించాలి. మరోవైపు, ఈ వ్యవస్థద్వారా ప్రభుత్వానికి ఆదాయం పారదర్శకంగా, సమర్థవంతంగా వసూలు కావ చ్చు. టోల్ ఎగవేత తగ్గే అవకాశం ఉంది. దీంతో రహ దారి అభివృద్ధికి మరింత నిధులు సమకూరుతాయి. సారాంశంగా చెప్పాలంటే, మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ వ్యవస్థ రహదారి ప్రయాణం లో ఒక సాంకేతిక విప్లవం. ఇది సమయం, ఇంధనం, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించగలదు. అయితే, దీనిని అమలు చేసేక్రమంలో గోప్యత,సాంకేతిక లోపాలు, ప్రజల అవగాహన వంటి అంశాలను సమగ్రంగాపరిష్కరించాల్సిన అవసరం ఉంది. సరైన ప్రణాళిక, పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం ఉంటే,ఈకొత్త విధానం భారతదేశ రహదారి వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చగలదు.

బెంగాల్ మార్పు దేశానికి దిక్సూచి!

సొప్పరి నరేందర్

భారతదేశ చరిత్రలో బెంగాల్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. బెంగాల్ రాజకీయాలకు దేశ రాజకీయ గతిని మార్చేశక్తిగా ఉంటుంది. మమత బెనర్జీ తృణమూల్‌కాంగ్రెస్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ బిజెపి బలంగా పుంజుకోవడం రాష్ట్రంలో అధికారం కోసం జరుగుతున్న హోరాహోరీ పోరు దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ ఆకాంక్షలను ప్రభావితం చేయనుంది. అక్రమ వలసలు జాతీయ పౌరసత్వ అంశాలు బెంగాల్‌లో ప్రధాన ఎన్నికల అంశాలుగా మారాయి. బెంగాల్ ఫలితాలు కేంద్రం తీసుకునే కఠినమైన సరిహద్దు భద్రతా నిర్ణయాలకు పౌరసత్వ బిల్లుల అమలుకు బలమైన సంకేతాన్ని ఇస్తాయి. రాజకీయ విశ్లేషణల ప్రకారం మైనారిటీ ఓట్ల ఏకీకరణ హిందూ ఓట్ల ధ్రువీకరణ బెంగాల్‌లో కొత్త రకమైన రాజకీయ సమీకరణాలకు దారితీస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటం నుంచి సాహిత్యం, సంస్కృతి, రాజకీయాలు, విద్య, ఆర్థిక రంగాల వరకు ప్రతి విభాగంలో బెంగాల్ దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. నేడు బెంగాల్ ఆలోచించేదే రేపు భారత్ ఆలోచిస్తుంది అనే నానుడి యాదృచ్ఛికంగా రాలేదు. కాలానుగుణంగా మార్పులను స్వీకరించి దేశానికి దిక్సూచిగా నిలవడం బెంగాల్ ప్రత్యేకత. నేటి పరిస్థితుల్లో కూడా బెంగాల్‌లో జరుగుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులు దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. బెంగాల్ మార్పు గురించి మాట్లాడితే ముందుగా విద్యా, సాంస్కృతిక రంగాలను ప్రస్తావించాలి. రాజారామమోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయులు సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. బాల్యవివాహాల నిర్మూలన, మహిళా విద్య, ఆధునిక విద్యా వ్యవస్థ వంటి అంశాల్లో బెంగాల్ ముందడుగు వేసింది. ఆ మార్పులు క్రమంగా దేశమంతటా వ్యాపించాయి.నేటికీ విద్య,సాహిత్యం, కళల విషయంలో బెంగాల్ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తోంది. రాజకీయ పరంగా కూడా బెంగాల్ ఎప్పుడూ దేశ దృష్టిని ఆకర్షించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ వంటి నేతలు జాతీయ భావజాలాన్ని బలపరిచారు. అనంతరం వామపక్ష రాజకీయాల కేంద్రంగాబెంగాల్ నిలిచి భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి వంటి అంశాల్లో దేశానికి కొత్త నమూనాలను చూపించింది. తరువాత రాజకీయ మార్పులతో ప్రాంతీయ పార్టీల ఎదుగుదల చోటుచేసు

కుంది. ఇది భారతదేశంలో ప్రాంతీయ రాజకీయాల ప్రాధాన్యాన్ని మరింత స్పష్టంగా చేసింది. ఆర్థిక రంగంలో కూడా బెంగాల్ మార్పు గమనించదగ్గది. ఒకప్పుడు జూట్ పరిశ్రమలు, నౌకాశ్రయాలు, వ్యాపార కేంద్రాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన అండగా ఉన్న బెంగాల్, కొన్ని దశాబ్దాల్లో పరిశ్రమల క్షీణతను ఎదుర్కొంది.అయితే ఇటీవల ఐటీ, సేవా రంగం, స్టార్టప్‌ల అభివృద్ధి ద్వారా కొత్త అవకాశాల వైపు అడుగులు వేస్తోంది. కోల్‌కత్తా వంటి నగరాలు మళ్లీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ మార్పు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఒక పాఠంలా నిలుస్తోంది. కాలానికి అనుగుణంగా మారితేనే అభివృద్ధి సాధ్యమని సూచిస్తోంది.సామాజిక రంగంలో బెంగాల్ ఎప్పుడూ చైతన్యానికి కేంద్రబిందువుగా నిలిచింది. సాహి త్యం, సినిమా, నాటకరంగం ద్వారా ప్రజల్లో సామాజిక అవగాహన పెంచడం బెంగాల్ ప్రత్యేకత. సత్యజిత్ రే సినిమాలు, బెంగాలీ సాహిత్యం దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయి. మేధావుల చర్చలు, ప్రజాస్వామ్య భావజాలం, రాజకీయ చైతన్యం అక్కడి సమాజాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి. ప్రజలలో ప్రశ్నించే ధోరణి ఎక్కువగా ఉండటం కూడా బెంగాల్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. అయితే బెంగాల్ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా విస్మరించలేం. నిరుద్యోగం, రాజకీయ హింస, వలసలు, పరిశ్రమల కొరత వంటి సమస్యలు రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులుగా మారుతున్నాయి. అయినప్పటికీ బెంగాల్ ప్రజలలో ఉన్న సృజనాత్మకత, చైతన్యం, మార్పును స్వీకరించే స్వభావం ఈ సమస్యలను అధిగమించే శక్తిని ఇస్తోంది. అందుకే బెంగాల్ మార్పు దేశానికి దిక్సూచిగా భావించబడుతోంది. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో కూడా బెంగాల్ కీలక పాత్ర పోషిస్తోంది. జాతీయ పార్టీలకు బెంగాల్ ఒక రాజకీయ పరీక్షా స్థలంగా మారింది. అక్కడి ఎన్నికల ఫలితాలు దేశరాజకీయ ధోరణులపై ప్రభావం చూపుతున్నాయి. సామాజిక సమీకరణాలు, మైనారిటీ రాజకీయాలు, సంక్షేమ పథకాల ప్రభావం వంటి అంశాల్లో బెంగాల్ ఒక ప్రయోగశాలగా కనిపిస్తోంది. ఈ మార్పులను గమనిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా తమ వ్యూహాలను మార్చుకుంటున్నాయి. మొత్తానికి బెంగాల్ భారతదేశ ఆలోచనా విధానానికి ప్రతిబింబం. విద్యలో, సంస్కృతిలో, రాజకీయాల్లో, సామాజిక చైతన్యంలో జరిగిన ప్రతి మార్పు దేశవ్యాప్తంగా ప్రభావం చూపింది. నేటి మారుతున్న భారత దేశంలో బెంగాల్ మరోసారి కొత్త దిశను చూపించే స్థితిలో ఉంది.అభివృద్ధి,ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం కలగలిపిన మార్గాన్ని చూపగలిగితే బెంగాల్ నిజంగా దేశానికి దిక్సూచిగా నిలుస్తుంది. 2026 మే నెలలో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం సాధించి రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. బిజెపి బెంగాల్ లో తొలి సర్కార్‌తో

ప్రజావాక్కు

ఆచరణలేని ప్రధాని మాటలు

నిన్న హైదరాబాద్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రజలు ఖర్చు తగ్గించుకోవాలి అని చెప్పారు.సంతోషం.ఐతే తాము చెప్పేదాన్ని ఎవరైతే ఆచరిస్తారో,వెనుకవారు అనుసరిస్తారు. చెప్పేదోకటి చేసేదోకటిగాఉంటే ఎవరూ నిన్ను అనుసరించరు. ఇది ప్రధానమంత్రి తెలుసుకోవాలి.పటేల్ విగ్రహం మూడువేల కోట్లు పెట్టి నిర్మించడం ఇప్పుడు మన పేద దేశానికి అవసరమా! ప్రధాని నిత్యం ధరించే సూటు ఖరీదు పది పదిహేను లక్షలుంటుంది. ఒక పేద దేశ ప్రధానికి అంత ఖరీదు డ్రెస్ అవసరమా? నెహ్రూ ఎంత సింపుల్‌గా ఉండేవాడు.లాల్‌బహదూర్ శాస్త్రి గారు ఎలాఉండేవాడు?నెలకు 20 రోజులు విదేశాలలో పర్యటిస్తున్నారు.అవసరమా? మనదేశప్రధానులలో ఇంతవరకు ఇన్ని విదేశ ప్రయాణాలు ఎవరూ చెయ్యలేదు. ఇదంతా దుబారాకాదా ఆచరణలేని ప్రకటనలు చెయ్యకూడదు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

ఆప్షనల్ సబ్జెక్ట్‌గా అడ్వర్టైజింగ్

మార్కెటింగ్ వ్యవస్థలో అడ్వర్టైజింగ్ ప్రముఖ పాత్ర వహిస్తుంది. ప్రతిరోజు ప్రతి వ్యక్తి ఏదో ఒక వస్తువును వినియోగిస్తూనేఉంటాడు. ప్రతి మానవుడువినియోగదారుడే. కనుక విద్యార్థులకు ఒక ఆప్షనల్ సబ్జెక్టుగాఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు అడ్వర్టైజింగ్ సబ్జెక్టు ఉండాలి. పూర్వం డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో అడ్వర్టైజ్మెంట్ సబ్జెక్టు కలిగినవారికి బోధన రంగంలో అవకాశాలు కల్పించాలి.అడ్వర్టైజ్మెంట్ సబ్జెక్టు మీద అవగాహన కల్పించాలి 2026-2027 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

అతివేగం ప్రమాదకరం

రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మితిమీరిన వేగంతో వెళ్తున్న బైకులు, ఆటోలు, కార్లు తదితర వాహనాలు అన్ని ఏమాత్రం ఆలోచించకుండా అతి వేగంతో వెళ్ళడం వలన నిరంతరం ప్రమాదాలు జరుగుతూ ఇంట్లో వాళ్ళని కోల్పోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఏక్కడికైన వెళ్ళినప్పుడు నిదానంగా నడుపుతూ, ఇంట్లో వాళ్ళ భవిష్యత్ గురించి ఆలోచిస్తూ ఉంటే తప్ప ప్రమాదాలనుకొంత వరకైనా నివారించే అవకాశం ఉంది.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల గురించి ఆలోచించాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డి జిల్లా

పాఠశాలలు ప్రగతికి నిలయాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలు నేడు అద్భుతమైన ప్రగతికి నిలయాలుగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన ఒక స్ఫూర్తిదాయక ప్రకటన ఈపాఠశాలలు కేవలం ప్రత్యామ్నాయాలు మాత్రమే కావు, శ్రేష్ఠమైన విద్యా కేంద్రాలని చాటి చెప్పింది.'తల్లిలాలాలన,తండ్రిలారక్షణ,స్నేహితుడిలా బోధన' అనే నినాదం అక్కడి ఆత్మీయవాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. కేవలం వసతుల గురించి మాత్రమే కాకుండా, విద్యార్థుల విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఈ ప్రచారం తల్లిదండ్రుల్లో గొప్పనమ్మకాన్ని కలిగిస్తోంది. నాణ్యమైన విద్యను కోరుకుంటూనే ఆర్థిక భారాన్ని మోయలేని కుటుంబాలకు ఇవి సరైన వేదికలుగా మారాయి. ఈ విద్యా విప్లవంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. వారు విద్యార్థుల విద్యా వృద్ధిని పర్యవేక్షిస్తూ,వారినిఉన్నత శిఖరాలకు చేరుస్తున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

పండ్ల తోటలను పెంచాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరికి బదులుగా వేరే పంటలను ప్రోత్సహించదానికి ప్రయత్నం చెస్తుంది అనే వార్త కొంత ఆశాజనకంగా కనిపిస్తున్నది.ముఖ్యంగా 2014 లో తెలంగాణ లో 68.64 లక్షల ఎకరాలలో వరి సాగు చేస్తే ఇప్పుడు అది 1.34 కోట్ల ఎకరాలలో సాగు చేస్తున్నారు. అంటే నీటి వసతిపెరగడం ఒకవిషయం అయితే వరిసాగు తేలికగా అయిపోవడం ఒక కారణం. ఇకపోతే తెలంగాణ లాంటి రాష్ట్రంలో చిరు ధాన్యాలు సాగు చేయడానికి అనుకూలంగా వాతావసరణం ఉంటుంది. ముఖ్యంగా పండ్ల సాగు, కురగాయల సాగు కందులు పెసలు,మినుములతో సహా మిగిలిన చిరు ధాన్యాల సాగుకీ చాలా అనుకూలమైన వాతావరణం ఉంటుంది. ఇంకా తెలంగాణకు ఉండే చిన్న నీటి పారదల వ్యవస్థ ఉండడం నెల స్వభావం సహకరించడం వల్ల పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ఉపాధి హామీకి వినియోగించాలి.

- భారత అవినాష్ ,జనగామ

ఇంటర్ కౌన్సెలింగ్ రెమ్యూనేషన్

ఇంటర్మీడియట్ విద్య శాఖపరిధిలోఉన్న అన్నిజూనియర్ కళాశాల లెక్చరర్‌ల కౌన్సిలింగ్ రెమ్యూనేషన్ ఈవిద్యా సంవత్సరం పెంచాలి. రెగ్యులర్ లెక్చరర్ అందరికి డ్యూటీ లు వేయాలి. సరిపోకపోతే పార్ట్‌టైమ్ లెక్చరర్‌లను వినియోగించుకోవాలి.వికాకలాంగుల లెక్చరర్‌లకు తగిన వసతి కలిపించాలి. నగదు రూపంలో ఇంటర్ కౌన్సిలింగ్ రెమ్యూ నిటేషన్ ఇవ్వాలి.ఇంటర్‌కౌన్సిలింగ్‌కోసం స్పెషల్‌గాసర్క్యులర్‌జి.ఓ తీయాలి..

-రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

పోలీస్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం : హోంమంత్రి అనిత

కంకిపాడు మోడల్ పోలీస్ స్టేషన్ భవన ప్రారంభ కార్యక్రమంలో హోంమంత్రి అనిత

విజయవాడ, మే 11,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని హోంమంత్రి అనితతెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడులో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని సోమవారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, సాంకేతిక సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ.2.75 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో వాహనాల పార్కింగ్, మొదటి అంతస్తులో పోలీస్ స్టేషన్ కార్యాలయం, రెండో అంతస్తులో సర్కిల్ కార్యాలయం, మూడో అంతస్తులో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన హోంమంత్రి అనితకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతి అంతస్తులోని గదులు, సాంకేతిక వనరులు, ప్రజలకు అందించనున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 25 ఐపీ ఆధారిత లైవ్ కెమెరాలను కూడా హోంమంత్రి ప్రారంభించారు. మానిటరింగ్ స్టేషన్ ద్వారా వాటి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే గన్నవరం నియోజకవర్గం లోని ఆత్కూరులో నూతన పోలీస్ స్టేషన్ భవనాలను కూడా హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మహిళలపై నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం అభినంద˘నీయమన్నారు. నేరాల నియంత్రణలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానం పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా ఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పోలీసింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హోంమంత్రి పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో కూడిన పోలీస్ స్టేషన్లు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయని, మహిళలు, చిన్నారులు భయపడకుండా పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను తెలియజేసే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్ గారు, యార్లగడ్డ వెంకట్రావు గారు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి గారు, జనసేన జిల్లా అధ్యక్షులు రామకృష్ణ గారు, ఎంపీపీ విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ఎస్పీ విద్యాసాగర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్సీ అనంతబాబు సాక్షుల బెదిరింపు కేసులో ఇరువురు అరెస్ట్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 11 (ప్రభాతవార్త): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన ఇరువురు నిందితులను కాకినాడ పోలీసులు అరెస్ట్ చేశారు.వైఎస్సీ ఎమ్ ఎల్ సి అనంతబాబు కారు డ్రైవర్ గా పనిచేసిన దళిత యువకుడు హత్య కేసులో సాక్షులను బెదిరింపులు పాల్పడిన కేసులో వైసిపి నాయకుడు కడియాల మహాలక్ష్మి అలియాస్ చిన్న, కడియాల సతీష్ ను సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఇరువురిని వైద్య పరీక్షల అనంతరం మొబైల్ కోర్టుకు తరలించారు.20 రోజులు క్రితం సర్పవరం పోలీస్ స్టేషన్ లో దళిత యువకుడు హత్య కేసులో సాక్షాలను అనంతబాబు తో కలిసి బెదిరింపులు పాల్పడి న కేసులో ఏ 1అనంతబాబు ఏ 2 కడియాల చిన్న ,కడియాల సతీష్ పైన సర్పవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.ఇదే కేసులో ఎంఎల్సీ అనంతబాబు ని అరెస్టు చేయగా ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోనున్న విషయం తెలిసిందే.

ప్రార్ధనా స్థలాల్లో అనధికార లౌడ్‌స్పీకర్ల వినియోగంపై కఠిన చర్యలు : డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు

విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల్లో అనధికారంగా, నిరంతరంగా లౌడ్‌స్పీకర్ల వినియోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణంరాజు రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. డీజీపీ ఎదుట పెండింగ్ లోఉన్న ప్రజల నుంచి పెరుగుతున్న ఫిర్యాదులను ప్రస్తావించిన ఆయన, మత స్వేచ్ఛ రాజ్యాంగబద్ధ హక్కు అయినప్పటికీ అది ప్రజల ప్రశాంత జీవనానికి ఆరోగ్యానికి భంగం కలిగించకూడదన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు - 2000 మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం లౌడ్‌స్పీకర్ల వినియోగానికి సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అయినప్పటికీ అనేక ప్రార్థనా స్థలాల్లో ప్రతిరోజూ అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగిస్తున్నారని, దీనివల్ల విద్యార్థులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తన నియోజకవర్గంలో ఇప్పటికే ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నామని, ఇదే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని పోలీసు శాఖను కోరారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై భారతీయ న్యాయ సంహిత లోని ప్రజా ఇబ్బందులకు సంబంధించిన సెక్షన్లు 270, 292తో పాటు శబ్ద పరిమితులు, సమయాలపై ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినందుకు వర్తించే సెక్షన్ 223 కింద చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం శబ్ద కాలుష్య ప్రమాణాలను ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని గుర్తుచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం: సిఎం చంద్రబాబు

- జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి: భవిష్యత్తు టెక్నాలజీల కోసం ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేందుకు భారీ స్థాయిలో డీప్‌టెక్ స్కిల్లింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం స్కిల్స్ బిల్డ్,ఏపీఎస్‌సీహెచ్‌ఇ,ఏపీఎస్ఎస్‌డీసీ ఏపీఎస్ఎస్‌డీసీ,క్వాంటమ్ వ్యాలీలను భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయని వివరించారు. జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు, యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పోఖ్రాన్ విజయంతో భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు.రాష్ట్ర యువతకు క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) , డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు.

రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి

కేంద్రమంత్రికి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి

రాయపట్టణం పోర్టుకు రైలు మార్గం గురించి రైల్వేశాఖ మంత్రి అశ్వీనీ వైష్ణవ్‌కు వివరిస్తున్న ఎంపి

విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి: పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ..కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వీనీ వైష్ణవ్‌ను టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. సోమవారం కేంద్రమంత్రిని ఆయన కలిసిఈ విజ్ఞప్తి చేశారు. ఓడరేవుకు రైలు మార్గాన్ని కలపడం ద్వారా పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధి , ఉపాధి కల్పన పెరుగుతుందని వివరించారు. సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయం, లాజిస్టిక్స్ రంగాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సికింద్రాబాద్ తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ , లింగంపల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం, సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో స్టాపులు ఇవ్వాలని కోరారు. పల్నాడు నుంచి వేలాది పిడుగురాళ్ల స్టేషన్లలో స్టాపులు ఇవ్వాలని కోరారు. పల్నాడు నుంచి వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు ప్రస్తుతం ప్రధాన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ బెంగళూరు మధ్య విద్యార్థులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు కటుంబాల రాకపోకలు పెరుగుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రమంత్రిని ఎంపీ కోరారు. ప్రతిపాదిత ఈ సర్వీసు ప్రయాణ సమయాన్ని తగ్గించి, రెండు ప్రాంతాల మధ్య హై-స్పీడ్ రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. తన ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభ్యర్థనలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోడీ జాతికి క్షమాపణ చెప్పాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ

- దేశ ఆర్థిక పరిస్థితిపై పార్లమెంటు, అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాలి

విజయవాడ,మే 11, ప్రభాతవార్త ప్రతినిధి: అమెరికా ఒత్తిడిలకు తలొగ్గి, భారతదేశ ఆర్థిక పరిస్థితిని దిగజార్చిన ప్రధాని నరేంద్రమోడీ జాతికి క్షమాపణ చెప్పాలని, తక్షణమే పార్లమెంటు సమావేశాలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించి చర్చించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. నిన్న హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన సందర్భంగా ప్రజలనుద్దేశించి కోవిడ్ సమయంలోలా వర్క్ ఫ్రం హోం చేయాలంటూ; కోవిడ్ సమయంలో ఎలాగైతే జీవనం సాగించారో ఆ విధంగా ఉండాలంటూ; పెట్రోల్, డీజిల్, ఎరువులు అన్నింటి వాడకం తగ్గించుకోవాలంటూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతున్నాం. దీనినిబట్టి మోడీ ప్రభుత్వ డొల్లతనం బయటపడుతోంది. ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు దేశం పరిస్థితి బ్రహ్మాండంగా ఉందంటూ ఊదరగొట్టారు. అమెరికాతో, చైనాతో భారత్ పోటీపడుతోందని చెప్పారు. ప్రపంచమంతా భారతదేశంవైపు చూస్తోందని, 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా పేర్కొంటూ మోడీ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారు. ఎన్నికల ఓటింగ్ ముగిసిన వెంటనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లు పెంచేశారు. ఇప్పుడు ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే మాటమార్చి ప్రజల అవసరాలు తగ్గించుకోవాలంటూ ధర్మోపన్యాసం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న అనాలోచిత విధానాలకు, ఒత్తిడిలకు మోడీ తలొగ్గారు. ఇజ్రాయిల్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. వెనిజులా అధ్యక్షుడిని అక్రమంగా అరెస్టు చేస్తే నోరు మెదపలేదు. అలీ ఖమేనీని హతమారిస్తే మాట్లాడలేదు. అంతేకాకుండా పదేపదే అమెరికాకు వత్తాసు పలికే విధంగా ప్రవర్తించారు. ఇరాన్, రష్యాల వద్ద నుండి క్రూడాయిల్ కొనద్దని ట్రంప్ చెబితే తలూపారు. మొత్తంగా అమెరికాకు మోడీ లొంగిపోయారు. కాని ఇప్పుడు ఆయిల్ లేదు కాబట్టి వాహనాలు నడపొద్దని, ఎరువులు లేవు కాబట్టి పంటలు పండించొద్దన్నట్లు చెబుతున్నారు. దేశంలో ఈ దుస్థితికి కారణం నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరించిన విధానాలేనని స్పష్టమవుతోంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, విదేశాంగ విధానం ఫలితంగా దేశ ఆర్థిక స్థితి దిగజారింది. దేశంలో కోట్లాది మంది ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ మోడీ సర్కార్‌కు ఏమాత్రం పట్టడం లేదు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువులు లేకుంటే దేశంలోని 146 కోట్లమంది ప్రజలు ఏరకంగా జీవనం సాగిస్తారో మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.దేశంలో ఆర్థిక సంక్షోభం నెలకొన్న నేటి పరిస్థితుల్లో ప్రధాని నరేంద్రమోడీ జాతికి క్షమాపణ చెప్పాలని, దేశ ఆర్థిక స్థితిపై పార్ల మెంటు సమావేశాలు ఏర్పాటుచేసి చర్చించాలన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో పెమ్మసాని చంద్రశేఖర్

విజయవాడ పశ్చిమ బైపాస్ సమస్యలను పరిష్కరించండి

కేంద్రమంత్రి గడ్కరీని కోరిన పెమ్మసాని

విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు - విజయవాడ జాతీయ రహదారిలోని కాజా టోల్‌ప్లాజా వెస్ట్ బైపాస్(విజయవాడ పశ్చిమ బైపాస్) వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రోడ్డు, రహదారి శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. సోమవారం కేంద్ర మంత్రిని కలిసిన ఆయన..ఏపీలో పలు సమస్యలు గురించి వివరించారు. చిన్నకాకాని జంక్షన్ వద్ద తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల అంశాన్ని నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ వెస్ట్ బైపాస్ ఎన్‌హెచ్-16 తో కలిసే చిన్నకాకాని జంక్షన్ వద్ద ప్రస్తుతం గ్రేడ్ సెపరేటెడ్ ఇంటర్‌ఛేంజ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. గ్రేడ్ సెపరేటెడ్ ఇంటర్‌ఛేంజ్ లేదా యూ డైరెక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల గుంటూరు- విజయవాడ రాకపోకలు సులభతరం అవుతాయని, పరిశ్రమలు, ఐటీ, విద్యాసంస్థలు, వైద్య రంగాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు. ప్రాంతీయ అభివృద్ధికి ఇది కీలక మౌలిక వసతి ప్రాజెక్టు అవుతుందని వివరించారు. అనంతరం పెమ్మసాని ఒక ప్రకటన విడుదల చేశారు. తను చెప్పిన అంశాలపై వెంటనే స్పందించిన కేంద్ర ˘మంత్రి నితిన్ గడ్కరీ,...సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి

- విజయవాడ - మచిలీపట్నం సెక్షన్ డి పి ఆర్ పునరుద్ధరించాలి: ఎపిం కేశినేని చిన్ని

విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ ఎన్ హెచ్ 16 పై 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం మరియు కనకదుర్గ ఫ్లైఓవర్ నుండి బెంజ్ సర్కిల్ మీదుగా 14 కిలోమీటర్ల ఒక ఎలివేటర్ కారిడార్ను అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబును ఎంపీ కేశినేని చిన్ని అభ్యర్థించారు. విజయవాడ మచిలీపట్నం యొక్క డి పి ఆర్ ను పరిశీలించి త్వరితగతిన పనులు ప్రారంభించి నిర్మాణాలు వెంటనే చేపట్టాలన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యమంత్రి కి అభ్యర్థిస్తూ విజయవాడ బెంజ్ సర్కిల్ - గన్నవరం విమానాశ్రయం మధ్య మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ కొనసాగుతున్నందున విజయవాడలోని కొన్ని ప్రధాన కూడళ్లలో వాహనాలు రాకపోకలు తరచుగా నిలిచిపోతున్నాయి దీనివలన దూర ప్రాంతాలు వెళ్లే వారికి సమయం చాలా ఆలస్యం అవుతుంది. అయితే మహానాడు జంక్షన్ నుండి నిడమానూరు రైల్వే వంతెన వరకు 6లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి ఇప్పటికే ప్రాజెక్టు మంజూరు అయిందని కానీ నిర్మాణం ఇప్పటివరకు జరగడం మొదలు కాలేదని ఎంపీ చిన్ని సీఎంకు తెలియజేశారు ఈ నిర్మాణం త్వరగా చేపడితే ట్రాఫిక్ సమస్యను చాలావరకు నియంత్రించే అవకాశం ఉంటుందని ఎంపీ తెలిపారు మరోకవైపు కనకదుర్గ ఫ్లైఓవర్ చివరి నుండి గంగూరు వరకు సుమారుగా 14 కిలోమీటర్ల పొడవైన ఒక ఎలివేటర్ కారిడార్ను అభివృద్ధి చేయాలని ఎంపీ కేశినేని చిన్ని ప్రతిపాదన తెలిపారు ప్రస్తుతం ఉన్న రహదారిపై రద్దీనీ తగ్గించడానికి ట్రాఫిక్ యొక్క తీవ్రతను మెరుగుపరచడానికి భద్రతను పెంచడానికి మరియు భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలు సైతం తీర్చడానికి ఇది చాలా అవసరమని మరొకవైపు మచిలీపట్నం పోర్ట్ కార్యకలాపాల తో ముడిపడి ఉన్న పెరిగిన రవాణా దృష్టిలో ఉంచుకుంటే ఇది చాలా ముఖ్యమైనదని ఎంపీ వివరించారు ఇక విజయవాడ మచిలీపట్నం సెక్షన్ యొక్క డిపిఆర్ ను పునరుద్ధరించాలని కూడా ఎంపీ చిన్ని ముఖ్యమంత్రికి తెలిపారు డిపిఆర్ ప్రస్తుతం4+000 నుండి కిలోమీటర్లు63+700 వరకు ప్రతిపాదన చేశారు అయితే సర్కిల్ గంగూరు మధ్య ఇప్పటికే ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ పరిమితులను సవరించాలి.

మైనర్ పై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు

గుంటూరు లీగల్, మే 11 (ప్రభాతవార్త): ఆరో తరగతి చదువుతున్న 12 ఏళ్ల మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, క్రోసూరు మండలం, పెరికపాడు గ్రామానికి చెందిన నందిపాటి మరియమ్మ కూలి పనికి వెళుతుంది. 2022 మే, రెండో తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో, అదే గ్రామానికి చెందిన వారి సమీప బంధువు మందా నాగరాజు అనే వ్యక్తి మద్యం సేవించి, వీరి ఇంటికి వచ్చాడు. మరియమ్మ భర్తను మద్యం సేవించేందుకు పిలవగా, నిరాకరించడంతో నాగరాజు వెళ్లిపోయాడు. అదేరోజు అర్ధరాత్రి దాటాక మద్యం సేవించిన నాగరాజు, వారి చిన్న కుమార్తె నిద్రిస్తున్న మంచం పైకి చేరి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక కేకలు వేయడంతో తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు లేవగా నాగరాజు పరారయ్యాడు. క్రోసూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును నరసరావుపేట దిశ మహిళా పోలీసులు దర్యాప్తు చేశారు. దిశ స్టేషన్ మహిళా ఎస్సై బి.అనంతకృష్ణ నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి చార్జిషీటు దాఖలు చేశారు. పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీగల దుర్గాప్రసాద్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఐదేళ్ల జైలు శిక్ష, పది వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సుల్తానా బేగం తీర్పు చెప్పారు.

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001. (CIN: L36911RJ1996PLC011381)

2002 సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఇందుమూలముగా అందరి రుణగ్రహీతలకు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1వ ఏప్రిల్ 2024 నుండి "ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనమైనది. ఇది ఇలా ఉండగా "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి అయినందున దిగువసంతకందారులు రుణ ఖాతా నిరర్థక ఆస్తి NPAగా మారినందున, "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002"లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసును జారీ చేశారు. ఆ నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తాన్ని వసూలు చేయడం జరుగుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు. రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నెం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు యొక్క తేదీ మరియు మొత్తం
(లోన్ ఎ/సి నెం.), 24630000067661, వెలగ వెంకటేశ్వర్లు (రుణగ్రహీత), వెలగ సావిత్రి (సహ-రుణగ్రహీత)	21-జనవరి-26 రూ. 15,45,469/- పదిహేను లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 21-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు ఉప-రిజిస్ట్రేషన్, తోటపల్లి గూడూరు మండలం, వరిగొండ గ్రామ పంచాయతీ, వరిగొండ దేవాలాలమిట్ట గ్రామం పరిధిలో గల స్థిరాస్తికి సంబంధించిన పూర్తి భాగం మరియు అంశం. దీని L.P. సంఖ్య 541, సర్వే సంఖ్య 492 గల స్థలంలో, 26 అంకణములు లేదా 208 చదరపు గజముల స్థలం ఉంది. ఇందులో అసెస్మెంట్ సంఖ్య 632 గల R.C.C. పైకప్పు నిర్మాణం (ఇల్లు), స్థలం మొదలైనవి ఉన్నాయి. ఈ ఆస్తికి సంబంధించిన అన్ని అనుబంధ హక్కులతో సహా. దీని సరిహద్దుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఈ సరిహద్దుల లోపల 26 అంకణములు లేదా 208 చదరపు గజముల స్థలం ఉంది. ఇందులో 8 అంకణములు లేదా 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో R.C.C. పైకప్పు గల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఇంటి చుట్టూ ఒక అడుగు స్థలం, H.S.C. సంఖ్య 3541361001926, విద్యుత్ మీటరు, సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ అమరికలు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైనవన్నీ. అలాగే దీనికి సంబంధించిన అన్ని అనుబంధ హక్కులు కూడా ఈ ఆస్తిలో అంతర్భాగం.	
(లోన్ ఎ/సి నెం.), 24660002209361, ఉప్పల సీనయ్య (రుణగ్రహీత), ఉప్పల మస్తానమ్మ (సహ-రుణగ్రహీత)	5-జనవరి-26 రూ. 8,58,823/- ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే 01-జనవరి-2026 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ SPSR నెల్లూరు జిల్లా - నెల్లూరు R.D., బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, సంగం మండలం, వంగల్లు గ్రామ పంచాయతీ ప్రాంతం, వంగల్లు గ్రామం. స్థలం సర్వే నం. 135-1, ఇంటి అసెస్మెంట్ నం. 327. స్థలం యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 27 అంకణములు లేదా 216 చదరపు గజముల స్థలం విస్తీర్ణం ఉంది. ఇందులో 324 చదరపు అడుగుల RCC నిర్మాణం మరియు 252 చదరపు అడుగుల ACC నిర్మాణం కలిగిన ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, ప్రస్తుత విద్యుత్ సర్వీస్ నం. 3724301000352 మొదలైనవి, మరియు అందులో ఉన్న అన్ని సుఖభోగపు హక్కులు కూడా ఇందులో చేర్చబడ్డాయి.	
(లోన్ ఎ/సి నెం.), 24630000069327, షేక్ హబీబున్నీసా (రుణగ్రహీత), షేక్ జానీ బాషా (సహ-రుణగ్రహీత).	12-ఫిబ్రవరి-2026 రూ. 20,37,271/- ఇరవై లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల డెబ్బై ఒకటి రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థలం: గుంటూరు జిల్లా, గుంటూరు SRO పరిధి, గుంటూరు నగరపాలక సంస్థ ప్రాంతం, గుంటూరు నగరం, ఇందిరా ప్రియదర్శిని కాలనీ 11వ లైనుకు తూర్పు వైపు ఎదురుగా ఉన్న గుంటూరు గ్రామ గ్రామం. సర్వే నం. 1169/C2, అసెస్మెంట్ నం. 1021096251, ఇంటి నం. (D.No.) 19-15-355/2 గల స్థలం. దీని విస్తీర్ణం 45.28 చదరపు గజములు, 37.85 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించిన RCC పైకప్పు గల నివాస గృహం (ఇందులో విద్యుత్ మీటరు, విద్యుత్ అమరికలు, కలప పని మరియు ఇంటికి సంబంధించిన ఇతర ఉపకరణాలు అన్నీ చేర్చబడ్డాయి), దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:	
(లోన్ ఎ/సి నెం.), 24660002229053, గుర్రాల జ్యోతి (రుణగ్రహీత), గుర్రాల భద్రయ్య (సహ-రుణగ్రహీత)	12-ఫిబ్రవరి-26 రూ. 6,25,853/- ఆరు లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ నమోదిత సెటిల్మెంట్ దస్తావేజు సంఖ్య 5568/2024 కలిగిన ఖాళీ స్థలం. ఈ ఖాళీ స్థలం సర్వే నం. 48 పరిధిలో ఉంది. ఇది విజయనగరం జిల్లా, చీపురుపల్లి ఉప-విభాగం, చీపురుపల్లి మండలం, నిమ్మలవలస పంచాయతీ, గుణిదాం రెవెన్యూ గ్రామంలో ఉంది. ఈ స్థలం తూర్పు నుండి పడమర 26 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 51 అడుగుల కొలతలతో, మొత్తం 147.33 చదరపు గజాలు లేదా 123.76 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:	
(లోన్ ఎ/సి నెం.), 24660002302845, చెల్లా అశోక్ కుమార్ (రుణగ్రహీత), చెల్లా నరీష రాణి (సహ-రుణగ్రహీత)	11-ఫిబ్రవరి-26 రూ. 7,08,701/- ఏడు లక్షల ఎనిమిది వేల ఏడు వందల ఒక్క రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చిల్లకూరు మండలం, కడివేడు గ్రామ పంచాయతీ, కడివేడు మజరా, తిమ్మనగారిపాలెం గ్రామం. ఇంటి నం. 1-396, అసెస్మెంట్ నం. 396, సర్వే నం. 327 కలిగిన RCC మరియు ACC గృహం. దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొత్తం 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల స్థలంలో, 259.2 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC గృహం నిర్మించబడింది. Ft మరియు ACC గృహం, 158.4 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంది, అమరికలు మరియు నిర్మాణాలు, అలాగే విద్యుత్ సర్వీస్ నెం. 3111121001479 మొదలైన వాటితో సహా ఉంది.	
(లోన్ ఎ/సి నెం.), 24630000073169, అదోని శ్రీకాంత్ (రుణగ్రహీత), అదోని జానికమ్మ (సహ-రుణగ్రహీత), అదోని పెంచలయ్య (సహ-రుణగ్రహీత)	3-ఫిబ్రవరి-26 రూ. 7,28,877/- రూపాయలు ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు మాత్రమే 2-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి వివరాలు: SPSR నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆత్మకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, ఆత్మకూరు మండలం, మహిమలూరు గ్రామ పంచాయతీ పరిధి, మహిమలూరు గ్రామం, సర్వే నం. 427, అసెస్మెంట్ నం. 762 గల ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 23 అంకణాలు 36 చదరపు అడుగులు లేదా 188 చదరపు గజాల స్థలం ఉంది; ఇందులో 713 చదరపు అడుగుల RCC నిర్మాణం మరియు 166 చదరపు అడుగుల ACC నిర్మాణం గల ఇల్లు, అన్ని అమరికలు మరియు అనుబంధ హక్కులతో సహా ఉన్నాయి.	
(లోన్ ఎ/సి నెం.), 24660002302935, షేక్ సుల్తాన్ బాషా (రుణగ్రహీత), షేక్ మొబీనా (సహ-రుణగ్రహీత)	5-జనవరి-26 రూ. 5,37,987/- రూపాయలు ఐదు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఏడు మాత్రమే 3-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి వివరాలు: నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, జలదంకి మండలం, గట్టుపల్లి గ్రామ పంచాయతీ, గట్టుపల్లి మజరా, గట్టుపల్లి గ్రామం, సర్వే నం. సంఖ్య 489, అసెస్మెంట్ సంఖ్య 197. గట్టుపల్లి గ్రామ ఖాతాల ప్రకారం, జలదంకి మండలం, నెల్లూరు జిల్లా (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా), AP-524223 పరిధిలో గల ఆస్తి. మొత్తం భూ విస్తీర్ణం 120 చదరపు గజాలు, RCC నిర్మాణం 504 చదరపు అడుగులు కలిగి ఉండి, ఈ క్రింది విధంగా సరిహద్దులను కలిగి ఉంది: ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ఆ స్థలంలో చేపట్టే నిర్మాణాలతో సహా.	
(లోన్ ఎ/సి నెం.), 24660002505764, నాగిడి వీరరాజు (రుణగ్రహీత), నాగిడి మౌనిక (సహ-రుణగ్రహీత)	3-ఫిబ్రవరి-26 రూ. 6,72,177/- ఆరు లక్షల డెబ్బై రెండు వేల నూట డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే 2-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం ఉప-జిల్లా, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ పరిధి, నిజాంపట్నం గ్రామం, ఇంటి నెం. 31-158. నిజాంపట్నం గ్రామం, డి. నెం. 431/15 లో గల 1376.125 చదరపు అడుగులు లేదా 153 చదరపు గజాల ఖాళీ స్థలం. ప్రస్తుతం ఆ స్థలంలో RCC భవనం నిర్మించబడి ఉంది. 1376.125 చదరపు అడుగులు లేదా 153 చదరపు గజాల భూ విస్తీర్ణంలో గల ఈ ఆస్తి, ఈ క్రింది విధంగా సరిహద్దులను కలిగి ఉంది.	
(లోన్ ఎ/సి నెం.), 24630000078680, షేక్ మసూద్ వలి (రుణగ్రహీత), షేక్ హసీనా (సహ-రుణగ్రహీత)	18-ఫిబ్రవరి-26 రూ. 15,46,595/- పదిహేను లక్షల నలభై ఆరు వేల ఐదు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే 17-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి : సర్వే నంబరులో గల మొత్తం 4 ఎకరాల 78 సెంట్ల విస్తీర్ణం నుండి, 3 ఎకరాల 98 సెంట్ల విస్తీర్ణంలో భాగమైన 95.33 చదరపు గజాల ఆస్తి. 712-B ఉప విభాగం, సర్వే నం. 712 B1, ఫ్లాట్ నం. 52లో ఉంది. ఇది అనంతపురం జిల్లా, తాడిపత్రి గ్రామీణ మండలం, గన్నేవారిపల్లి పంచాయతీ బోర్డు పరిధిలోని R.R. నగర్‌లో నెలకొని ఉంది. అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు తాడిపత్రి ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిమితులలో ఉంటూ, తాడిపత్రి గ్రామ పొలాలలో భాగంగా ఉన్న ఈ ఆస్తి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: సర్వే నం. 712-బి, విస్తీర్ణం 4 ఎకరాల 78 సెంట్లు (Paiki), 3 ఎకరాల 98 సెంట్లు (Paiki), 95.33 చదరపు గజాలు. ఖాళీ స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర 33 అడుగులు (10.06 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 26 అడుగులు (7.93 మీటర్లు). మొత్తం విస్తీర్ణం 95.33 చదరపు గజాలు; ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించే కట్టడాలు కూడా అంతర్భాగం. ఇంటి కొలతలు (RCC నిర్మాణం): తూర్పు నుండి పడమర 33 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 24 అడుగులు; మొత్తం విస్తీర్ణం 792 చదరపు అడుగులు.	
(లోన్ ఎ/సి నెం.), 24660002691021, కొక్కిలిగడ్డ కృష్ణవేణి (రుణగ్రహీత), కొక్కిలిగడ్డ మీరా రాజు (సహ-రుణగ్రహీత).	12-ఫిబ్రవరి-26 రూ. 4,92,805/- నాలుగు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి వివరాలు: కృష్ణా జిల్లా, అవనిగడ్డ ఉప-జిల్లా, కోడూరు మండలం, ఉల్లిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉల్లిపాలెం గ్రామం. ఇంటి నం. 5-196, గ్రామ R.S. నం. 215/11, అసెస్మెంట్ నం. 995. విస్తీర్ణం 194 చదరపు గజాలు లేదా 162.96 చదరపు మీటర్ల ఖాళీ స్థలం; ప్రస్తుతం ఇందులో 380 చదరపు అడుగుల RCC భవనం నిర్మించబడి ఉంది. 194 చదరపు గజాల స్థలంలో ఉన్న ఈ ఆస్తి ప్రస్తుతం సదరు వ్యక్తులకు (రుణగ్రహీతలకు) చెంది ఉంది. 194 చదరపు గజాలు లేదా 162.96 చదరపు మీటర్లు	
(లోన్ ఎ/సి నెం.), 25630000007094, మిరియాల యేసు (రుణగ్రహీత), మిరియాల శ్యామల (సహ-రుణగ్రహీత)	18-ఫిబ్రవరి-26 రూ. 8,08,716/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనిమిది వేల ఏడు వందల పదహారు మాత్రమే 17-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ 2 137 కొత్త వీరమపాలెం గ్రామం, కొత్త వీరమపాలెం, పాఠశాల సమీపంలో, 533294, రంగంపేట; విస్తీర్ణం: 891 చదరపు అడుగులు.	
(లోన్ ఎ/సి నెం.), 25660000870907, చల్లగుళ్ళ జగన్మోహన్ రావు (రుణగ్రహీత), చల్లగుళ్ళ అరుణకుమారి (సహ-రుణగ్రహీత)	5-జనవరి-26 రూ. 8,55,440/- ఎనిమిది లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే 3-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి: 387.2 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులో నిర్మించిన RCC డాబా ఇల్లు. R.S. సంఖ్య 351/1. ఇది సోమవరం గ్రామం, సోమవరం గ్రామ పంచాయతీ, చట్రాయి మండలం, విస్సన్నపేట ఉప-రిజిస్ట్రార్ పరిధి, NTR జిల్లా, AP (పిన్ 521213) నందు ఉంది. మొత్తం విస్తీర్ణం 387.2 చదరపు అడుగులు, ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించే నిర్మాణాలు కూడా కలిసి ఉంటాయి.	
(లోన్ ఎ/సి నెం.), 25660001060775, బొమ్మోతు సుదర్శన రావు (రుణగ్రహీత), బొమ్మోతు చంద్ర లీల (సహ-రుణగ్రహీత)	5-జనవరి-26 రూ. 728,645/- ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 1-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ ఖాళీ స్థలం: సర్వే సంఖ్య 224/1 నందు గల మొత్తం 4 ఎకరాల 16 సెంట్ల విస్తీర్ణంలో భాగమైన, 155.55 చదరపు గజాలు (లేదా 130.66 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం. ఇది కలవచర్ల గ్రామ పంచాయతీ పరిధి, కలవచర్ల రెవెన్యూ గ్రామం, రాజానగరం మండలం, శ్రీ రాజానగరం ఉప-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది. ఈ ఖాళీ స్థలం యొక్క కొలతలు మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 155.55 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం ఉంది. ఖాళీ స్థలం (యార్డులు), మరియు అందులో సాధారణ మార్గాలు, నీటి మార్గాలు, రాకపోకల మార్గాలు, అలాగే అన్ని సాధారణ సుఖభోగపు హక్కులతో సహా.	
(లోన్ ఎ/సి నెం.), 23630000066164, దాసరి బ్రహ్మానాయుడు (రుణగ్రహీత), పురిమిట్ల మానస (సహ-రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 5,93,932/- ఐదు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణల ప్రకాశం రోడ్డు, సింగరాయకొండ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, లింగసముద్రం రెవెన్యూ మండలం, ముత్యాలపాడు మజరా, పెదపావని గ్రామ పంచాయతీ, ముత్యాలపాడు గ్రామం, సర్వే నం. 671లో గల 145.2 చదరపు గజాల స్థలం. దీని అసెస్మెంట్ సంఖ్య 982, ఇంటి నం. 1-43. ఆస్తి సరిహద్దుల వివరాలు: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 145.2 చదరపు గజాలు (లేదా 121.968 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల స్థలం; ఇందులో 320 చదరపు అడుగుల RCC భవనం, 30 చదరపు అడుగుల ACC బాత్‌రూమ్ మరియు 90 చదరపు అడుగుల ACC స్థలం ఉన్నాయి. ఇవి అన్ని అమరికలు మరియు సుఖభోగపు హక్కులతో సహా తాకట్టు ఉంచబడ్డాయి.	
(లోన్ ఎ/సి నెం.), 24630000032157, తేట నరసింహులు (రుణగ్రహీత), చామంతి R (సహ-రుణగ్రహీత)	05-జనవరి-26 రూ. 6,00,014/- ఆరు లక్షల పద్నాలుగు రూపాయలు మాత్రమే 03-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ ఆస్తి వివరాలు: అన్నమయ్య జిల్లా - బి. కొత్తకోట ఉప జిల్లా - బి. కొత్తకోట మండలం - గట్టు గ్రామ పంచాయతీ మరియు గ్రామం - ఖాళీ స్థలం - సర్వే నం. 1119/1. దీనికి గల సరిహద్దులు: తూర్పు నుండి పడమర వైపున ఇరువైపులా 40 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వైపున ఇరువైపులా 50 అడుగులు కొలతలతో, మొత్తం 222.22 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం.	
(లోన్ ఎ/సి నెం.), 24660002000404, యనమల నరేంద్ర (రుణగ్రహీత), యనమల ధనమ్మ (సహ-రుణగ్రహీత)	19-జనవరి-26 రూ. 10,80,952/- రూపాయలు పది లక్షల ఎనభై వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే 14-జనవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ స్థిరాస్తి వివరాలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాలెం ఉప జిల్లా - దగదర్తి మండలం - పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి - పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామం - సర్వే నం. 282-2B - RCC గృహం VIDE ఇంటి నం. 10-319 - అసెస్మెంట్ నం. 319. దీనికి గల సరిహద్దులు: మొత్తం 18 అంకణములు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; ఇందులో 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC గృహం, దానితో పాటు ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి ఉన్నాయి.	
(లోన్ ఎ/సి నెం.), 25660000408489, జాజం గోపి (రుణగ్రహీత), జాజం రాజి (సహ-రుణగ్రహీత)	12-ఫిబ్రవరి-26 రూ. 7,89,465/- రూపాయలు ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఐదు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి
తనఖా పెట్టిన ఆస్తి వివరణ 72 చదరపు గజాల విస్తీర్ణం గల నివాస స్థలం; ఈ స్థలంలో నిర్మించిన RCC పైకప్పు గల నివాస గృహం, మరియు దానికి సంబంధించిన అన్ని హక్కులు, సుఖభోగపు హక్కులు కలిగి ఉన్న ఆస్తి - R.S. నం. 171- D.No. 13-163 అసెస్మెంట్ నం. 163, RCC ప్లింత్ ఏరియా 400 చదరపు అడుగుల మైలవరం గ్రామం మైలవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, మైలవరం మండలం, మైలవరం సబ్ రిజిస్ట్రార్ NTR జిల్లా మరియు సరిహద్దు:	

తేదీ : 11.05.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సంప్రదాయబద్ధంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

కలశ యాత్రలో 1000 మంది భక్తులు

శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం

శ్రీశైలం ప్రాజెక్ట్, మే 11,ప్రభాతవార్త : శ్రీశైల దేవస్థానంలో ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది.దేవస్థానం ఈవో యం. శ్రీనివాసరావు,ధర్మకర్తలమండలి ప్రత్యేక ఆహ్వానితులు,అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు దేవస్థాన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా ఉదయం ఆలయప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో సహస్రకలశారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ముందుగా లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.తరువాత సహస్రకలశారాధన కార్యక్రమం జరిగింది. గంగానది పుణ్యనదీజలాలను కలశంలోకి ఆహ్వానిస్తూ కలశారాధన నిర్వహించబడింది. కలశారాధన తరువాత పుణ్యజల కలశాలను భక్తులకు అందజేయబడ్డాయి. భక్తులందరు కూడా [illegible] కలశాలను తలపై ధరించి కలశయాత్రలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం నుంచి గంగాధర మండపం వరకు, అక్కడి నుంచి నందిగుడి నుండి మల్లికార్జునసదన్ మీదుగా క్షేత్రపాలకుడైన బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ కలశయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బయలువీరభద్రస్వామివారికి విశేషపూజాదికాలు,ఆలయం నుండి గంగాధర మండపం మీదుగా ఆలయప్రాంగణం వరకు కలశయాత్ర కొనసాగించబడింది. కలశయాత్ర అనంతరం శ్రీవృద్ధమల్లికార్జునస్వామివారికి శాస్త్రోక్తంగా కలశాభిషేకం జరిపించబడింది. ఈ కలశయాత్రలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు.కలశయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామి వారి అలంకార దర్శనం, అమ్మవార్ల దర్శనం కల్పించబడింది. కలశయాత్ర తరువాత శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞకార్యక్రమం ప్రారంభించబడింది. అనంతరం భక్తులందరు కూడా శివపంచాక్షరీ మంత్రాన్ని వ్రాయడం జరిగింది.ఈ శివపంచాక్షరీ పుస్తకాలను శ్రీస్వామిఅమ్మవార్లకు సమర్పించడం జరుగుతుంది. ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు : సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగానే ఈ సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వేదిక వద్ద పలు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాల సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు సోమవారం నాడు దేవస్థానం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.

సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత

: జలవనరుల మంత్రి నిమ్మల

విజయవాడ,మే 11, ప్రభాత వార్తప్రతినిధి: సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి నిమ్మల అన్నారు. కరవు రహితంగా మార్చే ప్రాజెక్టు పోలవరమని నిమ్మల నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్య వాదాలు అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తిచేస్తామని నిమ్మల తేల్చిచెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పోలవరాన్ని ప్రశ్నార్థకంగా చేసిందన్నారు. ప్రధాని చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని వివరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వం భరోసా ఇచ్చిందని తెలియజేశారు. తుంగభద్ర గేట్లు ప్రమాదభరితంగా ఉంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్టించు కోలేదని ఆరోపించారు. తుంగభద్రకు సంబంధించిన మొత్తం గేట్లు కొత్తవి నిర్మిస్తున్నామన్నారు. భూమిని కూడా జలాశయంగా మార్చుకుని భూగర్భ జలాలను పెంచాలనేది లక్ష ్యమన్నారు. గోదావరికావేరి నదుల అనుసంధానంపై యాక్షన్ ప్లాన్ తయారీపై చర్చించారు. రికార్డు సమయంలో కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తిచేశామని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో ప్రత్యేక తనిఖీలు

తిరుమల,మే 11ప్రభాత వార్తప్రతినిధి: వేసవి సెలవులు ఆపై భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో తిరుమలలో ప్రశాంతవాతావరణం నెలకొల్పే దానికి తిరుమల పోలీసులు చర్యలు తీసుకుంటు న్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తిరుమల 2టౌన్ పోలీసులు సోమవారం నందకం గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయి స్పెషల్ డ్రైవ్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, సంచులపై క్షుణ్ణ తనిఖీలు చేయడంతో భక్తులకు కొంత ఆశ్చర్యం కలిగింది. తిరుమలలో భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్త చర్యలు తీసుకుంటున్నారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలు పరిశీలించడంతో పాటు, వాహనాలు, సంచులు మరియు ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తిరుమలలో ప్రతిరోజూ అధిక సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణకు ,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల భాగంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

నేడు తిరుమలలో హనుమజ్జయంతి - అంజనాద్రిలో వేడుకలు

తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి: కలి యుగ వైకుంఠం తిరుమలలోని అంజ నాద్రిలో బాలహనుమంతుని ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించడం పరిపాటి. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళదశమినాడు తిరుమలలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న బేడి ఆంజనేయస్వామికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామికి హనుమజ్జయంతినాడు ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. తిరుమల జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది. నేడు సాంప్ర దాయానుసారం టిటిడి తరపున జపాలి హనుమాన్ కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. టిటిడికి అనుబంధంగా ఉన్న పలు ఆలయాల్లోనూ నేడు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. తిరుపతిలోని కోదండరామస్వామి లయం, గోవిందరాజస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాలతో పాటు టిటిడికి చెందిన ఇతర అనుబంధ ఆలయాల్లో నేడుహనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.శరణాగత భక్తికి, అచంచల శ్రీరామ సేవకు ప్రతీకగా నిలిచిన ఆంజనేయస్వామి జయంతిని టిటిడి ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

23 నుండి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు -మే 27న గరుడసేవ - మే 30న రథోత్సవం

తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి: టిటిడికి అనుబంధమైన తిరుపతిలో వెలసిన గోవిందరాజస్వామి ఆలయంలో గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల23 నుండి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మే 22వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.భక్తజనుల గోవింద నామస్మరణల మధ్య స్వామి వివిధ వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.-వాహనసేవల విశేషాలు :ఈనెల 23వతేదీ ధ్వజారోహణం, పెద్దశేష వాహనంసేవలు, ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. 24న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనంపై స్వామివారు విహరించనున్నారు. 25న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనసేవ భక్తులను అలరించనున్నాయి.26వతేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. మే 27న ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులను కటాక్షి ంచనుండగా, రాత్రి జరిగే గరుడవాహనసేవ బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. 28న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనసేవలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తనున్నాయి.అలాగే 29వతేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారు ఊరేగనున్నారు.30న ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుండగా, రాత్రి అశ్వవాహనసేవ నిర్వహించనున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన ఇంజినీరింగ్ విద్యార్థి అరెస్టు

- రూ.8.10 లక్షల విలువైన 30 ప్రింటర్లు, 3 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

చిత్తూరు, మే 11 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్య అభ్యసించే విద్యార్థి ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిస అయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పెట్టడం కోసం సాఫ్ట్‌వేర్, హార్ట్‌వేర్ దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. మూడు జిల్లాల పరిధిలోని పలు గ్రామ సచివాలయాల్లో దొంగతనాలకు పాల్పడి అక్కడ వున్న ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర కంప్యూటర్ పరికరాలను దొంగలించుకుని తక్కువ ధరలకు అమ్మి ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు పాల్పడేవాడు. ప్రస్తుతం తిరుపతిలో నివాసం వున్న ఎస్ఆర్ పురం మండలం కన్నికాపురం గ్రామంకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి మహేష్‌బాబు(22)ను సోమవారం పోలీసులు అరెస్టు చేసి అతని నుండి రూ.8.10 లక్షల విలువైన 30 ప్రింటర్లు, 3 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఎస్పీ తుషార్ దూడి విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుడు మహేష్‌బాబును అరెస్టు చేసి అతని నుండి స్వాధీనం చేసుకున్న ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లను ప్రదర్శిస్తూ వెల్లడించిన వివరాల మేరకు మహేష్‌బాబుపై చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 18 కేసులు వున్నాయన్నారు. సోమవారం నగరి డిఎస్పీ జె.రామ్‌బాబు పర్యవేక్షణలో కార్వేటినగరం ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప, ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్, సిబ్బంది ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తూరు-తిరుపతి ప్రధార రహదారిలో మఠం క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంటే అనుమానస్పదంగా వున్న మహేష్‌బాబును అరెస్టు చేశారన్నారు. మహేష్‌బాబు వద్ద ఒక ప్రింటర్ వుండటంతో అనుమానంతో అరెస్టు చేసి ప్రశ్నిస్తే పలు గ్రామ, వార్డు సచివాలయాల్లో పెద్ద ఎత్తున ప్రింటర్లు దొంగతనం చేశానని అంగీకరించడం జరిగిందన్నారు. పోలీసులు అతని నుండి వివిధ గ్రామ సచివాలయాల్లో దొంగతనానికి గురైన 30 ప్రింటర్లు, ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నారన్నారు. పోలీసుల విచారణలో మహేష్‌బాబు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో పలు గ్రామ సచివాలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు తేలిందన్నారు. కట్టర్ సహాయంతో గ్రామ సచివాలయాల తలుపులు పగులగొట్టి ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు దొంగలించేవాడని, ఇలా దొంగలించిన వస్తువులను అమ్మగా వచ్చిన డబ్బులను ఆన్‌లైన్ బెట్టింగ్, విలాసవంతమైన జీవితానికి ఖర్చు చేసేవాడన్నాడు. మహేష్‌బాబు దొంగలించిన ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లను ఓఎల్ఎక్స్ యాప్‌లో సెకండ్ హ్యాండ్ వస్తువులుగా అప్‌లోడ్ చేసి తక్కువ ధరలకు విక్రయించేవాడన్నారు.

తిరుపతిలో రూ.6లక్షలు విలువైన మొబైల్‌ఫోన్‌లు స్వాధీనం

- నేపాల్ నిందితుడు అరెస్ట్

తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతిలో కూలీగా నటిస్తూ పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన నేపాల్ దేశానికి చెందిన నిందితుడ్ని తిరుపతి జిల్లా క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్దనుండి 6లక్షలు రూపాయలు విలువైన మొబైల్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు క్రైమ్ విభాగం అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో తిరుపతి క్రైమ్ విభాగం పోలీసులు నగరంలో వరుసగా జరుగుతున్న మొబైల్ ఫోన్ చోరీ కేసులపై నిఘా ఉంచారు. ఈ దర్యాప్తులో తిరుపతిలో కూలీగా ఉంటున్న నేపాల్ దేశస్థుడు మహేష్ బహదూర్ జటారా అనే సంతోష్ తాప అనే డాబా మహేష్ కుమార్ (29) పట్టుబడ్డాడు. ఇతడు గతంలో కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉండి జైలు శిక్ష కూడా అనుభవించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడు తిరుపతిలో కూలీ పనులు చేస్తున్నట్లు నటిస్తూ, పేర్లు మార్చుకుంటూ సంచరిస్తూ రాత్రి వేళల్లో పెద్ద షాపింగ్ మాల్స్‌ను లక్ష ్యంగా చేసుకునేవాడు. గత జనవరి , ఏప్రిల్ నెలల్లో రామానుజ కూడలి సమీపంలోని రిలయన్స్ మార్ట్ గోడ దూకి లోపలికి ప్రవేశించి ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులను అపహరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్ ,టిటిడి సత్రాల పరిసర ప్రాంతాల్లో కూడా పలు చోరీలకు పాల్పడినట్లు బయటపడింది. నిందితుడి వద్ద నుండి సుమారు ఆరులక్షలు రూపాయలు విలువైన 08 ఖరీదైన స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన సి.సి.ఎస్ డిఎస్పీ వై.శ్యామ్‌సుందర్, సిఐలను ,సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

మానవత్వం చాటుకున్న మంత్రి నారాయణ

- అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి మరమ్మతు చేయిస్తానని భరోసా

నెల్లూరు, మే 11, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ రైలు వీధిలో అగ్ని ప్రమాదానికి గురైన టీడీపీ మహిళా కార్యకర్త షేక్ జరినా కుటుంబాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని, నష్టపోయిన గృహోపకరణాలను పరిశీలించిన మంత్రి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. మంత్రి చొరువతో ఎన్‌సీసీ గ్రూపు ఆ ఇంటి మరమ్మత్తు బాధ్యతలను స్వీకరించింది. కేవలం వారం రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. తక్షణ ఉపశమనం కింద మంత్రి తన వంతుగా రూ.20వేలు ఆర్థిక సాయం అందించగా, ఆయన స్ఫూర్తితో స్థానిక టీడీపీ నేతలు మరో రూ.15వేలు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో ఇళ్లు కోల్పోయిన వారికి నెలరోజుల్లోనే పునర్నిర్మించి ఇచ్చామని, నగర అభివృద్ధికి ప్రభుత్వంపై భారం పడకుండా తన స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారంతో సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తున్నామని తెలిపారు. గ్రీన్ సిటీ ప్రాజెక్టును కూడా ప్రభుత్వ నిధులు లేకుండానే విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువే చేసి చూపిస్తామన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ టీడీపీ మహిళా నేత షేక్ జరినా ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో మంత్రి నారాయణ సార్ చూపిన ఉదారత అభినందనీయమని కొనియాడారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి : జనసేన నేతలు మాజీ మంత్రి బాలినేని, ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పిలుపు

ఒంగోలు, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని జనసేన రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ఒంగోలులోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాల పీవోసీలు, ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్ కమిటీ సభ్యులైన బాలినేని శ్రీనివాసరెడ్డి, అరణి శ్రీనివాసులు ఈ సమావేశంలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో జరుగుతున్న వార్డులు, డివిజన్, పునర్విభజనపై చర్చించారు. జనసేన బలంగా ఉండే వార్డులు, డివిజన్లు గుర్తించాలని వాటిలో ఏమైనా మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే వాటి వివరాలను కమిటీకి అందించాలని బాలినేని కోరారు. పునర్విభజనపై పూర్తి వివరాలను ఆయా ప్రాంత నాయకులు 13వ తేదీలోపు కమిటీకి పంపాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన విలువడిన నాడే జనసేన పోటీ చేసే స్థానాలను ప్రకటించేలా అధిష్టానం నిర్ణయం తీసుకుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలపై నివేదిక సమర్పణపై ఇచ్చిన సమయం తక్కువగా ఉందని, పొడిగింపు విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అర్బన్ ప్రాంతాల పైన మాత్రమే కసరత్తు చేస్తున్నామని, త్వరలో నియోజకవర్గాల వారీగా మండలాల్లో పర్యటించి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో జనసేన ఎక్కడ బలంగా ఉంది, ఎవరు పోటీ చేయాలన్న అంశాలతో నివేదిక సిద్ధం చేసి అధిష్టానానికి అందిస్తామని బాలినేని చెప్పారు. కొత్త వార్డులు, డివిజన్లలో జనసేన ఖచ్చితంగా గెలిచే స్థానాలను గుర్తించడంతో పాటు సరైన అభ్యర్థులను సూచిస్తే బాగుంటుందని అరని శ్రీనివాసులు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తారని బాలినేని తెలిపారు. తాను వైసీపీలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ అందరిని తిట్టారని, కానీ బాలినేని వంటి మంచోళ్లు ఉన్నారని, తన గురించి చాలా గొప్పగా చెప్పారన్నారు బాలినేని. గతంలో తాను మంత్రి పదవి వదులుకుని జగన్ కోసం ఎంతో కష్టపడి పని చేశానని, డబ్బులు కూడా ఖర్చు చాలా పెట్టానన్నారు. జగన్ ఎప్పుడు తన గురించి పబ్లిక్ మీటింగ్‌లలో మాట్లాడలేదన్నారు. ప్రశ్నించే పార్టీలో ఉంటే బాగుండేది అనుకునే వాణ్ని, జగన్‌ను ఎప్పుడు ప్రశ్నించేవాడిని, అందుకే తన మంత్రి పదవి పోయిందన్నారు. తప్పు జరిగితే చెప్పేవాడినని, ఎన్ని సమస్యలు వచ్చినా తట్టుకున్నానన్నారు. తాను ఒంగోలులో ఏడు సార్లు పోటీచేసి ఐదు సార్లు గెలిచానని, రెండు సార్లు ఓడిపోయానన్నారు. ఆ రెండు సార్లు తెలుగుదేశం పార్టీ కాదు, పవన్ కళ్యాణ్ ఓడించారన్నారు. తెలుగుదేశం వాళ్లు తనను సొంతంగా ఓడించలేకపోయారన్నారు. నీవల్లే ఓడిపోయానని పవన్‌కళ్యాణ్‌కు చెప్పానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన బలంగా ఉన్న చోట పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ చెప్పినట్లు బాలినేని తెలిపారు. నియోజకవర్గాల్లో జనసేనలో గ్రూపులు ఉంటే కూటమి ఎమ్మెల్యేలతో ఇబ్బందులు వస్తాయని, అందుకైనా జనసేన పార్టీలో గ్రూపులు పక్కన పెట్టాలని ఆయన కోరారు.

సంగం బ్యారేజి వద్ద కావలి కెనాల్‌కి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి

సంగం (నెల్లూరు), మే 11, ప్రభాతవార్త : సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుగ్గుమాటి కృష్ణారెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికారు. కావలి కెనాల్ రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. ఐఏబి తీర్మానం ప్రకారం కావలి కాలువ ఆయకట్టు కింద ఉండే 78 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత వరుణ దేవుడు సైతం కరుణిస్తున్నాడని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రెండో సారి రెండోకారుకి సాగునీరు అందిస్తున్నానన్నారు.

మర్రిపాడు మండలం చివరి భూమి వరకు నీరు ఇవ్వడమే లక్ష్యం

దేవాదాయ మంత్రి ఆనం

మర్రిపాడు (నెల్లూరు), మే 11, ప్రభాతవార్త : మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలో సోమవారం శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ల్లవోలు పంచాయతీలో 25 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లను ప్రారంభించారు. హైలెవల్ కెనాల్ రూపకల్పన జరుగుతోందని దానిన తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. గత పదేళ్ళలో మర్రిపాడు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు పదిరూపాయలు కూడా హైలెవల్‌కెనాల్‌కోసం ఖర్చు చేయలేదన్నారు. పదేళ్ళ క్రితం తాను ఎలా ప్రారంభించానో ఇప్పటికీ అలాగే ఉందన్నారు. మళ్ళీ ఇప్పుడు తన హయాంలోనే పనులు మొదలయ్యాయన్నారు. భూసేకరణ పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. రెండేళ్ళలో హైలెవల్ కెనాల్ పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు, తాగునీరు అందించడమే సంకల్పంగా పనిచేస్తున్నా మన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ఒక స్పష్టమైన విధానంతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. పల్లవోలు గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం మహాభాగ్యమన్నారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ధూపదీప నైవేథ్యం స్కీం ద్వారా ఈ ఆలయానికి ప్రతినెల 10వేల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. హిందూధర్మం, సనాతన ఆచార వ్యవహారాలను ఆలయ మర్యాదలను కాపాడుతూ ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ కోసం సిఎం చంరదబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను తమ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుదన్నారు. పెద్ద ఎత్తున సామాజిక పెన్షన్లు పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వంటి ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలిచేందుకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మర్రిపాడు మండలంలో 144 కుటుంబాలకు 1.30కోట్ల రూపాయలకు పైగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆకాశయానం

ఉపాధ్యాయుడి వినూత్న ప్రోత్సాహం - అభినందించిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరంమెరకముడిదాం, మే 11 ప్రభాతవార్త సాధారణంగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం లేదా దాతలు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం చూస్తుంటాం. కానీ విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం గోపన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎం.సత్యారావు విద్యార్థుల్లో మరింత స్ఫూర్తిని నింపేందుకు సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను ఆయన తన సొంత ఖర్చులతో విమాన ప్రయాణం చేయించి వారి కలలను నిజం చేశారు. ఈ వినూత్న పురస్కారానికి ఎంపికైన వారిలో మెరకముడిదాం కేజీబీవీ పాఠశాలకు చెందిన మంత్రి విజయలక్ష్మి (590 మార్కులు), గుర్ల మండలం వల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సంచాన దినేష్ (590 మార్కులు), గరివిడి మండలం కోనూరు పాఠశాలకు చెందిన నామాల లిఖిత (589 మార్కులు), మెరకముడిదాం మండలం గర్భం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని మంత్రి ప్రియవర్షిణి (585 మార్కులు) మరియు చీపురుపల్లి మండలం పెదనడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఇప్పిలి శేఖర్ (583 మార్కులు) ఉన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఈ విద్యార్థులు విమానం ఎక్కడం తమ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని ఆనందం వ్యక్తం చేశారు.

కన్నుల పండువగా సోమనాధ శోభా యాత్ర

శ్రీకాళహస్తి,మే 11 ప్రభాతవార్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో సోమనాధ శోభా యాత్రను కన్నుల పండువగా నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు పర్యవేక్షణలో సాగిన యాత్రకు పట్టణం లోని నాలుగుమాడావీదుల్లో పండగ వాతావరణం సృష్టించారు. నాలుగుమాడావీధుల్లో సర్వాంగ సుందరంగా అరటి చెట్లతో ముస్తాబు చేసారు. కాషాయ జెండాలతో రెప రెప లాడించారు. ఉదయం ప్రభుత్వ పిలుపు మేరకు అలంకార మండపం వద్ద కళాకారులను సమీకరించారు. ముందు శరీరాన్ని గగుర్పాటు కల్పించే కేరళ వాయిద్యాలతో తరువాత సంప్రదాయ మంగళవాయిద్యాలతో 'సోమనాధుని చిత్ర పటాన్ని' సప్పరంలో ప్రతిష్టించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ముందు సంప్రదాయ కోలాటాల నృత్యాలతో కాషాయం జెండాలతో పాటు ఓం కార నాదంతోకూడిన కాషాయ జెండాలతో శోభాయాత్ర సాగింది, ఈ యాత్రలో ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి సభ్యుడు గుర్రప్పశెట్టిలు కోలాటాలాడటం ప్రజల్ని ఆకట్టుకుంది.ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యుడు ఉన్నారు.

పాతపట్నం నీలమణిదుర్గ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, మే 11 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి నలభై లక్షల రూపాయాల నిధులు మంజూరు కావడం శుభపరిణామమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు విడుదల కావడంతో దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ నుండి 40 లక్షలు, మ్యాచింగ్ కంట్రీబ్యుషన్ క్రింద మరో పది లక్షలు కలిపి మొత్తంగా 50 లక్షల రూపాయల నిధులతో ఆలయం చుట్టూ అందమైన కాంపౌండ్ వాల్, పండగల సమయంలో అవసరానికి సరిపడా షెడ్డుల నిర్మాణం చేపట్టనున్నారని అన్నారు. కూటమి సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు, అందులో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిన చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలకు సమాన వృద్ధి సాధించేలా తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. పాతపట్నం ఆలయ అభివృద్ధికి, స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తో కలసి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తాజాగా మంజూరు అయిన నిధుల విషయంలో మామిడి గోవిందరావు చాలా కృషి చేశారని కితాబిచ్చారు. ఆలయ ప్రాముఖ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల కావడం, మరోవైపు ఆలయానికి ఎదురుగా ఫ్లై ఓవర్ నిర్మాణంలో సైతం ఉత్సవాలకు వీలుగా డిజైన్ మార్పులు జరగడం తమ ప్రభుత్వ నిబద్ధతను తెలుపుతోందని రామ్మోహన్ అన్నారు.

ఎసిబి వలలో మున్సిపల్ ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారి డి.లక్ష్మీనరసింహా, జూనియర్ అసిస్టెంట్ సందీప్

- శానిటేషన్ సర్టిఫికేట్ ఇవ్వడానికి 25 వేలు లంచం డిమాండ్

అనంతపురం మే 11 ప్రభాతవార్త నగరపాలక సంస్థలో ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డి.లక్ష్మీనరసింహా, ఆరోగ్య విభాగపు జూనియర్ అసిస్టెంట్ సందీప్‌లు ఎగ్జిబిషన్ ఏర్పాటు కోసం శానిటేషన్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ఎగ్జిబిషన్ నిర్వాహకుని వద్ద నుంచి రూ.25వేలు లంచం తీసకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సోమవారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు వీరి సంభాషణలను పూర్తిస్థాయిలో రికార్డు చేసకుంటూ మద్యాహ్నం స్థానిక రైతు బజారు వద్ద జూనియర్ అసిస్టెంట్ సందీప్ 25వేలు లంచం తీసుకుంటుండగా నేరుగా ఏసీబీ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి బృందం పట్టుకుంది. అనంతరం సంబంధిత పర్యవేక్షణాధికారి ఆదేశాల మేరకు లంచం తీసకుంటున్నట్లు జూనియర్ అసిస్టెంట్ తెలుపగా నగరపాలకసంస్థ కార్యాలయానికి చేరుకొని ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు.

సుపరిపాలన కోసమే మహానాడు.. నెల్లూరులో చారిత్రక ఘట్టం!

- 250 ఎకరాల్లో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు : మంత్రి నారాయణ

కొడవలూరు (నెల్లూరు), మే 11, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన, మెరుగైన సుపరిపాలన అందించడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ"మహానాడు"ను ఈసారి నెల్లూరు వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో మే 27, 28, 29 తేదీల్లో జరగనున్న ఈ భారీ వేడుకల ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సోమవారం స్వయంగా పరిశీలించారు. 250 ఎకరాల విస్తీర్ణంలో సాగుతున్న పనులను అణువణువూ చుట్టేసిన మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏర్పాట్లపై సమగ్ర వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందేలా చేయడమే ఈ మహానాడు ముఖ్య ఉద్దేశం. నెల్లూరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ పసుపు పండుగను నిర్వహిస్తున్నాం. ఈ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 6 వేల బస్సులు వచ్చే అవకాశం ఉంది. దానికి తగ్గట్లుగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా భారీ పార్కింగ్ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

విశాఖ పోర్టులో అభివృద్ధి పరుగులు

కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు చైర్‌పర్సన్ డా. అంగముత్తు శ్రీకారం

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు సోమవారం శ్రీకారం చుట్టారు. పోర్టు ఆధునీకరణ, భద్రతా ప్రమాణాల పెంపు, గ్రీన్ ఎనర్జీ వినియోగం లక్ష్యంగా చేపడుతున్న పలు పనులను పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు ప్రారంభించారు. మరికొన్ని కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు నిర్వహించారు. పోర్టు పరిధిలో పబ్లిక్ ప్రొమెనేడ్ 8వ పేజీలో

సింహాచలనాథుని గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

జూలై 28న గిరిప్రదక్షిణ

సింహాచలం, మే 11, ప్రభాతవార్త

సింహాచల పుణ్యక్షేత్రంలో జూలై 28, 29 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక గిరి ప్రదక్షిణ మరియు ఆషాఢ పౌర్ణమి వేడుకల ఏర్పాట్లపై నేడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఓ చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షుణ్ణంగా చర్చించారు. గిరి ప్రదక్షిణ చేసే లక్షలాది మంది భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా కొండ చుట్టూ ఉన్న 32 కిలోమీటర్ల మార్గంలో తాగునీరు, మజ్జిగ పంపిణీ, తాత్కాలిక షెడ్లు, వైద్య శిబిరాలు మరియు మొబైల్ టాయిలెట్ల ఏర్పాటుపై చర్చించారు. గిరి మార్గంలో ఏ ఏ ప్రదేశాల్లో ఏయే సౌకర్యాలు అవసరమో గుర్తించి, ఆయా పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఈఓ ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రబండారు రాంబాబు గిరి మార్గంలో చేపట్టవలసిన మరమ్మతులు, బారికేడ్ల ఏర్పాటు మరియు లైటింగ్ సౌకర్యాల గురించి ఈఓ గారికి వివరించారు. వివిధ విభాగాల ఏఈఓలు మరియు పర్యవేక్షక అధికారులు డి ఇ మరియు ఏఈ లు సమన్వయంతో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలందించాలని సూచించారు.

ఏసీబీ వలలో పెద్దతీనార్ల వీఆర్వో

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని పెదతీనార్ల వీఆర్వోగా పనిచేస్తున్న కొప్పిశెట్టి చిట్టిబాబు సోమవారం రైతు నుంచి లంచం తీసుకుంటశీడగా ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. విశాఖకు చెందిన ముక్క శ్రీను అనే రైతు పెదతీనార్ల గ్రామంలో 2023లో 5.57 ఎకరాల భూమిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ భూమిలో 2:14 ఎకరాల భూమిని ఏపీఐఐసీ వారు తీసుకని, నష్టపరిహారం అతనికి అందజేశారు. మిగిలిన 3.43 ఎకరాల భూమికి నష్టపరిహారం ఎందుకు పడలేదని తెలుసుకోవ డానికి రికార్డులు పరిశీలించగా, ఆ భూమి తన పేరున గాని, తనకు విక్రయించిన వారి పేరున గానీ లేకపోవడంతో బంగ తిన్నారు. ఆన్లైన్లో తన పేరు లేకపోవడంతో ఆశ్చర్యపోయి ఇదేమిటని రెవెన్యూ అధికారులను అడిగారు. తన పేరును 3.43 ఎకరాల భూమి మ్యుటేషన్ చేసి, ఆన్లైన్లో ఎక్కించచాలని వీఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబును కోరగా, అందకు ఆయన తాను అడిగింది ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, అంత ఇచ్చుకోలేనని కొంత ఇవ్వగ లనని చెప్పిన బాధితుడు ముక్క శ్రీను ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి నేతృ త్వంలో బృందం నిఘా వేసింది. సోమవారం విశాఖ ఎయిర్పోర్టీకు రూ 1.50 లక్షలు నగదు తీసుకురావాలని వీఆర్వో చి ట్టిబాబు చెప్పడంతో బాధితుడు శ్రీను అక్కడకు వెళ్లి 1.50లక్షలు లంచం ఇస్తుండగా మాటువేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వీఆర్వోను నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అనేక రికార్డులు పరిశీలించారు. ఇదే సమయంలో ఉపమాకలో వున్న ఆయన నివాస గృహం, విశాఖలో వున్న గృహాల్లో కూడా సోదాలు చేస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి చెప్పారు. వీఆర్వో చిట్టిబాబును అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తున్నట్టు చెప్పారు. ఈ దాడుల్లో డీఎస్పీ హర్షిత, సీఐలు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సుప్రియ వున్నారు.

అగనంపూడికి మహర్ధశ

పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం : గాజువాక ఎమ్మెల్యే పల్లా కృషి

అగనంపూడి ప్రభాతవార్త

అగరంపూడి గ్రామానికి మరో విద్య కళాశాల ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవును. గతంలో అగనంపూడి జూనియర్ కాలేజీకి సొంత భవనానికి కృషి చేసిన గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నేడు అదే కళాశాలలో ఈ సంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కళాశాల కాసుల ప్రారంభానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సహకారంతో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ముందడుగు వేయడం జరిగిందన్నారు. అగనంపూడి, నడుపూరులో డిప్లమ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు అనకాపల్లి టెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొని కళాశాలను పరిశీలించారు. ఈ సంవత్సరం నుండే క్లాసులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. నిర్వాసిత గ్రామాలు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అగనంపూడి ఒకవైపు వైద్యం, విద్య అందుబాటులో ఉండడం శుభపరిణామని అన్నారు. ఈ పర్యటనలో వార్డు అధ్యక్షులు కర్రి దశంద్ర, మేడిశెట్టి విజయ్, గవర సోమశేఖర్, కోటమ్మ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెలగపూడి ప్రతాపరుద్ర జన్మదిన వేడుకలు

9లో

రేసపువానిపాలెంలో విషాద ఘటన

పెళ్లి అయిన 45రోజులకే నవ వధువు ఆత్మ హత్య -భర్త చిత్రహింసలు భరించలేక భార్య బలవన్మరణం

విశాఖపట్నం, మే 11 ప్రభాతవార

ఎన్నో ఆశలతో వివాహ జీవితాన్ని గడపాలని భావించిన వధువు వివాహం జరిగే 45 రోజులకే జీవితాన్ని ముగించవలసి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రేసపువానిపాలెంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన రొప్ప సోమేశ్వరరావు, తేజశ్రీ నివాసం కొత్త కాపురాన్ని ప్రారంభించారు. సోమేశ్వరరావు గత కొంతకాలంగా లేడీస్ హాస్టల్ నడుపుతూ జీవితాన్ని సాగిస్తున్నారు. సోమేశ్వరరావు హాస్టల్ నడుపుతూ కొంతమంది మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని తేజ శ్రీకి కొంత అనుమానం కలిగింది. దీంతో భర్తను ప్రశ్నించడం తోపాటు తల్లికి కూడా సమాచారం అందించింది. అయితే తల్లి సద్ది చెప్పినట్లు సమాచారం. దీంతోపాటు అదనపు కట్నం కూడా కావాలంటూ సోమేశ్వరరావు తేజ శ్రీ పై ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దీనితో బార్య పై చిత్ర హింసలు మొదలు పెట్టిన భర్త తేజశ్రీపై ప్రతాపాన్ని చూపించాడు. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లుగా అత్తమామలకు చెప్పేందుకు ప్రయత్నం చేశాడు. అయితే ఆమె ఒంటిపై ఉన్న గాయాలు చూసిన కొందరు ఆత్మహత్య కాదు హత్య అని పోలీసులు ఫిర్యాదు చేశారు. దీంతో 8వ పేజీలో

పెదగంట్యాడలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు

గాజువాక,మే 11,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సాంకేతిక విద్యాశాఖ అధికారులు సోమవారం 76వ వార్డులోని ఈ-సేవా కేంద్ర భవనాలను పరిశీలించారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచే అడ్మిషన్లు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ-సేవా కేంద్రంలో అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా అగనంపూడి జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్ ఐ.వి.ఎస్. శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీను, అప్పారావు, విందుల రాజు పాల్గొన్నారు.

విశాఖ పోర్టులో అభివృద్ధి పరుగులు

7వ తరువాయి ..

అభివృద్ధి, పోర్ట్ నిర్వహణ వ్యవస్థ బలోపేతం, 38 టీకేఎం రైల్వే ట్రాక్‌ల విద్యుదీకరణ, పరిపాలనా భవనంలో డిస్‌ప్లే కారిడార్ ఏర్పాటు, ఎస్‌టీపీ వద్ద 170 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు వంటి కీలక పనులను ప్రారంభించారు. అలాగే ఎంసీహెచ్‌వీ రైల్వే ట్రాక్ అప్‌గ్రేడేషన్, ఎస్‌ఎల్ కాలువ జెట్టీ వద్ద గుంతల మరమ్మతులు, రైల్వే ట్రాక్‌లలో మలుపుల సవరణ పనులు, కస్టమ్స్ బౌండరీ వాల్ నిర్మాణం వంటి పనులు కూడా ప్రారంభమయ్యాయి. భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసే దిశగా అన్ని గేట్ల వద్ద అండర్ వెహికల్ స్కానింగ్ సిస్టమ్‌ల ఏర్పాటు, కార్గో గేట్ల వద్ద రేడియోలాజికల్ డిటెక్షన్ పరికరాల అమరికకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా కాన్వెంట్ జంక్షన్ ఆర్చ్ నుంచి హెచ్-7 జంక్షన్ వరకు బీటీ రోడ్డుకు రీగ్రేడింగ్ పనులు, ఓహెచ్‌సీ లోపలి రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులు పోర్టు ఆధునీకరణ, కార్యాచరణ సామర్థ్య పెంపు, పర్యావరణ హిత చర్యలు, భద్రతా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్టు విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి ఎం. శంకర్ బాబు మీడియాకు వెల్లడించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్

ముగ్గురు కార్మికులకు అస్వస్థత -థర్మల్ పవర్ ప్లాంట్ విభాగంలో ఘటన -గాజువాక ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు.. పోలీసుల దర్యాప్తు

గాజువాక, మే 11,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. ప్లాంట్‌లోని థర్మల్ పవర్ ప్రాజెక్ట్ విభాగంలో ప్రమాదకరమైన కార్బన్ మోనాక్సైడ్ వాయువు లీక్ కావడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ వాసన రావడంతో అప్రమత్తమైన తోటి కార్మికులు, బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం గాజువాకలోని ఆర్కే ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిలో పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన దాసరి తాతారావు (55), దాసరి అప్పన్న రెడ్డి (43)లతో పాటు టి.దేవాడకు చెందిన ఎండి. అజీజ్ (51) ఉన్నారు. ప్రస్తుతం వీరికి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గ్యాస్ లీకేజీకి గల కారణాలపై యాజమాన్యం ఆరా తీస్తోంది. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో ఒక్కసారిగా ప్లాంట్ పరిసరాల్లో ఆందోళన నెలకొంది.

వీఆర్ స్పోర్ట్స్ క్లబ్‌కు డాక్టర్ సుధీర్ ప్రోత్సాహం

రగ్బీ శిక్షణ పొందుతున్న చిన్నారులకు ఉచిత టీ-షర్టుల పంపిణీ

అచ్చుతాపురం, మే 11, ప్రభాతవార్త

అచ్చుతాపురం వీఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రగ్బీ శిక్షణ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ విష్ణు హాస్పిటల్ వైద్యుడు డా.అడిగర్ల సుధీర్ చిన్నారులకు ప్రోత్సాహకర సందేశం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహద పడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న చిన్నారులందరికీ ఉచితంగా స్పోర్ట్స్ టీ-షర్టులను అందజేశారు. టీ-షర్టులు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేస్తూ మరింత ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన క్రమశిక్షణ, ఆటపై ఆసక్తిని ముఖ్య అతిథులు అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, సహకరించిన జెహెచ్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు హాస్పిటల్‌కు వీఆర్ స్పోర్ట్స్ క్లబ్ తరపున కోచ్ వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.

చెట్టుపై నుంచి జారిపడి యువకుడు మృతి

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్, మే 11, ప్రభాతవార్త

పట్టణంలోని రాజు గారి బీడుకు చెందిన యువకుడు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. రాజు గారి బీడుకు చెందిన పంజాబీ పవన్ కుమార్ (21) పట్టణంలోని మీకోసం షాపులో సేల్స్ మెన్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి తాటి ముంజులు తీయడం కోసం రాజు గారి బీడు శివారులోని జగతా వెంకటేశ్వర్లు లేఅవుట్ దగ్గర పొలం లోని తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కాలుజారి సుమారు 40 అడుగుల ఎత్తు నుండి క్రింద పడిపోయాడు. వెంటనే అతడి స్నేహితులు చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సిఐ సాకేటి శంకరరావు ఉత్తర్వులు మేరకు ఏఎస్ఐ జెర్రిపోతుల గోవిందరావు కేసు నమోదు చేశారు. తుని ఏరియా అసువత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఏఎస్ఐ గోవిందరావు తెలిపారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో సోమవారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.రఘు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ గ్రామాలలో ఆయుర్వేద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది వృద్ధులకు మహిళలకు మేలు జరుగు తుందని చెప్పారు. పలు రకాల రోగాలకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిద్ధాబత్తుల కృష్ణ,కె. వెంకటరమణ, డీలర్ హరిబాబు, తోట అప్పారావు, యోగా టీచర్స్ రాంబాబు, డి ఎన్ వీ సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విజయరాగస్వామి ఉత్సవాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

ఐదవ రోజు ఘనంగా పుష్కర పట్టాభిషేక కుంభమేళా -స్వామివారికి పసుపు కుంకుమ సారే సమర్పించిన భక్తులు

గాజువాక, మే 11,ప్రభాతవార్త

శ్రీ విజయరాఘవ స్వామి పుష్కర పట్టాభిషేక కుంభమేళ మహోత్సవాలు ఐదవ రోజు కన్నుల పండువగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా సోమ వారం తుంగలాం గోవిం దమ్మ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు ఊరేగింపుగా తరలివచ్చి స్వామివారికి పసుపు, కుంకుమ సారేను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. వైభవంగా తిరుమంజన సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి 'స్వప్న తిరుమంజన సేవ'ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో హోమ కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామాభివృద్ధి యువజన సేవా సంఘం సభ్యులు, మహిళలు, గోవిందమ్మ భోజన సేవా సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ జై శ్రీరామ నామస్మరణతో మారుమోగాయి.

వివాహిత ఆత్మహత్య

గోపాలపట్నం, మే 11, ప్రభాతవార్త

స్థానిక సదరశీ అప్పలనాయుడు మార్గం సమీపంలో నివసిస్తున్న ఒక వివాహిత సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివాసముంటున్న గంగవరపు కనకమహాలక్ష్మి(40), శేషగిరిరావు దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. నగరంలో చిన్నపాటి సాఫ్ట్వేర్ సంస్థలు నడుపుతున్న వీరు కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులకు గురైనట్టుగా పోలీసులు తెలుపుతున్నారు. దీంతో మనస్తాపం చెందిన కనకమహాలక్ష్మి ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్ రూమ్ లోని ఫ్యాన్ హుక్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము కేజీహెచ్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కాగా ఈ వ్యవహారంలో మృతురాలు రాసినట్టుగా చెబుతున్న సూసైడ్ నోట్లో వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త శ్రమపడి సంపాదించిన సంపాదనంతా గుడ్డిగా నమ్మి తన సోదరుడు రాజేష్ కి అప్పగించినట్లు, ఆనక రాజేష్ మొండి చేయి చూపడంతో పాటు, నచ్చినది చేసుకోమని నిర్లక్ష్యంతో సమాధానం ఇస్తున్నాడని పేర్కొన్నట్టు తెలుస్తుంది. తన వల్లే తాను, తన భర్త సంపాదించినదంతా కోల్పోయామని, పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టామనీ బాధపడుతూ తనను క్షమించాల్సిందిగా భర్త గిరిని ప్రాధేయపడుతూ సూసైడ్ నోట్లో పొందుపరిచినట్టు సమాచారం. ఈ కోణంలో దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SAMJI NARAYAN PATEL** S/O NARAYAN PATEL, previously called SAMJI NARYAN PATEL R/O 58-22-34/3D, SUSARLA COLONY, BUTCHIRAJUPALEM, GOPALAPATNAM, VISAKHAPATNAM, now changed my name from SAMJI NARYAN PATEL to SAMJI NARAYAN PATEL. Hence forth I will be called as **SAMJI NARAYAN PATEL** for all purposes.

(Ro.No.5640)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-1 #9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. శ్రీ సంపత్ సాయి ఎంటర్‌ప్రైజెస్, హెచ్.నెం. 13 20 6, చందక వీధి, మహారాణిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ చందక రామ్ మోహన్, తండ్రి: అప్పారావు, డి.నెం. 13 20 6, చందక వీధి, మహారాణిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం మొయిన్ దాబాగార్డెన్స్ బ్రాంచ్ నుండి శ్రీ సంపత్ సాయి ఎంటర్‌ప్రైజెస్ మరియు శ్రీ చందక రామ్ మోహన్, తండ్రి: అప్పారావు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు (అదనపు ఛార్జీలతో కలిపి)
MSME-OC/OCC అకౌంట్ నెం. 0620256005520	తేదీ 06.02.2019 నాటికి రూ. 19,00,000/-	రూ. 19,16,166/-	10.25%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 18.03.2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.19,16,166.00 (అక్షరాల పంతొమ్మిది లక్షల పదహారు వేల నూట అరవై ఆరు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

అసెట్ ఐడి: 200074640745: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మహారాణిపేట వార్డు, బ్లాక్ నెం.1, టి.ఎస్.నెం. 79, (జివియంసి టౌన్ సర్వే లేదా ఎండోర్స్‌మెంట్ ప్రకారం సి.ఎ నెం. 2821/000675/19/సిసిఫ్, తేది. 25-01-2019) పాత టి.ఎస్.నెం. 104, చందక వీధి, వద్ద 84 చ॥గ॥లు లేదా 70.234 చ॥మీ॥ల స్థలంతో అందులోని 756 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 756 చ॥అ॥ల మొదటి అంతస్తుతో డోర్ నెం. 13-20-6 కలిగిన ఆర్.సి.సి. ఇల్లు కలదు. **హద్దులు: తూర్పు:** సి.సి లేన్, **దక్షిణం:** సి.సి రోడ్డు, **పడమర:** డి.నెం. 13-19-5/1, **ఉత్తరం:** డి.నెం.13-19-5. **కొలతలు: తూర్పు నుండి పడమరకు:** 28.00 అ॥లు లేదా 8.53 మీటర్లు, **ఉత్తరం నుండి దక్షిణానికి:** 27.00 అ॥లు లేదా 8.23 మీటర్లు.

టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ చందక రామ్ మోహన్.

తేది: 06-05-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-1 #9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. శ్రీమతి యరమాసు అరుణ, భర్త: వై రవిబాబు, డి.నెం. 7/254/10, TF 402, శ్రీ లలిత ఎన్‌క్లేవ్, సిద్దార్థ నగర్, బక్కనపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. యరమాసు రవిబాబు, తండ్రి: వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం. 402, శ్రీ లలిత ఎన్‌క్లేవ్, సిద్దార్థ నగర్ లేఅవుట్, పియం పాలెం.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం మధురవాడ-II బ్రాంచ్ నుండి శ్రీమతి యరమాసు అరుణ, భర్త: వై రవిబాబు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు (అదనపు ఛార్జీలతో కలిపి)
OSL SYNDNIVAS అకౌంట్ నెం. 35887740000075	తేదీ 28.02.2014 న రూ. 17,00,000/-	రూ. 15,21,286.25/-	9.1%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 01.05.2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.15,21,286.25/- (అక్షరాల పదిహేను లక్షల ఇరవై ఒక్క వేయి రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

అసెట్ ఐడి: 400007034927: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం రూరల్ మండలం, బక్కన్నపాలెం గ్రామం, సర్వే నెం.26/3P, 26/9P & 26/10P, సిద్దార్థ నగర్ లేఅవుట్ లో ప్లాట్ నెంలు 254 & 255 నందు మొత్తం విస్తీర్ణం 622 చ॥గ॥ లేదా 520.07 చ॥మీ॥లో (i.e 311 చ॥గ॥+ 311 చ॥గ॥) అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 36 చ॥గ॥ లేదా 30.10 చ॥మీ॥ స్థలంతో **"శ్రీ లలితా ఎన్‌క్లేవ్"** మూడువ అంతస్తులో ప్లింత్ ఏరియా 965 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీ కలుపుకొని) కలిగిన స్లాబ్ లెవెల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 402 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 98 చ॥అ॥ కార్ పార్కింగ్‌తో కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 256, **దక్షిణం:** ప్లాట్ నెం. 239 & 240, **పడమర:** ప్లాట్ నెం. 253, **ఉత్తరం:** 30 అ॥ల రోడ్డు. **మూడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 402 హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 401, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం.

టైటిల్ హోల్డర్: యరమాసు అరుణ.

తేది: 07-05-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పల్లా నాయకత్వంలో పార్టీ మరింత బలపడింది..

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త

పల్లా నాయకత్వంలో పార్టీ మరింత బలపడిందని 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జి విల్లూరి తిరుమల దేవి దంపతులు ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ఒక రోజు ముందుగానే (సోమవారం) విల్లూరి దంపతులు విశాఖపట్నం సీతంపేట, రాజేంద్రనగర్‌లో పల్లా స్వగృహంలో పల్లా శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి రాధాకృష్ణుల జ్ఞాపిక బహూకరించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరాడంబరంగా అందరితో కలిసి మెలిసి నడిచే నాయకుడు పల్లా శ్రీనివాసరావు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలుగుదేశం సీనియర్ నాయకుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కోరారు. విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ వరుసగా రెండోసారి రాష్ట్ర అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టిన పల్లా నాయకత్వంలో పార్టీ మరింత బలపడిందన్నారు. తమకు ఎంతో ఆప్తుడైన పల్లా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఘనంగా వెలగపూడి ప్రతాపరుద్ర జన్మదిన వేడుకలు

ఎంవిపి, మే 11 ప్రభాతవార్త

టి.ఎన్.ఎస్.ఎఫ్ యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర జన్మదిన వేడుకలు పెదవాల్తేరులోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంటరీ పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు నిత్యావసర సరుకులు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా కో-ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అండదండలతో, ప్రతాపరుద్ర యువతను ఏకం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణ బాబు శాసనసభ్యులు, విశాఖ తూర్పు నియోజకవర్గం. చోడె వెంకట పట్టాభిరామ్- విశాఖ జిల్లా టి.డి.పి. పార్లమెంటరీ అధ్యక్షులు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ బైరెడ్డి రాజ్యలక్ష్మి తెలుగు మహిళా నాయకురాలు కంబాపు శివారెడ్డి అధ్యక్షులు, 20వ వార్డు తెలుగుదేశం పార్టీ మద్ది శ్రీనివాస రెడ్డి చైర్మన్, శ్రీ కనకమహాలక్ష్మి పోలమాంబ దేవస్థానం తెలుగు యువత నాయకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రేసపువానిపాలెంలో విషాద ఘటన

7వ పేజీ తరువాయి ..

రంగంలో దిగిన పోలీసులు విచారణ చేపట్టి సోమేశ్వర రావు పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడవ పట్టణం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే భాజపా ధ్యేయం

గాజువాక,మే 11,ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి సమస్యలను పరిష్కరించడమే 'జనతా వారధి' లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ సూచనల మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 22మా భూ సమస్యలపై బాధితుల నుంచి వినతులు స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌ను కోరారు. వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తయ్యాకే జివిఎంసి వార్డులను 150కి పెంచాలని విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరణంరెడ్డి నరసింగరావు, రవిరాజు పాల్గొన్నారు.

ఆరిలోవలో నారా లోకేష్ ఏపీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం : ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, మే11, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డు పినాకిల్ గ్రౌండ్లో నారా లోకేష్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, యువ నాయకుడు వెలగపూడి ప్రతాపరుద్ర చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. యువ నాయకుడు ప్రతాపరుద్ర పుట్టినరోజు సందర్భంగా స్థానిక టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మొదటగా యువ నాయకుడు ప్రతాపరుద్ర కు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వెలగపూడి బ్యాటింగ్ చేయగా, ప్రతాపరుద్ర కీపింగ్ చేసి మ్యాచ్ ను ప్రారంభించారు. యువత చెడుదారులు పట్టకుండా క్రీడల వైపు తమ దృష్టిని సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కెల్లా సత్యనారాయణ, వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి, పారిపల్లి రామారావు తదితరులు పాల్గొనగా, పట్టా నూకరాజు, హరి కిరణ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తున్నారు.

98 వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కార్యక్రమం

సింహాచలం, మే 12, ప్రభాతవార్త

98 వార్డ్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ భాగంగా ఎస్ వి ఎల్ ఎన్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పొడి చెత్త, తడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం పై జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు ర్యాలీగా వచ్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఇండోర్ దేశంలో మొట్టమొదటి స్థానంలో ఉందని విశాఖ నగరం మూడవ స్థానంలో ఉందని అన్నారు. ఇండోర్ కంటే విశాఖపట్నం ముందు ఉండాలని సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. 98వ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, ఎస్‌విఎల్‌ఎన్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు మురళి, ఫౌండర్ నారాయణ, రామకృష్ణ, చలం సింహాచలం మాస్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ ఆరుగురు అరెస్టు

ఆరిలోవ, మే 11, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ఆరుగురు నిందితులను సీఐ హెచ్. మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. శాంతి భద్రతల ఎస్ఐ వై .కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విమ్స్ హాస్పిటల్ వెనుక ఉన్న తోటలో సుమారు 6.30 కేజీల గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకొని నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి దగ్గర ఉన్న గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. వీరిలో బిఎన్ఆర్ నగర్‌కు చెందిన బోను శ్రీనివాస్, దుర్గా బజారుకు చెందిన కొల్లేటి ప్రశాంత్, కింతాడ జాన్ వెస్లీ, రవీంద్రనగర్ కు చెందిన పిల్ల సత్య యశ్వంత్, ఎద్దు సుశాంత్, పెదగదిలి కు చెందిన బొబ్బిలి వినోద్ కుమార్ ను పట్టుకుని ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని అరెస్టు చేసి సోమవారం రిమాండ్కు తరలించారు. పై ఆరుగురు ముద్దాయిల్లో బోని శ్రీనివాస్ పై 3 కేసులు, కొల్లేటి ప్రశాంతపై 3 కేసులు, పిల్ల సత్య యశ్వంత్ పై ఒక కేసు, ఎద్దు సుశాంత్ పై 9 కేసులు, బొబ్బిలి వినోద్ కుమార్ పై 2 కేసులు ఉన్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

సంత్ నిరంకారి మండల్ "చలివేంద్రం" ప్రారంభం

విశాఖపట్నం, మే 11,ప్రభాతావార్త

సంత్ నిరంకారి మండల్, కుంచమాంబ కాలనీలో విశాఖ యూనిట్ సంచాలకులు మిర్పురి ప్రేమ్ రాంచంద్ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ రాజన రామ రావు విచ్చేసారు, వారికి పూల గుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమం గణేష్ టైలర్ షాపు ప్రోత్సాహంతో అట్టహాసంగా జరిగింది. సంత్ నిరంకారి మిషన్ దేశవ్యాప్తంగా కొన్ని వేల కేంద్రాలలో. ఇది ఒకటి. "మానవ సేవయే మాధవ సేవ" అను నినాదంతో సంత్ నిరంకారి మండల్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో పి.వి.రావు ,రవి, మణి ,సేవాదళ్ సభ్యులు, తదితరులు పాల్గున్నారు.

అల్పపీడనంతో పలుచోట్ల వర్షాలు

విశాఖపట్నం, మే 11 ప్రభాతవార్త



నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న శ్రీలంక వద్ద అల్పపీడనం ద్రోని కొనసాగుతుంది. రాగల 48 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలు ఉన్నాయని విశాఖ వాతావరణం కేంద్రం తెలియజేసింది. సోమవారం కోస్తా జిల్లాల్లో గంటకు 40 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు.

అర్జీదారుల నుంచి వచ్చిన అర్జీలు కాలపరిమితిలోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్..

అనకాపల్లి మే 11, (ప్రభాతవార్త)

పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.ఆర్వో వై సత్యనారాయణరావు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అధి కారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయిలలో నిర్వహించే (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి, ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి వారి శాఖ

లకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి 123 విజ్ఞప్తులు స్వీకరించారు. రెవిన్యూ క్లినిక్ లో 145 మొత్తం 268 విజ్ఞప్తులు అందాయి. కార్యక్రమంలో ఐసి డి ఎస్ పి డి సూర్య లక్ష్మి, పి డి డి ఆర్డీ డి, శచీదేవి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సి పి ఓ జి. రామారావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

14న రామచంద్రమ్మ పుట్టుక (మెరుపులు) మహోత్సవం..

ఎలమంచిలి, మే 11, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ రామచంద్రమ్మ పుట్టుక మహోత్సవం (మెరుపులు) ఈ నెల 14వ తారీకు అనగా గురువారం నిర్వహించుటకు మహోత్సవ ఆలయ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన రామచంద్రమ్మ అమ్మవారి దేవస్థానం గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రత్యేకంగా వెలుగొందుతుంది. తరతరాలుగా గ్రామ ప్రజలు ఈ అమ్మవారిని గ్రామ ఆరోగ్యంగా భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ పెద్దలు తెలిపిన వివరాలు ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలు ఒకసారి అమ్మవారు ప్రత్యక్షమై పవిత్ర దినాన అర్ధరాత్రి సమయంలో ఆలయ సన్నిధిలో దివ్యకాంతి దర్శనం ఇస్తారని విశ్వాసం. ఈ దివ్య సంఘటనను గ్రామస్తులు అమ్మవారి కరుణాకటాక్షంగా భావించి భక్తి భావంతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా రామచంద్రమ్మ అమ్మవారి మెరుపులు మహోత్సవం ఆలయ వస్తా కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహోత్సవం ప్రత్యేక పూజలు, గ్రామోత్సవ కార్యక్రమాలు, సాంప్రదాయ సేవలు, భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రతి రెండు సంవత్స రాలకు జరిగే ఈ మహోత్సవానికి సమీప గ్రామాలే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. పుట్టుక మహోత్సవం రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

(ఎస్ రాయవరం, మే 11, ప్రభాతవార్త)

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన, లబ్దిదారులకు సి యం రిలీఫ్ ఫండ్ చెక్కు లను టీడీపీ మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం పంపిణీ చేశారు. సోమవారం ఉదయం వెంకటాపురం గ్రామ టిడిపి కార్యాలయం వద్ద గ్రామానికి చెందిన పప్పల అవతారంకు 41,789,సిదిరెడ్డి రామచిరంజీవి కి 43,870, రూపాయలు చెక్కులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాష్ట్ర హోమ్ మంత్రి అనితమ్మ, చొరవతో నిరుపేదలైన వారికి సి యం రిలీఫ్ ఫండ్ నిధులు అందుతున్నాయన్నారు. గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యులను లక్షాధికారులను చేసే దిశగా జల్లూరి సుధారాణి గ్రూపునకు లక్ష రూపాయలు చెక్కును అందజేశారు . దీనిలో యాభై వేలు సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరిశా త్రిమూర్తులు ముప్పిన శ్రీను, నీలికుండి శ్రీరాములు, మరిషా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డురోడ్డు ఆర్డీవో ఆఫీసు పిజిఆర్ఎస్కు ఐదు దరఖాస్తులు

(ఎస్ రాయవరం, మే 11, ప్రభాతవార్త)

మండలంలో తిమ్మాపురం లో అడ్డురోడ్డు జంక్షన్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవిన్యూ క్లినిక్ లో 5 దరఖాస్తులు రావడం జరిగింది.నక్కపల్లి 3, ఎలమంచిలి1,అచ్చుతాపురం1,భూ సమస్యలుపై ఐదు దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిపై ఆర్డిఓ కార్యాలయం ఏవో నాగరాజు దరఖాస్తులు స్వీకరించారు.

భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి మే 11 :(ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్కు భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామ పారిశుద్ధం , భవిష్యత్ నీటి భద్రతపై సోమవారం కలెక్టరేట్లో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యా ప్తంగా రీచార్జ్ పిట్స్, సోక్ పిట్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలో భూగర్భ జలాల రీచార్జ్ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జనతా వారధి కన్వీనర్ గొర్లె రామునాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటికి రీచార్జ్ పిట్, సోక్ పిట్ ఏర్పాటు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం భాషా, కసింకోట మండల అధ్యక్షులు అప్పికొండ అప్పారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్.ఇ.సి.ఎస్ వినియోగదరుల కోటా అడ్మిషన్లకు దరఖాస్తుల విక్రయం

కసింకోట, మే 11, ప్రభాతవార్త



కశింకోట రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్లో వినియోగదరుల పిల్లల కొరకు కేటాయించిన అడ్మిషన్ల కొరకు ఈ నెల 13వ తేదీ అనగా బుధవారం నుంచి దరఖాస్థుల విక్రయం ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఉమా శంకర్ తెలియచేసారు. పదవ తరగతి పూర్తి అయ్యి, పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్షలో ర్యాంక్ వచ్చిన అనకాపల్లి, కశింకోట, మునగపాక, సబ్బవరం, పరవాడ మండలాలకు మరియు ఆగణంపూడికి చెందిన వినియోగదరుల పిల్లలు కళాశాలకు నేరుగా వచ్చి దరఖాస్థు పొందవచ్చు అని తెలియచేసారు. రేషన్ కార్డు కలిగి, రూ. లక్ష లోపు వార్షిక ఆదాయం కలిగిన వీది మరియు బిసివారికి, రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీవారికి రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా ఫీజు రీయింబుర్స్ మెంట్ పథకం వర్తిస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కె శివ, విభాగాధిపతులు గణేష్, రమణ కుమార్లు, ఆఫీస్ సూపరింటెండెంట్ కె.శివరాంలు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం - నిందితుడు రిమాండ్

గొలుగొండ మే 11 ప్రభాతవార్త

నాటు సారాతో పట్టుబడిన వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ పి రామారావు తెలిపారు. పోలీసుల అందించిన వివరాలు జోగంపేట గ్రామం సమీపంలోని చిట్టింపాడు జంక్షన్ వద్ద నిర్వహించిన తనిఖీలలో ఛీడిగుమ్మల గ్రామానికి చెందిన ఓలంపర్తి రాజు(33) నాటుసారతో పట్టు పడ్డాడని అన్నారు. పట్టుబడిన వ్యక్తి వద్ద నుంచి సుమారు 5 లీటర్ల అక్రమ నాటు సారాను స్వాధీనం వేసుకొని వ్యక్తి అదుపులోకి తీసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి ఓట్లు హాజరపరచుగా అండ్ విధించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ అప్పారావు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

- 65 ఫిర్యాదుల స్వీకరణ:జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,

అనకాపల్లి, మే 11 (ప్రభాతవార్త)

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ప్రధానంగా భూ తగాదాలు, ఆస్తి సంబంధిత వివాదాలు, కుటుంబ కలహాలు , భార్యాభర్తల మధ్య వేధింపులు. ఇతర ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన వివిధ పౌర సమస్య లఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్.బి. డీఎస్పీ జీ.ఆర్. ఆర్.మోహన్, సీఐ సేనం రమేష్, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా పిజియోధెరిపి వైద్యం అందించాలి

- కిమ్స్ ఐకాన్ మేనేజింగ్ డైరక్టర్ సతీస్ కుమార్

అనకాపల్లి, మే 11, (ప్రభాతవార్త)

స్నేహపూర్వక వాతావరణంతో ఫిజియోథెరపీ వైద్యంలో మంచి సత్పలితాలు సాదించవచ్చునని ప్రముఖ కీళ్లవైద్యనిపుణులు, విశాఖ కిమ్స్ఐ కాన్ మేనేజింగ్ డైరెక్టర్ పి సతీస్ కుమార్ అ బి (ప్రా య ం వ డ్డా ర ం . మండలంలోని కొప్పాక జాతీయ రహదారి జంక్షన్లో అపర్ణ ఫిజియోధెరిపి రీహాబిలిటేషన్ కేంద్రాన్ని డాక్టర్ సతీష్ కుమార్ లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు ప్రభావంతో పిజియోధెరపి వైద్యం విదిగా పొందా ల్సిన రోగాలు నానాటికి పెరుగుతున్నా యన్నారు. రానున్న కాలంలో పిజియో ధెరిపి వైద్యసేవలు మరింత విస్తృతంగా కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పిజియోధెరిపి వైద్యం లో డాక్టర్ అపర్ణ అత్యుత్తమ ప్రతిభను పలు సందర్బాలలో రుజువు చేసుకున్నారని డాక్టర్ సతీస్ కొనియాడారు. విశాఖ నగరానికి దీటుగా అబివృద్ధి చెందుతున్న అనకాపల్లి ప్రధాన మార్గం లో ఏర్పాటైన పిజియోధెరిపి రిహబిలిటేషన్ సెంటర్ కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆబివృద్ధి చెందగలదనే ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్ అపర్ణకు ఈ సందర్బంగా పలుసూచనలు చేశారు. డాక్టర్ అపర్ణ ఈ సందర్బంగా డాక్డర్ సతీష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. జిల్లా విశ్రాంత ఉప విద్యాశాఖాధికారి కె వి గౌరీపతి, వర్తక సంఘం గౌరవ కార్యదర్శి తమ్మన రఘుబాబు, సిటీ మెడికల్ అధినేత బీశెట్టి రామారావు, జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ద కాశి, వెలగా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

రఘురామ్ కాలనీలో రహదారి రగడ - పరస్పర పిర్యాదులు

- భూఅక్రమణలకు పాల్పడలేదని స్థల యజమాని ఆవేదన

అనకాపల్లి,మే 11:(ప్రభాతవార్త)

ప్రజలు వినియోగించే వుడా అనుమతి పొంది ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారి పై గోడ నిర్మించి రహదారిని మూసి వేయడమే కాకుండా తమ పై తప్పుడు కేసులు బనాయించడం అన్యాయమని స్థల యజమాని బుద్ద మురళి తాతారావు, ఇతర బాధితులు సోమవారం స్థానిక విలేకరులకు ఏకరువు పెట్టారు. వివరాల్లోకి వెళితే అనకాపల్లి పట్టణంలోని రఘురాం లేఔట్ లో బుద్ధ మురళి తాతారావు అనే వ్యక్తికి వుడా లేఅవుట్ రోడ్డును ఆనుకొని ఇంటి స్థలం ఉండగా ఆ స్థలానికి అడ్డుగా కాలనీవాసులు రోడ్డుపై గోడ కట్టి దారి లేకుండా చేయడంతో జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే తనకున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇతరులకు విక్రయించే ప్రయత్నం చేశాడు. ఇదే సమయంలో అనకాపల్లి గవరపాలెం ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మురళి తాతారావు చెందిన సర్వే నెంబరు 15353 లో ఉన్న ఇంటి స్థలాన్ని గవరపాలెం చెందిన విల్లూరు గణేష్ తో పాటు మరో ఇద్దరికి క్రియ పురోని రాశారు. అయితే కాలనీవాసులు రోడ్డుకు అడ్డుగా కట్టిన గోడను తొలగించడం తో కాలనీవాసులు నాపైన ఎగ్రిమెంట్ రాసుకున్న వారి పైన పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారని స్థల యజమాని మురళి తాతారావు అన్నారు. జీవీఎంసీ అధికారులు వచ్చి పరిశీలించారని రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడని తొలగించాలని లేకుంటే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారని ఆయన తెలిపారు. రహదారికి అడ్డుగా గోడ కట్టడం చట్టరీత్యా నేరమని మున్సిపల్ అధికారులు చెప్పిన మున్సిపాలిటీ అధికారులపై కాలనీవాసులు విరుచుకుపడ్డారని అన్నారు. వాస్తవానికి ఉడా లేఔట్ పూర్తయిన తర్వాత ఆ లేఔట్ లో ఉండే రోడ్లు, డ్రైనేజీ, అలాగే పార్కు వంటి స్థలాలను మున్సిపాలిటీలకు రిజిస్ట్రేషన్ చేస్తారు. ఈ రోడ్లన్నీ మున్సిపాలిటీ పరిధిలో ఉండగా చట్టాన్ని చేతులోకి తీసుకొని రహదారిపై గోడ కట్టడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మరోబాదితుడు దాడి నాని, ఆదారి చందు డిమాండ్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి పట్టణ పోలీసులకు స్థల యజమాని ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉంటే ఎటువంటి హక్కు లేని దాడి నాని, ఉల్లూరి గణేష్ ,కొణతాల బాల తదితరులు రఘరామ్ కాలనీకి చెందిన పక్కారహదారికి చెందిన గోడను తొలగించారని ఆరోపిస్తూ పిర్యాదు చేశారు. ఆక్రమణ దారులపై రఘురామకాలనీ సంక్షేమ సంఘం అద్యక్షులు కె పరమేశ్వరరావు ఇతర సభ్యులు పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు.

అచ్చుతాపురంలో టీడీపీ మండల సమావేశం

మహానాడును విజయవంతం చేయాలి - ప్రగడ నాగేశ్వరరావు

(అచ్చుతాపురం మే 11 ప్రభాతవార్త)

అచ్చుతాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పీల తులసీరామ్ అధ్యక్షతన సోమవారం మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశానికి ముందు నిర్వహించిన ప్రజా దర్బార్లో స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్గ సభ్యులు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరు జిల్లాలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహానాడు పండుగ వాతావరణంలో జరగనుందని, ప్రతి కార్యకర్త పాల్గొనాలని సూచించారు. కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ను దేశంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, వాటి చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, మాజీ ఎంపీపీ వడిశిల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు నీరుకొండ నర్సింగరావు, పల్లి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ, సరగడం జగ్గ అప్పారావు, కాండ్రేగుల సూర్యనారాయణ, పొనమల్ల కొండబాబు, లాలం రాజు, పుర్రె శ్రీనివాసరావు, బాబుజి, లాలం శాంతి, కట్టుమూరి చిత్తేశ్వరరావు, పతివాడ చిన్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్వదేశి సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

- ప్రశాంతి పాలిటెక్నిక్లో జాతీయ సాంకేతిక దినోత్సవ కార్యక్రమం

(అచ్చుతాపురం మే 11 ప్రభాతవార్త)

జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా అచ్చుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్లో విద్యార్థులకు స్వదేశి సాంకేతిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ గొర్లి మహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.భారతదేశం పురాతన కాలం నుంచే సాంకేతిక రంగంలో విశిష్టమైన స్థానం సంపాదించిందని ఆయన తెలిపారు. పురాతన లోహ సంగ్రహణ శాస్త్రం నుంచి ఆధునిక సెమికండక్టర్ వ్యవస్థల వరకు, వేద గణితం నుంచి కోడింగ్ వరకు, భూగర్భ మూలకాల నుంచి లిథియం అయాన్ బ్యాటరీల రూపాంతరం వరకు భారత స్వదేశి సాంకేతికత విస్తరించిందని వివరించారు.విద్యార్థి దశ నుంచే యువత భారతీయ ఆవిష్కరణలు, సాంకేతిక మూలాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యువతకు అందిస్తున్న పలు ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రశాంతి పాలిటెక్నిక్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ సర్క్యూట్తో పూరిల్లు దగ్ధం

(ఎస్ రాయవరం, మే 11, ప్రభాతవార్త)

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో యాతపేటలో ,విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఒక పూరిల్లు దగ్ధం అయ్యింది. సోమ వారం ఉదయం గ్రామంలోని యాతపేటలో కక్కల వెంకటలక్ష్మి భర్త సత్యనారాయణకు చెందిన పూరిల్లు లో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఒక్కసారిగా మంటలు రావడంతో స్థానికులు మంటలను అదుపు చేశారు. అయినప్పటికీ అప్పటికే ఒక గ్యాస్ సిలిండర్ పేలి పురిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని సుమారు రెండు లక్షల నగదు, పుస్తెలతాడు,చైను తో పాటు బట్టలు తిండి వస్తువులు పూర్తిగా దగ్ధం అవడంతో ఇంటి యజమాని కన్నీరు మున్నీరయ్యారు. సంఘటన స్థలానికి రీ సర్వే డిటి సూరి బాబు, వీఆర్వో రాము వచ్చి, పరిశీలించి వివరాల నమోదు చేసుకున్నారు.

రేపు వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక

అరకులోయ, మే 11, ప్రభాతవార్త

అరకలోయ పెట్రోల్ బంకు ఎదురుగా వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో రేపు మంగళవారం నాడు వైభవంగా స్వామివారి జయంతి వేడుకను జరిపేందుకు ఆలయ కమిటీ నాయకులు కావు గంటి కృష్ణారావు, కలియ సాహూ ఏర్పాట్లు చేశారు. స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దేవాలయంకు వచ్చే భక్తుల గోత్రనామాలతో నిత్య పూజలు జరగనున్నాయి. అలాగే ఉదయం 9 గంటలకు స్వామివారికి హోమం కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు లక్ష నామ సింధూర పూజ, 1000 తమలపాకుల పూజ ఘనంగా జరిపేందుకు ఏర్పాటు చేశారు. కాగా ఆలయ అర్చకులు ఎం.వి సత్యనారాయణ శర్మ మంత్రార్చనల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు జరగనున్నాయి. శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది.

నేడు పాడేరు శ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి -ప్రత్యేక పూజలు -భారీ అన్న సంతర్పణ -పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు,మే12,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మంజు ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు పేర్కొన్నారు. పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జన్మదిన వేడుకలు ప్రతి ఏడాది మే 12న నిర్వహిస్తున్నామని, అమ్మవారి జన్మదినం వేడుకలు మంగళవారం ఉదయం నుంచే భారీ ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. అమ్మవారి జన్మదినం, ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి విగ్రహానికి, ఆలయానికి ఆకర్షనీయంగా రంగులు వేయించామని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ లైటింగ్ లతో అలంకరించడం జరిగిందన్నారు. అమ్మవారి జన్మదినం సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జరగనున్నాయన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం నుంచి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహం పల్లకిలో ఉంచి ఆలయం నుంచి పట్టణ పురవీధుల్లో పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారు ఉత్సవ విగ్రహం ఊరేగింపులో 15 రకాల నేల వేషాలు, శక్తి వేషాలు, డప్పు వాయిద్యాలతో పాటు అలాగే పెద్ద ఎత్తున మందు గుండు సామాగ్రి కాల్చుతూ అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు నిర్వహించనున్నామని ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రాజు తెలిపారు. అలాగే అమ్మవారి జన్మ దినోత్సవం సందర్భంగా పాడిరు అంబేద్కర్ జంక్షన్ వద్ద డాన్స్ బేబీ డాన్స్ అనే సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ విశ్వేశ్వర రాజు తెలిపారు. అమ్మవారి జన్మ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఉద్యోగులు, వ్యాపారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి జన్మ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు పోటుబాబు నాయుడు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం

పాడేరు,మే11,ప్రభాతవార్త

పాడేరు గిరి కైలాస క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమా స్వామి వారి, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల కొరకు ఆధ్యాత్మిక సేవా బృందం ఆధ్వర్యంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా భక్తులకు ప్రసాదము మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని భక్తులు సహకారంతో కొనసాగింపు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కీముడు ప్రభాకరరావు కాత్యాయని కొమ్మజి వెంకటరమణ, గురుస్వామి, వెయ్యకుల సత్యనారాయణ, జ్యోతి, సత్యవతి,సప్ప కొండలరావు, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి ఆర్టిఐ యాక్ట్ పట్ల అవగాహన సదస్సు

పాడేరు,మే11, ప్రభాతవార్త

పాడేరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పి.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సిబ్బందికి ఆర్టి.ఐ యాక్ట్ పట్ల అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటు చేసారు. ప్రభుత్వ సంస్థల నుండి తమకు అవసరమైన ఇన్ఫర్మేషన్ ను పొందేందుకు పాటించవలసినటువంటి విధి విధానాలు సిబ్బందికి డిపో మేనేజర్ శ్రీనివాసరావు వివరించారు. దరఖాస్తు చేసిన 40రోజుల్లోగా సంబంధిత ప్రభుత్వం డిపార్మెంట్ సమాధానం ఇవ్వవలసి ఉంటుందన్నారు. ప్రతి డిపార్మెంట్లో ఒక పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఉంటారని వారికి అడ్రస్ చేసి దరఖాస్తు చేయాలని దీని వలన ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ట్రాన్స్పరెన్సి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

అరకులోయలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

అరకు రూరల్, మే 11, ప్రభాతవార్త

అరకులోయలో సోమవారం జనసేన పార్టీ కార్యాలయం ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి చెట్టి చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది స్థానిక గ్రీన్ వ్యాలీ రిసార్ట్స్ వద్ద జనసేన పార్టీ కార్యాలయం కార్యకర్తల అభిమానుల హర్ష ధ్వనుల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ. అరకులోయ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ బలోపేతంకు నిరంతరం కృషి చేస్తానని ప్రతి ఇంటిపైన జనసేన పార్టీ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పార్టీ కార్యాలయ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు జటిలమైన సమస్యల పరిష్కారంకు పార్టీ అధినాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అరకులోయ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మధుసూదన్, నాయకులు మురళి, కోటి పడాల్, దినేశ్వరరావు, క్రియాశీల నాయకులు సమర్ధి రఘునాథ్, అరకు ఐటి ఇంచార్జ్ సమర్ధి నరేష్, కోర్ కమిటీ సభ్యులు అప్పు, పైడి రాజు, ఆనంద్, చిన్న, శ్రీనివాస్, యువ నాయకులు అభిషేక్, రమేష్, మోహన్ దాస్, పార్టీ వీర మహిళ నాయకురాలు దామర సింగ్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో రెండవ రోజు కుండపోత వర్షం..రహదారులు జలమయం

పాడేరు,మే11,ప్రభాతవార్త



అల్లూరిసీతారామ రాజు జిల్లా కేంద్రం పాడేరులో సోమవారం సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీ వర్షం కారణంగా రహదారులన్నీ జలమయం అయ్యాయి. డ్రైనేజీలు వర్షపు నీటితో పొంగి ప్రవహించాయి. మధ్యాహ్నం అంతా ఎండతో ఇబ్బందులు పడిన ప్రజలు ఈ కుండపోత వర్షంతో వాతావరణం చల్లబడటంతో సేదతీరారు.సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైన అయిన ఈ భారీ వర్షం సుమారు గంటన్నర వరకు కురుస్తూనే ఉంది.

మానవత్వం పరిమళించిన వేళ..!

అగ్ని బాధిత కుటుంబానికి జడ్పిటిసి, సర్పంచ్ సాయం



కొయ్యూరు మే 11 ప్రభాతవార్త

మానవత్వం పరిమళించిన వేళ.. దాతలు ఒక్కొక్కరుగా ముందుకు వచ్చి అగ్ని బాధిత కుటుంబానికి సాయం చేయడం అభినందనీయం. ఇటీవల మండలంలోని పంప గ్రామానికి చెందిన లోచల సింహాచలం కుటుంబానికి చెందిన తాటాకిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే. దీనితో కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలిన బాధిత కుటుంబీకులను ఇప్పటికే పలువురు దాతలు తమ వంతుగా ఆదుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య తనవంతుగా రూ. 2వేలు ఆర్థిక సాయం అందించి, 25 కిలోల బియ్యం కూడా ఇవ్వగా, మంప తాజా మాజీ సర్పంచ్ ఇంగువ త్రినాథ్ మూర్తి పడాల్ తనవంతుగా రూ. 3వేలు ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పోతురాజు రామలక్ష్మణ్ (గాంధీ), గాం అప్పలకొండ, ఇంగువ సన్యాసిపడాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ సెంటర్‌గా అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు

అరకు రూరల్, మే 11, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆంధ్ర యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ యూజీ, పీజీ పరీక్ష కేంద్రంగా ఆంధ్ర యూనివర్సిటీ నుండి అనుమతులు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎగ్జామినేషన్ సెంటర్ కోడ్ 167 ను ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు కేటాయించిన్నట్లు చెప్పారు. విద్యాసంవత్సరం 2026 -2027 నుండి యుజి థియరీ పరీక్షలు బిఏ, బి కామ్, బిఎస్సి థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలు, పిజి థియరీ పరీక్షలను మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంగా నిర్వహించుకొనుటకు అనుమతులు మంజూరయ్యాయని, దీనికి సహకరించిన ఆంధ్ర యూని వర్సిటీ వైస్ ఛాన్సర్, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి అప్పలనాయుడుకి, ఆంధ్ర యూనివర్సిటీ అధికారులకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అరకులోయ ప్రాంతంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ రావడంతో మరింతమంది గిరిజన యువతి యువకులు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యాభివృద్ధిని కొనసాగించవచ్చని, అల్లూరి సీతారామరాజు జిల్లా యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ చలపతిరావు కోరారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ మంజూరు చేసిన అధికారులకు కళాశాల సిబ్బంది కె శశికుమార్, డాక్టర్ బలరాం, ప్రసాద్, సుభాన్, బాలరాజు, ధర్మారావు, డాక్టర్ స్వర్ణలత, నాగేశ్వరరావు, డాక్టర్ మురళీకృష్ణ, అఖిల్, శోభన్, ప్రణీత, అన్నపూర్ణ, లాలి కుమారి, సంధ్య, శ్రావణి, సరస్వతి, విద్యా రాణి, అజయ్, పాల్, ప్రసాద్ కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది గోపాలకృష్ణ, చంటిబాబు, సుందర్రావు, రాయల్ రీచా, సంగీతసీమోన్ తదితరులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

భారత్ గ్యాస్ కొరతతో గిరిజనులు ఇబ్బందులు

గోడౌన్ ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ రామన్న డిమాండ్

అరకు రూరల్, మే 11, ప్రభాతవార్త

పశ్చిమ ఆసియా లలో జరిగిన యుద్ధ ప్రభావంతో ఏర్పడిన గ్యాస్ కొరత అల్లూరి జిల్లాలో కొనసాగుతూనే ఉంది ముఖ్యంగా అరకులోయ మండలంలో భారత్ గ్యాస్ కొరత తీవ్రంగా ఉంది. గ్యాస్ ఏజెన్సీ లబ్ధిదారులు సిలిండర్ల కొరకు నిరంతరం నిరీక్షణ చేస్తూనే ఉన్నారు. అరకు లోయలో భారత్, ఇండన్, హెచ్ పి గ్యాస్ సిలిండర్ల సరఫరా అవుతుండగా వీటిలో భారత్ గ్యాస్ సిలిండర్లు మైదాన ప్రాంతం నుండి సరఫరా అవుతున్నాయి. శృంగవరపుకోట, వి మాడుగుల, గ్యాస్ ఏజెన్సీల నుండి అరకులోయకు గ్యాస్ సరఫరా చేస్తుండగా ఇటీవల కాలంలో ఆ రెండు గ్యాస్ ఏజెన్సీలు కావాలని కృత్రిమ కొరతను ఏర్పరచినట్లు అరకులోయ మండల వైస్ ఎంపీపీ కిలో రామన్న ఆరోపించారు. భారత్ గ్యాస్ ఏజెన్సీకి చెందిన వాహనాలు ఎప్పుడు వస్తాయో తెలియక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అరకులోయ టౌన్షిప్ కే భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎప్పుడు వస్తుందో తెలియన పరిస్థితులు ఉందని అటువంటిది గిరిజన గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. గిరిజన గ్రామాలకు భారత్ గ్యాస్ ఏజెన్సీల వాహనాలు రావడం లేదని దీనివలన గిరిజనులు కట్టెలను ఆశ్రయించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. అయితే వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే అధికారులు మాత్రం ఏజెన్సీలు గ్యాస్ కొరత లేదని ప్రకటనలు చేయడం విచారకరమన్నారు. గ్యాస్ నిలవలు ఉన్నాయా లేవా అన్నదానిపై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రకటనలు గుప్పించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ కొరతను భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారని బ్లాక్ మార్కెట్లో సిలిండర్లు తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు సామాన్యుల లబ్ధిదారులకు గ్యాస్ బండ దొరకడం కష్టమవుతుంటే పెద్ద పెద్ద హోటల్స్ మాత్రం నిరంతరం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లపై వ్యాపారాలను మూడు పువ్వులు ఆరుకాయల్లా జరుపుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా అరకులోయ మండలం కి భారత్ గ్యాస్ ఏజెన్సీ ల నుండి సిలిండర్లు నిరంతరం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా శాశ్వత పరిష్కారానికి అరకులోయలో భారత్ గ్యాస్ ఏజెన్సీ గోడౌనులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నూరుశాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

కొయ్యూరు, మే 11, ప్రభాతవార్త

మండలంలోని రావణాపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు నూరు శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను వాల్యూ చైన్ క్లస్టర్ క్రింద పంపిణీ చేశారు, మండలానికి సమ్మర్ 2026 క్రింద 100 ఎకరాలకు విత్తనాలు వచ్చాయని వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ తెలిపారు. ఈ విత్తనాలను మండలంలోని రేవళ్ళు, రావణాపల్లి, నడింపాలెం, కొండగోకిరి, శరభన్నపాలెం, కొమ్మిక, ఎం.మాకవరం, అడాకుల పంచాయతీలలో గతంలో ఎంపిక చేసిన రైతులకు ఇవ్వటం జరుగుతుందని వివరించారు. పారదర్శకత కోసం రైతుల వేలిముద్రతో, విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సత్తిబాబు, మాధవి, గ్రామ సహాయ వ్యవసాయ అధికారి లోవలక్ష్మీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎలుగు బాధితుడుకి 2 లక్షల చెక్కు అందజేత

అరకు రూరల్, మే 11: ప్రభాతవార్త

అరకులోయ మండలంలో 2005లో ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడిన గిరిజనుడికి అటవీశాఖ సోమవారం 2 లక్షల రూపాయల చెక్కును అందజేసి పరామర్శించింది. వివరాల్లోకి వెళితే అరకులోయ మండలం ఇరగాయి మారుమూల పంచాయతీలోకి వచ్చే ఉరుములు గ్రామానికి చెందిన జన్ని అప్పారావు పై 25 డిసెంబరు 7వ తేదీన ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది గాయపడిన అప్పారావును ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా డివిజనల్ ఫారెస్ట్ అధికారి కే.ఉమామహేశ్వరి తమ సిబ్బందితో ఉరుముల గ్రామానికి చేరుకొని బాధితుల్ని పరామర్శించి 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఆమె మాట్లాడుతూ పూర్తి స్థాయిలో చికిత్స పొంది త్వరగా అప్పారావు కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా గ్రామానికి అటవీశాఖ అధికారులు విచ్చేసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడమే కాకుండా 2 లక్షల చెక్కును అందజేయడం సంతోషంగా ఉందని బాధితుడు అప్పారావు అన్నారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎన్ సీతారాం, సీనియర్ అసిస్టెంట్ పండ, బీట్ అధికారిలు లోకేష్, రాజేష్, ఇరగయి ఎంపీటీసీ, గ్రామ పెద్ద పండన్న తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ నార్త్ జోన్ పీజీఆర్ఎస్‌కు 14 ఫిర్యాదులు

మాధవధార, మే 11, ప్రభాతవార్త

మాధవధార ఉడా కాలనిలో గల జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 14 వినతులు వచ్చాయి. ఈ వినతులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి సమ స్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు. వీటిలో యూసిడి-5, టౌన్ ప్లానింగ్-4, రెవిన్యూ-2, ఇంజనీరింగ్-3 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ వర్క్ ఈఈ పద్మావతి,టీపీవో ప్రవీణ్, ఏపీడీ పుణ్యవతి, ఆర్ ఓబాబూరావు, ఆఫీసు సూపరిండెంట్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ అధికారులు ఉన్నారు.

రెడ్డిపల్లి, పద్మనాభం గ్రామాలలో హనుమాన్ జయంతికి ఘనంగా ఏర్పాట్లు

పద్మనాభం,మే 11,ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న కృష్ణచంద్ర బాబాజీ మఠం, పద్మనాభం జంక్షనులలో ఈ నెల 12 వ తేదీన జరగనున్న హనుమాన్ జయంతి వేడుకల నిర్వాహణకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లు చేసారు. వేకువ జాము నుండి పదిగంటల వరకు ఆంజనేయస్వామికి అభిషేకాలు, పూజలు జరపనున్నట్లు సభ్యులు తెలిపారు. మద్యాహ్నం ఈ రెండు ఆలయాలలో బారీ అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ఇప్పటికే ఆలయాలను జై శ్రీరామ్ అనే తోరణాలతో అలంకరించారు.రెడ్డిపల్లి, శేరీఖండం గ్రామాలలో ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి శ్రీరామ్ రాసి భక్తులను పిలిచారు. ఈ హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సొల్యూషన్స్‌లో అగ్రికామిగా నిలిచిన కానన్ ఇండియా

ఆరిలోవ, మే 11, ప్రభాతవార్త

డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా నిలిచిన కానన్ ఇండియా ఇప్పుడు ఇమేజ్ ఫోర్స్ సి3150 ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. అధిక పనితీరు కలిగిన ఈ ఎ3 కలర్ మల్టీఫంక్షన్ డివైస్‌ను ప్రత్యేకంగా ఎంటర్‌ప్రైజ్‌లు, ఎస్ఎంఈలు, ప్రభుత్వ సంస్థలు, కాపీ షాప్ యజమానుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. తన డాక్యుమెంట్ డిజిటైజేషన్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ కానన్ ఇండియా ఇమేజ్‌ఫార్ములా డి ఆర్ సి 340,350 అల్ట్రా-కాంపాక్ట్ హైస్పీడ్ డాక్యుమెంట్ స్కానర్‌లను కూడా ఆవిష్కరించింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కానన్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ తోషియాకి నోమురా మాట్లాడుతూ “భారతదేశవ్యాప్తంగా ఎంటర్‌ప్రైజ్‌లు, సంస్థలు, వ్యాపారాల అవసరాలు నిరంతరం మారుతున్న నేపథ్యంలో, వాటికి అనుగుణంగా మా బిజినెస్ ఇమేజింగ్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేయడంపైనే కానన్ ఇండియా దృష్టి సారిస్తోందన్నారు. ఇమేజ్ ఫోర్స్ సి 3150 ఎ3 కలర్ ఎం ఎఫ్ డి ఆవిష్కరణ ద్వారా అధిక పనితీరు విశ్వసనీయత కలిగిన పరిష్కారాలను అందించాలన్న మా నిబద్ధతను మరొకసారి చాటుతున్నామని, ఇది వినియోగదారులు తమ ప్రింటింగ్ వాతావరణాలను మరింత విస్తరించుకునేందుకు సహాయపడుతుందని, అదేవిధంగా ఇమేజ్ ఫార్ములా డిఆర్ సి 340, సి 350 స్కానర్‌ల ఆవిష్కరణ, డాక్యుమెంట్ డిజిటైజేషన్, సమాచార వర్క్‌ఫ్లోలను వేగవంతం చేయాలన్న మా లక్ష్యాన్ని మరింత బలపరుస్తోందని తెలిపారు.

ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

పాడేరు,మే11,ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, అందుకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా సంబంధిత జిల్లా అధికారులతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి పర్యటనలో ఏర్పాట్లపై ఎక్కడా ప్రోటోకాల్ లోపాలు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారికి, సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు పై పర్యటన సాగే మార్గాలు, హెలిపేడ్ చుట్టుపక్కల బార్కెటింగ్ ఏర్పాట్లు, బస్సులు పార్కింగ్ వద్ద ఏర్పాట్లుపై పాడేరు మండల తాహసిల్దార్, పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆమె సూచించారు. అలాగే తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఆదేశిం చారు. వాహనాలు పార్కింగ్, కాన్వాయ్ పార్కింగ్, సంబంధించి ట్రాఫిక్ మళ్లింపుపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని, కాన్వాయ్‌లో వాహనాలన్నీ ఫిట్నెస్ నిబంధనలను ఉండే విధంగా ట్రాన్స్పోర్ట్, ఫైర్, అంబులెన్స్, ఇతర వాహనాలు ఫుల్ ఫిట్నెస్ తో ఉన్నట్లుగా ధ్రువీకరించిన తదుపరి కాన్వయలో ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను జేసి ఆదేశించారు. హెలీ పెడ్ నుండి లగిశపల్లి గురుపల్లి, కాడెలి, ఎస్పి ఆఫీస్ దగ్గరలో గల తుమ్మరమెట్ట వరకు రోడ్డు చుట్టూ ప్రక్కల శుభ్రంగా ఉంచాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే జనాలకు ఇబ్బంది లేకుండా మార్గం ఇరువైపులా క్లీనింగ్ తో పాటు జంగల్ క్లియరెన్స్ కూడా చేయాలని ఎంపీడీవో పంచాయతీ రాజ్ అధికారులను జేసి శ్రీ పూజ ఆదేశించారు. కార్యక్రమానికి జన సమీకరణ ఎక్కువగా ఉంటున్నందున ప్రజలకు ఇబ్బంది లేకుండా, వారు వచ్చే వాహనాల పార్కింగ్ నిర్దేశించిన స్థలలో ఉండే విధంగా చూడాలని సంబంధించి శాఖల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, డిఆర్‌డిఏ, ఫారెస్ట్, డ్వామా, ఐసిడిఎస్, మెడికల్ అండ్ హెల్త్, ఇతర శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పర్యటనను విజయ వంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పిలుపునిచ్చారు.

రామరాజు చొరవతో జోరందుకున్న టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులు

పద్మనాభం,మే 11,ప్రభాతవార్త

పద్మనాభం మండల కాంప్లెక్స్ వద్ద విజయనగరం రోడ్డులో లక్షలాది రూపాయలతో నిర్మిస్తున్న టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులు పాంద్రంగి గ్రామ నాయకుడు కె.రామరాజు చొరవతో జోరందుకున్నాయి. గత సంవత్సరం జూన్‌లో ఈ ఈ కార్యాలయ నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేసారు. అయితే ప్రస్తుతం రెండంతస్తుల శ్లాబులు పూర్తయ్యాయి.ఈనెలలో ప్రారంభం చేయడానికి రామ రాజు చొరవ తీసుకొని పనులను వేగవంతం చేసారు. ఇప్పాటికే మొదటి అంతస్తు ప్లాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. ఎన్టి ఆర్ జయంతికి ఈ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయనున్నట్లు రామరాజు చెప్పారు.

జన్మదిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు

ఆరిలోవ, మే 11, ప్రభాతవార్త

తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాపరుద్ర జన్మదినం సందర్భంగా సోమవారం ఆరిలోవలో పలు వార్డుల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదో వార్డ్ లో వార్డ్ మాజీ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో జీవీఎంసీ కార్మికులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా 11వ వార్డులో తెదేపా నాయకులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రతాపరుద్ర చేతుల మీదగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు వృద్ధులకు చీరలు, పండ్లు పంచిపట్టి వాహనదారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

విశాఖపట్నం మే 11 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఈ 2వ రోజున సన్నిధిలో గల శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారికి మంగళధ్వని వేదమంత్రములతో శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయ రీతిలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు, శేషాచార్య స్వామి వారి బృందం పంచామృత అభిషేకము, అష్టోత్తర శతకలశ స్నపనం, 108 కలశములతో అభిషేకం, అర్చన, తీర్థ గోష్టి అనంతరం భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణం తదుపరి తమలపాకులతో అర్చన, ప్రత్యేక పూజలు, విశేష హోమములు, ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు ఆలయ కమిటీ సభ్యులు, గోపాల చిరంజీవి రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్, స్థానికులు, పరిసర ప్రాంత వాసులు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

మే 12న రామ్‌నగర్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి మహోత్సవాలు



విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త

నగరంలోని రామ్‌నగర్ మెయిన్ రోడ్ (భానోజీనగర్)లో కొలువై ఉన్న శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 12వ తేదీ (మంగళవారం) హనుమజ్జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గోపాజ్యోశ్యుల సత్య జగన్నాధ శర్మ తెలియ జేశారు. లోకకల్యాణం, భక్తుల ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి నిమిత్తం ఆ రోజు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 6:00 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, మహాసంకల్పం, పుణ్యాహవాచనం నిర్వహించబడతాయి. అనంతరం స్వామివారికి పంచామృతాలు, సింధూరం, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్‌తో విశేష అభిషేకాలు విశేషాలంకరణ, తమలపాకులు, సింధూరంతో సామూహిక సహస్రనామార్చన నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు: వేద ఆశీర్వచనం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. సాయంత్రం 5:00 గంటలకు: సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, సంగీత నీరాజనం కార్యక్రమాలు జరుగుతాయి. హనుమంతుని ఆరాధన వల్ల గ్రహ దోషాలు, శని దోషాలు తొలగి కార్యసిద్ధి కలుగుతుందని, భక్తులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూజలో పాల్గొనదలిచిన భక్తులు తమ గోత్ర నామాలను ముందుగా నమోదు చేసుకోవాలని, రాలేని వారికి వారి పేరున పూజ జరిపించి ప్రసాదాలు అందజేయబడతాయని సూచించారు.

18 నుంచి శ్రీ సుదర్శన హోమ సహిత కోటి విష్ణు సహస్రనామ పారాయణం

విశాఖపట్నం మే 11 ప్రభాతవార్త

వన్ టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతా భవనంలో ఈనెల 18వ తేదీ నుండి 29వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వివిధ భక్త బృందములచే శ్రీ సుదర్శన హోమ సహిత కోటి విష్ణు సహస్రనామ పారాయణం లోకకల్యాణార్థం నిర్వహించడం జరుగుతుంది . సంబంధిత గోడపత్రికను సంస్థ కార్యాలయ ప్రాంగణంలో అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు ఆవిష్కరించారు. దైవానుగ్రహంతో ఈ ఆధ్యాత్మిక ఉత్సవం జయప్రదం కావాలని ప్రార్థించారు. 18వ తేదీ సుప్రభాతసేవ, గోపూజ, వినాయక పూజ, పుణ్యాహవచనం, యాగ సంకల్పం, కలసస్థాపన, దీక్ష స్వీకరణ, రుత్విక్ వరుణ, మండపారాధన, అభిషేకములు, విష్ణు సహస్రనామ పారాయణం ప్రారంభం జరుగును. 19వ తేదీ నుండి 29వ తేదీ వరకు ప్రతిరోజు రుద్రాభిషేకం, రుద్ర హోమం, సుదర్శన హోమం, సూర్య నమస్కారాలు, వేద పారాయణం, విశ్వరూప శ్రీకృష్ణ పరమాత్మకు అర్చన సాయంత్రం వేళల్లో ఆధ్యాత్మిక సాంస్కృతిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించబడును. ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొన దలచినవారు 17వ తేదీ లోపుగా కార్యాల యంలో కమిటీ వారిని సంప్రదించాలి. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, కార్యదర్శి ఎం,వనిజాదేవి, సంయుక్త కార్యదర్శి పి.నూకరాజు, కోశాధికారి జివిఆర్ ప్రసాద్, జి లక్ష్మీనరసింహ ఆదిత్య శర్మ పాల్గొన్నారు.

శిధిలావస్థలో విజయానందపురం సామాజిక భవనం



పద్మనాభం,మే 11, ప్రభాతవార్త

మండలంలో విజయానందపురం గ్రామంలో ఉన్న సామాజికభవనం శిధిలావస్థకు చేరుకుంది.దీంతో ఈభవనం శ్లాబు పెచ్చులు ఊడిపోయి ఇనుప ఊచలు బయటకి కనిపిస్తున్నాయి. అలాగే ఈ భవనంకి చెందిన నాలుగు స్థంబాలు శిధిలావస్థకు చేరుకున్నాయి.దీంతో ఈభవనం గ్రామ మద్యలో ఉండడం వల్ల ఎపుడు కూలిపోతుందో అని గ్రామ ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శిధిలావస్థకు చేరుకున్న సామాజిక భవనంను తొలగించి నూతన భవనంను నిర్మించాలని నాయకులు కోరుతున్నారు.

12-5Pg7exHMNWJQE.qxd OK:12-5Pg7exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1

వైభవంగా శ్రీరామ భక్త అభయ వీరాంజనేయ స్వామి నూతన శిల ఆలయ జీర్ణోద్ధారణ, పునఃప్రతిష్ట

విజయవాడ, మే 11 (ప్రభాతవార్త): విజయవాడ, పాల ఫ్యాక్టరీ ఎదురుగా శ్రీరామ భక్త అభయ వీరాంజనేయ స్వామి వారి నూతన శిల ఆలయ జీర్ణోద్ధారణ, పునప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. త్రిదండి చినజీయర్ స్వామి, దుర్గాప్రసాద్ స్వామి, బీ.ఆర్.యస్. నేత హరీష్ రావు, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. చిన జీయర్ స్వామి చేతుల మీదుగా కుంబాభిషేకం, దివ్య అనుగ్రహం నిర్వహించారు. 30 ఏళ్ళ క్రితం ఇక్కడ దుర్గాప్రసాద్ స్వామిజీ ఆధ్వర్యంలో హనుమత్ పీఠాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ శాశ్వతంగా ఉండేలా స్వామి వారి సన్నిధానాన్ని ఏర్పాటు చేసి ఆంజనేయ స్వామి విగ్రహం పునం ప్రతిష్ట చేశారు. . వైశాఖమాసం, కృష్ణపక్షంలో దశమి తిథి నాడు పూర్వ భాద్ర నక్షత్రం నాడు హనుమంతుడి ఆవిర్భావం జరిగిందని, నవమి వెళ్లి దశమి వచ్చింది. నేడు, రేపు హనుమాన్ జయంతిని రెండు రోజులు జరుపుకుంటున్నాం అని త్రిదండి చిన జీయర్ స్వామి తెలిపారు. ముప్పై యేళ్ల క్రితం ఇక్కడికి వచ్చినపుడు కాలేజీ, ఆంజనేయస్వామి ఆలయం మాత్రమే ఉండేవి, ఆనాడు స్వామి వారిని ప్రతిష్ఠించుకునే అవకాశం నాకు కల్పించారని, మళ్లీ ఆంజనేయ స్వామిని నవ జవాలతో దర్శనం చేసుకునేలా దుర్గాప్రసాద్ స్వామి అద్భుతమైన పునాదిని తయారు చేశారని తెలిపారు. నేడు ఎంతోమంది అనేక ప్రాంతాల నుంచి ప్రతి మారు మూల నుంచి ప్రతినిధులు, స్వామి సేవకులు తరలి వస్తున్నారు. హనుమత్ దీక్ష పరులుగా... మీ కుటుంబాలు, మీ గ్రామాలకు, మీ రాష్ట్రాలకు, తద్వారా దేశానికి ధర్మ రక్షణ సైన్యంగా నిలబడినందుకు మంగళ శాసనాలు అంటూ చినజీయర్ స్వామి ప్రశంసించారు. ఆంజనేయ స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు చినజీయర్ స్వామీజీ రావడం సంతోషంగా ఉందని బి.ఆర్.ఎస్. నేత, తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మా స్వగ్రామంలో చెన్నకేశవ స్వామి పునప్రతిష్టకు కూడా చిన జీయర్ స్వామి విచ్చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమాజాన్ని ప్రేమించాలి, సమానత్వాన్ని పాటించాలనే నినాదాన్ని పవిత్ర యజ్ఞంగా చినజీయర్ స్వామి ముందుకు తీసుకువెళుతున్నారు. హైదరాబాద్ లో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని నిదర్శనంగా చెప్పుకోవాలన్నారు. చినజీయర్ మనకు కనిపించే దైవం.. అందరూ అలాగే భావిస్తారు, నేడు ఆంజనేయ స్వామి విగ్రహం పునప్రతిష్ట జరగడం మంచి పరిణామం. దుర్గాప్రసాద్ స్వామి సిద్దపేటకే వచ్చి ఆంజనేయ దీక్షలు ప్రారంభిస్తుంటారు. ఇద్దరు స్వాములు లోక రక్షకులుగా నేడు ముందుకు తీసుకు వెళుతున్నారని హరీష్ రావు కొనియాడారు. సమాజంలో మార్పు కోసం, నిత్య లోక కళ్యాణం కోసం వారు కృషి చేస్తుంటారు. ఆంజనేయస్వామి క్రమశిక్షణకు మారు పేరు. విశ్వాసానికి, విధేయతకు మారు పేరు. సాహసానికి, సమానత్వానికి మారు పేరు.. ఏ పనైనా వాయి వేగంతో దేవదేవులకే సాయం చేసిన మహనీయుడు ఆంజనేయస్వామి అని వివరించారు.

ఆత్కూరు గ్రామంలో పోలీస్‌స్టేషన్ ప్రారంభిస్తున్న హోంమంత్రి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ

రాష్ట్రవ్యాప్తంగా లక్ష సిసికెమెరాలు
: హోంమంత్రి అనిత

ఉంగుటూరు(కృష్ణా), మే 11, ప్రభాతవార్త : నేరాల నియంత్రణకు రాష్ట్రవ్యాప్తంగా పోలీస్‌స్టేషన్‌లకు అనుసంధానం చేస్తూ లక్ష సిసికెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రహోంశాఖామం త్రి అనిత తెలిపారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో రూ.1.40కోట్లఖర్చుతో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని సోమవారం మధ్యాహ్నం మంత్రి ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో సిసిరోడ్లను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఈపోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి 2018లో యం.వెంకయ్యనాయుడు శంకుస్థాపన చేయగా, గత ప్రభుత్వం ఐదేళ్ళు నిర్మాణాన్ని పట్టించుకోలేదని, గత ప్రభుత్వం అభివృద్ధిని ఎలా గాలికివదిలేపిందో ఈపోలీస్‌స్టేషన్ నిర్మాణం పెద్దఉదాహరణగా ఆమె పేర్కొన్నారు. గతంలో పెచ్చులు ఊడుతూ కూలిపోయే దుస్థితిలో ఉండే పోలీస్‌స్టేషన్ భవనాలను కార్పోరేట్‌స్థాయిలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. గన్నవరం పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణాన్ని కంపెనీల సిఎస్ఆర్ నిధులతో చేపడతామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చెప్పటం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పరిపాలనాదక్షత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఉద్యోగులకు జీతాలు, సామాజిక పింఛన్‌లు ప్రతి నెల ఒకటవతేదీనే ఇస్తున్నామన్నారు. కానిస్టేబుళ్ళ నియామకం, ఉపాధ్యాయుల నియామకం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. నేరాలు జరిగినపుడు నేరస్తులను పట్టుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సిసికెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 70వేల కెమెరాలు ఏర్పాటు చేసామని వివరించారు. నేరాలు జరిగినప్పుడు 24గంటల్లోనే నేరస్తులను పట్టుకుంటున్నామని, పోక్సో కేసుల్లో మూడునెలల్లోనే నిందితులకు శిక్షలు పడేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అనిత తెలిపారు. పోలీస్‌లు ఎక్కడా రాజీలేకుండా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలోనే ప్రత్యేకంగా టిడిపి అభ్యర్ధిని గెలిపించాలని టిడిపి శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు కసిగా పనిచేసిన నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన యార్లగడ్డ వెంకట్రావ్ ప్రజల ఆశయాల మేరకు నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎక్సైజ్‌శాఖామంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నియోకజవర్గ అభివృద్ధికి నిరంతరాయంగా సియంతో, మంత్రులతో చర్చలు జరుపుతూ నిధులు తెస్తున్నారని యార్లగడ్డపై ప్రశంసల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడరూరల్ మండలంలోని 9గ్రామాలను కలిపి ఒక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈగ్రామానికి రూ.6.02కోట్లు నిధులు మంజూరు చేసామన్నారు. గతంలో ఈనియోజకవర్గంలో అక్రమ కేసులతో ప్రజల్ని వేధించేవారని, తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు ఒక్క అక్రమకేసు పెట్టలేదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ శివనాగేశ్వరావు, ఐజి అశోక్‌కుమార్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, ఏయంసి ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు పెనమలూరు నియోజకవర్గం కంకిపాడులో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి
తప్పించుకునే ప్రయత్నంలో నీటిలో మునిగి వ్యక్తి మృతి

నాగలాపురం, మే 11 ప్రభాతవార్త: పేకాట స్థావరాలపై పోలీసుల దాడిచేయడంతో తప్పించుకునే ప్రయత్నంలో నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కాలంజేరి గ్రామంలో చోటుచేసుకుంది. నాగలాపురం మండలం కాలంజేరి గ్రామం సమీపంలో నిత్యం వివిధ ప్రాంతాల నుంచి పేకాటరాయులు చేరుకుని పేకాట ఆడుతున్నారని గ్రామస్తులు సోమవారం మధ్యాహ్నం నాగలాపురం పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సునీల్ తన సిబ్బందితో కలసి కాలంజేరి గ్రామ సమీపంలోని అరణియార్ రివర్ గట్టుమీద తన సిబ్బందితో కలసి అక్కడికి చేరుకుని తనిఖీ చేశారు. పేకాటరాయులు అక్కడ ఉన్న ద్విచక్రవాహనాలను వదిలివేసి అరణియార్ ఏరు గట్టు వైపు పరుగులు తీశారు. ఈ క్రమంలో నదిలోని నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వలన పుత్తూరుకు చెందిన ఈశ్వర్(55) నీటిలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలియజేశారు. అతనితో ఉన్న మరో నలుగురు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. వారి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన సమాచారం అందుకున్న పుత్తూరు రూరల్ డీఎస్పీ రవికుమార్, సత్యవేడు సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ మురళీనాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

దుర్గమ్మ ఆలయంలో నేడు హనుమజ్జయంతి వేడుకలు

హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

ఇంద్రకీలాద్రి, మే 11, ప్రభాతవార్త : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం నాడు వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు నిర్వహిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి ఆలయం, శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయంలో వేంచేసియున్న క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి ఆలయం, మెట్ల మార్గంలోని శ్రీ ఆంజనేయ స్వామి వార్ల ఆలయాల్లో ఉదయం 6 గంటల నుండి అభిషేకాదులు, తమలపాకు (నాగవల్లి దళార్చన) పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా ఈ మూడు ఆలయాల్లో శ్రీ ఆంజనేయ స్వామివార్లను వర్ణమయ పుష్పాలంకారణలు గావించి పూజాదికాలు జరుపుతామన్నారు. ఈ విశేష పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఒ కోరారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ సోమవారం దర్శించుకున్నారు. వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఒ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయ ఇఒగా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఇఒ వికె శీనా నాయక్‌ను ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇఒగా వికె శీనా నాయక్ పలు నూతన సంస్కరణలు చేపట్టి భక్తుల మన్ననలందుకున్నారని, ఇదేవిధంగా మరిన్ని సంస్కరణలు చేసి మరింత సేవలను భక్తులకు అందించాలని ఆకాంక్షించారు. రాబోయే కృష్ణాపుష్కరాల్లో కూడా ఇదేవిధంగా విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. వారికి తమవంతు సహకారమందిస్తామన్నారు.

రాబోయే మహానాడులో ప్రత్యేక చేనేత స్టాళ్లు ఏర్పాటు
- ఆప్కోకు తొలిసారి టిటిడి ఆర్డర్ :మంత్రి సవిత

సచివాలయం,మే 11,ప్రభాతవార్త : నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,వారికి ఆర్థికమేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు.ఇండెంట్‌లో పేర్కొన్న నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించాలని,ఆ సంస్థను నిలబెట్టుకోవాల్సి న బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నామని,ఇప్పటికే ఉచిత విద్యుత్ అందజేశామని తెలిపారు.చేనేతల ఆరోగ్యరక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని,నేతన్న భరోసా పథకం ద్వారా రూ.25వేలు ఆర్థికసాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో మంత్రి సవిత సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేతల బాగుకోరే ప్రభుత్వం తమదన్నారు.చేనేత కళాకారులు కాలరు ఎగరేసేలా బతకాలన్నది సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ల లక్ష్యమన్నారు.365రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190కోట్ల అమ్మకాలు చేశామన్నారు.ఆప్కో షో రూముల్లో అమ్మకాలు పెంచడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు.ఉచిత విద్యుత్ పథకం ద్వారా నేతన్నల కుటుంబాలకు ఎంతోమేలు కలుగుతోందన్నారు. చేనేత అమ్మకాలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని,సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలుచేస్తున్నామని 6770చేనేత ఉత్పత్తులను 40ఆప్కో షోరూమ్ ల ద్వారా ఈ కామర్స్ ద్వారా విక్రయిస్తున్నామని వెల్లడించారు.బడ్జెట్ సమావేశాల సందర్భంగా

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మంత్రి సవిత, కమీషనర్ రేఖా రాణి

అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్లకు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,మంత్రుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు.గతేడాది నిర్వహించిన మహానాడు సహా టిటిడి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు.ఈనెల 27,28,29తేదీల్లో నెల్లూరులో జరిగే మహానాడు సందర్భంగా చేనేత ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు.

ఎసిబి వలలో పెద్దతీనార్ల వీఆర్వో

(నక్కపల్లి, ప్రభాతవార్త) మండలంలోని పెదతీనార్ల వీఆర్వోగా పనిచేస్తున్న కొప్పిశెట్టి చిట్టిబాబు సోమవారం రైతు నుంచి లంచం తీసుకున్నటడగా ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. విశాఖకు చెందిన ముక్క శ్రీను అనే రైతు పెదతీనార్ల గ్రామంలో 2023లో 5.57 ఎకరాల భూమిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ భూమిలో 2:14 ఎకరాల భూమిని ఏపీఐఐసీ వారు తీసుక ని, నష్టపరిహారం అతనికి అందజేశారు. మిగిలిన 3.43 ఎకరాల భూమికి నష్టపరిహారం ఎందుకు పడలేదని తెలుసుకోవ డానికి రికార్డులు పరిశీలించగా, ఆ భూమి తన పేరున గాని, తనకు విక్రయించిన వారి పేరున గానీ లేకపోవడంతో బంగ తిన్నారు. ఆన్లైన్లో తన పేరు లేకపోవడంతో ఆశ్చర్యపోయి ఇదేమిటని రెవెన్యూ అధికారులను అడిగారు. తన పేరును 3.43 ఎకరాల భూమి మ్యుటేషన్ చేసి, ఆన్లైన్లో ఎక్కించచాలని వీఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబును కోరగా, అందకు ఆయన తాను అడిగింది ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, అంత ఇచ్చుకోలేనని కొంత ఇవ్వగ లనని చెప్పిన బాధితుడు ముక్క శ్రీను ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి నేతృ త్వంలో బృందం నిఘా వేసింది. సోమవారం విశాఖ ఎయిర్పోర్టుకు రూ 1.50 లక్షలు నగదు తీసుకురావాలని వీఆర్వో చి ట్టిబాబు చెప్పడంతో బాధితుడు శ్రీను అక్కడకు వెళ్లి 1.50లక్షలు లంచం ఇస్తుండగా మాటువేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.వీఆర్వోను నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అనేక రికార్డులు పరిశీలించారు. ఇదే సమయంలో ఉపమాకలో వున్న ఆయన నివాస గృహం, విశాఖలో వున్న గృహాల్లో కూడా సోదాలు చేస్తున్నట్టు ఏసీబీ డీఎస్సీ రమణమూర్తి చెప్పారు. వీఆర్వో చిట్టిబాబును అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తున్నట్టు చెప్పారు. ఈ దాడుల్లో డీఎస్సీ హర్షిత, సీఐలు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సుప్రియ వున్నారు.

సున్నపుకుండల అలంకరణలో తాతయ్యగుంటగంగమ్మ

తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయం జాతరవేడుకల్లో సోమవారం సున్నపుకుండల వేషంతో అమ్మవారు వైభవంగా దర్శనమిచ్చారు. ఈ వేషాన్ని ధరించిన భక్తులు సంప్రదాయబద్ధంగా జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేపట్టి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఇఒ ఎ.జయకుమార్,సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.

సోమనాథ్ స్ఫూర్తితో కైలాసగిరికి ఆధ్యాత్మిక వైభవం
త్రిశూల ప్రతిష్ఠతో విశాఖకు కొత్త గుర్తింపు : పి.వి.ఎన్. మాధవ్

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త విశాఖలోని కైలాసగిరి కొండపై నూతనంగా ఏర్పాటు చేసిన భారీ త్రిశూలం వద్ద 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పరశురాం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తవుతున్న వేళ కైలాసగిరిపై త్రిశూల ప్రతిష్ఠ జరగడం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమని అన్నారు. ఈ త్రిశూల నిర్మాణంతో కైలాసగిరి పూర్తి స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. విశాఖ ప్రజలకు, పర్యాటకులకు ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం జరిగిందని, అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఆలయం ప్రారంభమైందని గుర్తు చేశారు. విదేశీ దాడులతో దెబ్బతిన్న భారతీయ ఆధ్యాత్మిక గౌరవాన్ని తిరిగి నిలబెట్టిన చారిత్రక ఘట్టమే సోమనాథ్ పునర్నిర్మాణమని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా జ్యోతిర్లింగ క్షేత్రాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు."స్వాభిమాన్ పర్వ్","స్వాభిమాన్ జాగరణ" కార్యక్రమాల ద్వారా భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఇంజిన్ల ప్రభుత్వం కొనసాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఉగ్రవాద నిర్మూలనలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కైలాసగిరి ప్రాంతం మొత్తం భక్తులతో సందడిగా మారింది.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి
- ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్‌లోతేటి

తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి: ప్రతివారం డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండికి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారంపై ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు.తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం "డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 , 1800 425 155333కు కాల్ చేయడం ,వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని సిఎండి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్(ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, కే. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు జగదీష్, భాస్కర్ రెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న పల్నాడు ఇన్‌చార్జి కలెక్టర్

గుంటూరు మే 11 ప్రభాత వార్త ప్రతినిధి : పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని రామచంద్రాపురం తండాలో ఒక బాల్య వివాహాన్ని ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ్ చాకచక్యంగా అడ్డుకున్నారు. సమాచారం అందిన వెంటనే స్పందించి, అధికారులను అప్రమత్తం చేయడంతో ఓ చిన్నారిని కాపాడటంలో విజయవంతం అయ్యారు.రామచంద్రాపురం తండాలో ఒక మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు అర్ధరాతి 2 గంటలకు సమాచారం అందుకున్న ఇంచార్జ్ కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులను క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఎస్.ఐ, ఐ.సి.డి.ఎస్ మరియు చైల్డ్‌లైన్ ప్రతినిధులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారులు బాలిక వయస్సు ధృవీకరణ పత్రాలను పరిశీలించగా, వివాహానికి చట్టబద్ధమైన వయస్సు నిండలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో అధికారులు వెంటనే వివాహాన్ని నిలిపివేసి, బాలికను సంరక్షణలోకి తీసుకున్నారు.పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే బాల్య వివాహాలను జరపవద్దని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం వివాహానికి బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండడం తప్పనిసరి అన్నారు.

నిబంధనలు అతిక్రమించి బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులు, ఇందుకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తిరుమలలో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో తప్పిపోయిన బాలుడ్ని పోలీసులు సకాలంలో గమనించి పట్టుకోవడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుమలలో సిఆర్ఒ సమీపంలో పోలీసులు, విజిలెన్స్ అధికారులు సిబ్బంది ఏరియా డామినేషన్ నిర్వహిస్తున్న సందర్భంగా కళ్యాణి సత్రం ముందు సుమారు నాలుగేళ్ల బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది బాలుడిని చేరదీశారు. బాలుడి ఫోటో, వివరాలను కమాండ్ కంట్రోల్, ట్రాఫిక్ సిబ్బంది విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలోని సిబ్బందిని అప్రమత్తం చేసి చిన్నారి కుటుంబ సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో బాలుడు తప్పిపోయిన అరగంటలోపే అతని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తెలంగాణ రాష్ట్రం, ములుగు జిల్లాకు చెందిన రాజేష్, సరిత దంపతులకు నాలుగేళ్ల కుమారుడు మోహిత్‌ను సురక్షితంగా అప్పగించారు. తమ కుమారుడిని క్షేమంగా అప్పగించినందుకు బాలుడి తల్లి దండ్రులు పోలీసులు, విజిలెన్స్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులకు ఐదుగురి ఎంపిక :వైద్యారోగ్య శాఖ
గుంటూరులో ప్రదానం చేయనున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి: 2025 సంవత్సరానికి గాను నర్సింగ్ రంగంలో ఉత్తమ సేవలందిస్తున్న ఐదుగురికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల్ని ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. ఇంటర్నేషనల్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ ఐదుగురికి గుంటూరులో మంగళవారం నాడు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధానం చేయనున్నారు. పరిశోధన, బోధన, రోగుల సేవ, ఇతర కేటగిరీల పనితీరులో వీరు ఉత్తమ పనితీరు కనబరిచారని అధికారులు తెలిపారు. అవార్డు గ్రహీతలు డాక్టర్ బి.వనజ కుమారి కి బెస్ట్ నర్స్ రీసెర్చర్, డాక్టర్ సి.ఆర్.సంషేర్ బేగం కు బెస్ట్ నర్స్ అడ్మినిస్ట్రేటర్, డాక్టర్ కె.సుగంతి కు బెస్ట్ నర్స్ ఎడ్యుకేటర్, ఎస్.చిన్నమ్మి కు బెస్ట్ నిర్సింగ్ సర్వీసెస్, కె.సావిత్రి కు క్యాటగిరీ ఆఫ్ బెస్ట్ ఎఎన్ఎం అవార్డుల్ని ప్రదానం చేస్తారు.

తాతయ్యగుంట గంగమ్మ కు శక్తి పీఠాధీశ్వరీ రమ్యానంద భారతీ సారె

తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి: సనాతన ధర్మ పరిరక్షణ, శక్తి ఉపాసన, భక్తి మార్గ ప్రచారంలో నిత్యం నిమగ్నమై ఉన్న శక్తి పీఠాధీశ్వరీ రమ్యానంద భారతీ మహాస్వామిని సోమవారం సాయంత్రం తిరుపతితాతయ్యగుంట గంగమ్మకు సారేను సమర్పించారు. తిరుపతిలోని గ్రామదేవతల ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దివ్య దర్శన యాత్ర భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ముందుగా తాళ్లపాక పెద్ద గంగమ్మ అమ్మవారి దర్శనం తొలుత అమ్మవారి అక్కగా భక్తులు విశ్వసించే పవిత్రక్షేత్రమైన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయానికి విచ్చేసిన రమ్యానందభారతి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని శాస్త్రోక్త పూజలు నిర్వహించారు.

అనంతరం అమ్మవారికి పవిత్ర పట్టు వస్త్రాలు సమర్పించి తమ భక్తి సమర్పణను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ వేదవతి తీర్థప్రసాదాలను అందజేశారు. తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని స్వామిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య విశేష పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్ర సమర్పణ చేశారు. భక్తుల శ్రేయస్సు, లోకక్షేమం, ధార్మిక చైతన్యం విస్తరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ఇఒ జయకుమార్ మాతాజీ కి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

తెలంగాణలో మాజీ ఐపిఎస్ ఇంట్లో షాహి ముఠా దోపిడీ
ఢిల్లీలో స్కెచ్.. హైదరాబాద్‌లో అమలుపథకంలో ఎనిమిది మందికిపైగా ప్రమేయం!
ముగ్గురిని విచారిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), మే 11, ప్రభాతవార్త: మాజీ ఐపీఎస్ వినయ్ రంజన్ రే నివాసంలో దోపిడి, హత్య సంఘటనలో 'షాహ్లి ముఠా పాత్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దోపిడికి పక్కాగా పథకం వేసినట్లు అనుమానిస్తున్నారు. ఢిల్లీలో పథకం వేసి నగరంలో అమలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే కల్పన తల్లిదండ్రు లతోపాటు నిందితుల్లో ఒకరికి డబ్బులు పంపిణీ చేసిన మరో వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ దోపిడి వెనుక దాదాపు ఎనిమిది మందికిపైగా ప్రమేయం ఉన్నట్లు పోలీసులు పోలీసులు అనుమానిస్తున్నారు..

ఢిల్లీ నుంచి ఆపరేషన్ :దోపిడిలో కల్పన అలియాస్ ధర్మ, సుజన్ షాహి అలి యాస్ సురేష్ సాయి, గణేష్ సాహి, భరత్ పాల్గొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తిం చారు. ఇందులో సుజన్ షాహి ఢిల్లీలో ఉండటమే కాకుండా గతంలో ఒక దోపిడిలో అరెస్ట్ అయినట్లు తెలుస్తుంది. ఇతనితోపాటు గణేష్ షాహి, భరత్‌లను పూణేకు చెందిన దేవేంద్ర అనే వ్యక్తి కల్పన నివసించే మాజీ డీజీపీ నివాసానికి పంపినట్లు తెలుస్తుంది. అ క్రమంలోనే సుజన్ షాహికి దోపిడికి ముందు కొంత డబ్బులు సైతం ఖాతాకు బదిలీ చేసినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ వ్యవహారంలో వీరి అయిదుగురితోపాటు మరో ముగ్గురు, నలుగురు ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నేరం చేసిన అనంతరం ఎవరు ఎక్కడికి ఎలా వెళ్లాలనే పథకాన్ని సైతం ముందుగానే రచించుకున్నారు. నగరం నుంచి రైలులో నాగపూర్ వైపు వెళ్లిన నిందితులు నాగపూర్‌కు ముందుగా వచ్చే స్టేషన్‌లోనే రైలు దిగారు. అక్కడ ఒక మద్యం దుకాణంలోకి వెళ్లి వచ్చిన అనంతరం మరో రైలు ఎక్కినట్లు గుర్తించారు. అనంతరం అక్కడి నుంచి మరో ప్రాంతానికి వేర్వేరుగా వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఒక నిందితుడు ఇప్పటికే సరిహద్దు దాటి లోపలికి ప్రవేశం చినట్లు సమాచారం. అయితే నిందితులు తీసుకెళ్లిన బంగారు ఆభరణాలను పథకంలో భాగస్వాములై ఉన్న వేరే వ్యక్తుల ద్వారా తరలించినట్లు అనుమానిస్తున్నారు.

గిల్టు నగలుగా భావించి: దోపిడి, హత్య రోజున దుండగులు దాదాపు 225 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసుకెళ్లినట్లు పోలీ సులకు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. అయితే సంఘటన జరిగిన రాత్రి మాజీ ఐపిఎస్ నివాసంలో మరో ఆభరణాల పెట్టె లభించింది. అందులో ఉన్న దాదాపు 20 తులాల బంగారు ఆభరణాలు గిల్టుగా భావించి నిందితులు చూసినప్పటికి అక్కడే వదిలివెళ్లారు. వాస్తవానికి అవి బంగారు నగలే అయినప్పటికి నిం దితులు తప్పుగా అంచనా వేయడంతో ఆయా నగలు బాధితులకు దక్కాయి.

మన్యం జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రత

15 మండలాల్లో డేంజర్ అలెర్ట్

సీతంపేట, మే 11 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డిరియల్ టైమ్ గవర్నెన్స్ తాజా నివేదిక ప్రకారం, మన్యం జిల్లాలో రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచనలు విడుదలయ్యాయి. జిల్లాలో వర్ష సూచన ఏమీ లేనప్పటికీ, ఎండల తీవ్రత (హీట్ ఇండెక్స్) ప్రమాదకర స్థాయికి చేరుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుత వాతావరణ అంచనాల ప్రకారం, జిల్లాలోని 15 మండలాల్లో ఉష్ణోగ్రతల ప్రభావం చాలా తీవ్రంగా ఉండనుంది. హీట్ ఇండెక్స్ 41 డిగ్రీల సెంటిగ్రేడ్ నుండి 54 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు నమోదయ్యే అవకాశం ఉంది. దీనిని వాతావరణ శాఖ డేంజర్ కేటగిరీ (ప్రమాదకర స్థాయి)గా గుర్తించిందన్నారు.ఎండల ప్రభావం అధికంగా ఉండే 15 మండలాలుకురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట,మక్కువ, సీతంపేట, భామిని,కొమరాడ,వీరఘట్టం,బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ. ఉష్ణోగ్రతలు, హీట్ ఇండెక్స్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం వేళల్లో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సూచించారు.

రత్తకన్న కమ్యూనిటీ భవనం ప్రారంభం

ఇచ్ఛాపురం, మే 11 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధి రత్తకన్నలో కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. 5 లక్షల రూపాయల ఎం.పి ల్యాడ్ నిధులతో భవనాన్ని నిర్మించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పత్రి తవిటయ్య, ఏఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ యాదవ్, ఆశి లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : మాజీ సర్పంచ్ రామచంద్రరావు

ఆమదాలవలస, మే 11 ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు కట్యాచార్యులపేట మాజీ, తాజా సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. సోమవారం గ్రామంలో ఇటీవల సర్పంచ్ వార్డ్ మెంబర్లు పదవి కాలం పూర్తవడంతో వారికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ తన హయాంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు, చెరువులో పూడికతీత పనులు చేపట్టి, ఉపాధి కార్మికులందరికీ ఉపాధి కల్పించడానికి కృషి చేశానన్నారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామస్తులకు పెన్షన్లు, ఇతర పథకాలను నేరుగా అందించడం జరిగిందని తెలిపారు. తన పదవీకాలంలో గ్రామానికి సహకరించిన సచివాలయ సిబ్బందికి, గ్రామస్తులకు మాజీ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, మాజీ వార్డ్ మెంబర్లు ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పేడాడ మహేష్, ధర్మాన ప్రవల్లికకు సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంత పెద్దలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు కామిరెడ్డిపేటలో హనుమాన్ జయంత్యుత్సవాలు

ఆమదాలవలస, మే 11 ప్రభాతవార్త : ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస పంచాయతీ కామిరెడ్డి పేట గ్రామంలో ఉన్న శ్రీ ప్రసన్న అభయాంజనేయ స్వామి నవమి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కామిరెడ్డి నరసింగరావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారికి ప్రాతః కాలార్చన, తమాలార్చన, స్వామివారి దర్శనాలు, దశరథ హారతులు, నీరాజనం, మంత్రపుష్పం వేదపండితులు బంకుపల్లి దుర్గా శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామ, సువర్చల సహిత ఆంజనేయ స్వామి వారి కళ్యాణం, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయం ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం, రాత్రి 9 గంటలకు శివబాగోతం సంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.

నూతన పార్టీ కార్యాలయం శంకుస్థాపనలో ఎమ్మెల్యే కోండ్రు

సంతకవిటి, మే 11 ప్రభాతవార్త : విజయనగరం అయ్యన్నపేట వద్ద తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జునతో కలిసి, రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ పార్టీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి లోకేష్ పిలుపు మేరకు ప్రతీ పార్లమెంటరీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్‌లో నూతన తెదేపా కార్యాలయ భవనాలను నిర్మించాలనే పార్టీ అధిష్ఠానం సూచనలు మేరకు, నేడు ఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, బేబీనాయన, ఏపీ స్టేట్ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ఐవిపి రాజు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సువ్వాడ వనజాక్షి, మాజీ జడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్, అధికార ప్రతినిధి నీలావు అప్పలరామిరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

మూడు దశాబ్ధాల తర్వాత అపూర్వ కలయిక

ఈదుపురంలో 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఇచ్ఛాపురం, మే 11 ప్రభాతవార్త : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే చదివాము చదువలమ్మ చెట్టు నీడలో అనే సినీ కవి నుండి జాలు వారిన గీతంలా వారంతా మూడు దశాబ్ధాల తర్వాత కలుసుకున్నారు. వీరిలో అనేకమంది రక్షణ రంగంలో స్థిరపడిన వారు ఉన్నారు. వివరాలలోకి వెళ్తే ఇచ్ఛాపురం మండలం ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1991-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1996 నుండి 2026 ముప్పై ఏళ్ల క్రితం అదే పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకొని వివిధ రంగాల్లో స్థిరపడి ముప్పై ఏళ్ళ తర్వాత అదేపాఠశాల ఆవరణలో మళ్లీ కలుసుకున్న వారు ఆప్యాయంగా పలకరించుకుని ఒకరినొకరు ఆనందంతో ఆలింగనం చేసుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్న అనంతరం పాత జ్ఞాపకాలను నెమరు చేసుకుని సంతోషంగా గడిపారు. కార్యక్రమానికి నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ విశ్వనాథం వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా సహా విద్యార్థిని విద్యార్థుల అందరిని పేరుపేరునా పలకరిస్తూ ఉత్సాహపరిచారు. సమ్మేళనంలో తమ ఉపాధ్యాయులు టి.నీలయ్య శాస్త్రి, చక్రపాణి ప్రధాన్ జోష్ణ, లక్ష్మణరావు మాష్టారు సాయి ప్రసన్న, వెంకటరమణ మాస్టర్, నర్తు గంగయ్య మాస్టారులను ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ కలసి విందులో పాల్గొన్నారు.

ఐటీడీఏ పీజీఆర్ఎస్‌కు 20 వినతులు

సీతంపేట, మే 11 ప్రభాతవార్త: ఐటిడిఏలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ ఎస్‌కు 20 వినతులు వచ్చినట్లు ఐటిడిఏ ఏపివో జి. చిన్నబాబు తెలిపారు. కారం బంబడుగూడ గ్రామానికి చెందిన గౌరేష్ పవర్ వీడర్ మంజూరు చేయాలని సారవ కోట మండలం పాతూరు గ్రామానికి చెందిన ఆసరి బారికి ఫారం ఫాండ్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వజ్జాయిగూడ గ్రామానికి చెందిన బాలరాజు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, మందస మండలం పరింగసాయి గ్రామానికి చెందిన సవర సాయిబాబు వ్యవసాయ భూములకు బోరు బావి మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మెళియాపుట్టి మండలం సవర గుమ్మడ గ్రామానికి చెందిన సవర లక్ష్మి వ్యవసాయ బావికి విద్యుత్ సరఫరా చేయాలని వినతిపత్రం సమర్పించారు. నందిగాం మండలం జయపురం గ్రామానికి చెందిన బంజీర జోగారావు తనకు ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఎగువ దారబ గ్రామానికి చెందిన సవర రవీంద్రబాబు సీసీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దేవనాపురం గ్రామానికి చెందిన సవర బిడ్డికయ్య బ్యాటరీ స్ప్రేయర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. భామిని గ్రామానికి చెందిన పొట్నూరు నాగేశ్వరరావు భామినిలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, పీహెచ్ఓ ఎస్.వి గణేష్, డిప్యూటీ డీఈవో నారాయుడు, పిఆర్ డిఈ రాధారాణ, డీఈ లోకనాథం, ఏడీ శ్రీనివాసరావు, సూపరిండెంట్ అప్పారావు, జీసీడీవో రాములమ్మ పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం పెంపు

కంచిలి, మే 11 ప్రభాతవార్త : కంచిలి మండలం అంపురం గ్రామంలో సోమవారం నవధాన్యాలు గూర్చి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ పిఎండిసి విత్తనాలు వేయడం వలన ప్రయోజనాలు గూర్చి రైతులకు తెలియజేశారు. ఎంత శాతం యూరియా భూమిలో ఏర్పడుతుంది ఫాస్ఫరస్ ఎంత ఏర్పడుతుంది అదేవిధంగా పోటాస్ సేంద్రీయ కర్బనము, ఇతర పోషకాలు అన్నీ కూడా ఏ విధముగా అవుతాయని రైతులకు వివరించడం జరిగినది. సోంపేట ఇన్‌చార్జ్ వ్యవసాయ సంచాలకులు నరసింహమూర్తి రైతులకు ఈ నవధాన్యాలు వేయడం వలన యూరియా తగ్గుతుందని రైతులకు వివరించారు. రైతులకు ముందస్తుగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉండవచ్చునని భావిస్తూ దానికి తగు చర్యగా ఈ పి ఎం డి ఎస్ ఏ మంచి శుభ మార్గమని రైతులకు వివరించడం జరిగింది. కంచిలి మండలం ఎంఏఓ సురేష్ ఈ సంవత్సరము అందరూ కూడా మార్కెటింగ్ ప్రకృతి వ్యవసాయంలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ కోసం మరియు వాటిని ఏ విధంగా సేలింగ్ అవుతాదని ట్రేస్బులిటీ ఎలా అవుతుందని ముఖ్యమంత్రి చెప్పిన సూచనలన్నీ రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ శివాజీ, వివో సిసి ప్రమీల, ఎఫ్ఎం టి.శివానందం, ఎఫ్ఎం టి.కామరాజు, కంచిలి మండలం ఐసిఆర్పీలు, ట్రైనీ ఐసిఆర్పీలు, లీడ్ ఫార్మర్లు, బి ఆర్ సి ఓనర్ వెంకట్రావు, బెస్ట్ రైతు పద్మనాభ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

సత్యశ్రీనివాస్‌ను అభినందించిన మంత్రి అచ్చెన్న

కోటబొమ్మాళి, మే 11 ప్రభాతవార్త : ఇటీవల మండల పార్టీ అధ్యక్షుడుగా భాధ్యలు స్వీకరించిన బోయిన సత్యశ్రీనివాస్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. ఆయన మండల పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలకు స్వీకరించిన తరువాత మండల పార్టీ కార్యాలయంలో జరిగిన పలు కార్యక్రమాలు రక్తదాన శిభిరం విజయవంతం చేయడం, మండలంలోని పెద్దచిన్న నాయకులను, ముఖ్యంగా యవతను కలుపుకొని కార్యక్రమాలు చేయటం సంతోషంగా ఉందని సత్య శ్రీనివాస్‌ను అభినందించారు. ఆదివారం రాత్రి మంత్రి ఆచ్చెన్నాయుడు శ్రీమల్లిఖార్జున స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఘనంగా సత్కరించారు. శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికు రూ.5 లక్షల సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా మండల నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, ఆలయ కార్యనిర్వాహాధికారి వి.రాధాక్రిష్ణ, తదితరులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆమదాలవలస, మే 11 ప్రభాతవార్త: యువత చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని ఏపీ ట్యాక్సీ ప్రాక్టీషనర్ అండ్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు బుడుమూరు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం టి20 జిల్లా స్థాయి, ఎమ్మెల్యే కప్ 2026 క్రికెట్ టోర్నమెం ట్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమయ భావన పెరగడానికి క్రీడలో ఎంతో దోహదపడతాయన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలికి తీయడం కోసం ఇలాంటి టోర్నమెంట్‌లే యువతకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో హోరాహోరీగా ఇచ్ఛాపురం కళింగపట్నం మధ్య జరిగింది. ఈ పోటీలలో కళింగపట్నం టీంపై ఇచ్ఛాపురం జట్టు గెలిచారు. టోర్నమెంట్ నిర్వాహకుడు తమ్మినేని విద్యాసాగర్ పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించాల్సిందే : డీఎస్పీ

వీరఘట్టం, మే 11 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించి తీరాల్సిందేనని డీఎస్పీ ఎం.రాంబాబు సూచించారు. సోమవారం కిమ్మి గ్రామ జంక్షన్ వద్ద వాహనదారులు, ప్రజలతో ప్రత్యేకంగా మాట్లాడి వాహన నియమ నిబంధనలను వారికి వివరించారు. అందరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించి తీరాలన్నారు. మితిమీరిన వేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచమని ఎస్సై ప్రజలకు వివరించారు. ప్రమాద సమయంలో తలకు తగిలే గాయాల నుండి హెల్మెట్ ఎలా కాపాడుతుందో తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనివల్ల ముఖ్యంగా ఆడపిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వారికి వివరించారు. ఈయనతో ఎస్సై షణ్ముఖరావు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : ఏవో

మెళియాపుట్టి, మే 11 ప్రభాతవార్త: ఖరీఫ్ 2026 సమీపిస్తున్న తరుణంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు పచ్చరొట్ట విత్తనాలు అందించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. రైతులు ముఖ్యంగా పచ్చిరొట్ట విత్తనాలు కట్టే జనుము, జీలుగా కావలసినవారు స్థానిక రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వం జీలుగా, కట్టేజనుము విత్తనాలను 50 రాయితీపైన రైతులకు అందించనున్నారని తెలియజేశారు. 10 కేజీలు జీలుగా రైతు చెల్లించవలసిన ధర 800 రూపాయలు, 10 కేజీలు కట్టేజనుము 770 రూపాయలు చెల్లించి రైతుల విత్తనాలు పొందగలరని తెలియజేశారు. పచ్చిరొట్ట విత్తనాలు వాడకం వలన రైతులు నేలను సారవంతంగా ఉంచడంతోపాటుగా రసాయనిక ఎరువులు వినియోగం కూడా తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

ప్రజా అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి : ఎస్పీ

శ్రీకాకుళం, మే 11 ప్రభాతవార్త : పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించే ప్రజా అర్జీలను త్వరిత గతిన పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 62 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే విచారణ ప్రారంభించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పౌర సంబంధాలు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, మోసపూరిత కేసులు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 62 ఫిర్యాదులు అందాయి. ఆయా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు : జేసీ

శ్రీకాకుళం, మే 11 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని అధికారులు అత్యంత బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలతో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని, క్షేత్రస్థాయి లో వాస్తవాలను పరిశీలించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, సెర్ప్, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించి అందుతున్న వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. వినతుల పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్డీసీలు జయదేవి, పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్ మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

కోటబొమ్మాళి, మే 11 ప్రభాతవార్త : 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గాను అవసరమైన పచ్చిరొట్ట ఎరువులు స్థానిక రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని స్థానిక వ్యవసాయ అధికారి గోవిందరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జీలుగు 10 కేజీల ప్యాకెట్టు పూర్తి ధర 1600 రూపాయలు కాగా 50శాతం రాయితీపై 800 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కట్టే జనుము విత్తనాలు 10 కేజీలు ప్యాకెట్టు అసలు ధర 154 రూపాయలు కాగా రాయితీపై 77 రూపాయలకే అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు జల్లిన 35 నుంచి 45 రోజుల లోపల భూమిని కలియదున్నడం ద్వారా నేల సారవంతమై, వేసే పంటకు మొదటి ఎరువు కూడా అవసరం లేదని స్పష్టం చేశారు. అందువలన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఇటువంటి విధానం ద్వారా సేంద్రీయ ఎరువులు వాడకాన్ని తగ్గించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీకాకుళం వార్త

వచ్చే నెల నుంచి వితంతువులకు పింఛన్లు : మంత్రి అచ్చెన్న

సంతబొమ్మాళి, మే 11 ప్రభాత వార్త: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా వితంతువు పింఛన్లు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 12 నుంచి అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి స్పష్టం చేశారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పథకాలు సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక గోదావరి పోలమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని ప్రజలకు పథకాలు ఇవ్వడంతో పాటు అభివృద్ధి పనులు జరిగినప్పుడే ప్రజలు అవసరాలు తీరుతాయాన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ ప్రజలు తనకు ఎన్నో విధాలుగా సహకారం అందించి అండగా నిలిచారని ఈ గ్రామపంచాయతీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే తన ముందున్న కర్తవ్యమన్నారు. అలాగే సూర్యనారాయణ స్వామి ఆలయం నిర్మాణంలో గ్రామస్తులు ఒక చరిత్ర సృష్టించారని కేవలం 11 నెలల్లో పూర్తిచేసి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. సూర్యనారాయణ స్వామి పంచముఖ ఆంజనేయస్వామి గోదావరి పోలమ్మ నవ దుర్గ విగ్రహాలతో ఈ ప్రాంతం ఆధ్యాత్మి కేంద్రంగా మారిందన్నారు. మంత్రి పర్యటనలో 32మంది నిరుపేదలకు ఇల్లు స్థలం పట్టాలు పంపిణి చేశారు. ఇంకా ఇల్లు లేని నిరుపేదలు ఉంటే వెంటనే తహసిల్దార్‌కు ధరఖాస్తు చేసుకోవాలని వారికి అవసరమైన ఇల్లు నిర్మాణం కోసం 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి వెల్లడించారు. మూలపేట పోర్టు పూర్తయితే ఆ పోర్టుకు అనుబంధంగా వచ్చే పరిశ్రమలు ఈ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు అందిస్తాయని మంత్రి అన్నారు. ఆయన వెంట టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ హేమసుందర్, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, మాజీ జడ్పీటీసీ బాడాన రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మెండ అప్పారావు, రెడ్డి అప్పన్న, చల్ల జగ్గారావు, అల్లు రమేష్ కుమార్, పుక్కళ్ల శ్రీనివాస్, కూచెట్టి భాను ప్రకాష్, పప్పు కృష్ణారావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద కళాకారుడుకి సాయం అందజేత

కవిటి, మే 11 ప్రభాతవార్త : కొత్త లావణ్య మేఘనాధం దంపతులు ప్రతి నెలలో చేస్తున్న నిరుపేద కళాకారుల సహాయంలో భాగంగా ఈ నెలలో కవిటి గ్రామంలో సీనియర్ మృదంగం కళాకారులు అలగరి అప్పల సూర్యనారాయణకు కొంత మొత్తంలో ఆర్థిక సహాయంతో పాటుగా ఒక నెలకు సరిపడా కిరాణా అందించారు. వారికి కవిటి గ్రామ పెద్దలు కళాకారులు అభినందించారు.

మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ

కంచిలి, మే 11 ప్రభాతవార్త : కంచిలి మండలం ఎంఎస్ పల్లి పంచాయతీ, రాఘుపురం గ్రామానికి చెందిన బదకల గంగయ్య (70) ఇటీవల స్వర్గప్రాప్తి పొందారు. ఎక్కల పంచాయతీ, అర్జునాపురం గ్రామానికి చెందిన బాకి ఫకీరు పెద్దమ్మ బాకి సీతమ్మ(80) ఇటీవల ఆకస్మిక మరణం పొందారు. విషయం తెలుసుకొని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ మాజీ ఏఎంసీ చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, స్థానిక మాజీ సర్పంచ్, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ చేనేత విభాగ ప్రధానకార్యదర్శి కొనపల సురేష్ కుమార్, స్థానిక ఎంపీటీసీ బుడ్డెపు విశ్వనాథం రెడ్డి, స్థానిక పెద్దలు కిలుగు రాజు, బదకల ఢిల్లీరావు, బాకి ఫకీరు, పిలక అప్పారావు యువకులు పాల్గొన్నారు.

2029 నాటికి ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

సంతబొమ్మాళిలో రూ.7.5 కోట్లు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

సంతబొమ్మాళి, మే 11 ప్రభాతవార్త : రానున్న 2029 నాటికీ రాష్టంలో ప్రతి పేదవాడికి సొంత గూడు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం సంతబొమ్మాళి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రానున్న 2029 నాటికీ సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యచరణ చేసారన్నారు. ఇందుకోసం కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్లి రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ప్రస్తుతం పాలన గాడినపడుతుందని ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చామని, ఇకనుండి మిగిలిన హామీలు పూర్తి స్థాయిలో నెరవేర్చందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి స్థానిక సూర్యనారాయణ స్వామి దేవాలయం, శ్రీ గోదావరి పోల్లమ్మ తల్లి దేవాలయం, వెంకటాపురం గ్రామంలో కొత్తమ్మ తల్లి దేవాలయంలను దర్శించుకున్నారు. అనంతరం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు 7.5 రూపాయల కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ముందుగా స్థానిక ఆయుష్ ఆసుపత్రిలో రూ.50లక్షలతో నూతనంగా నిర్మించిన కొత్త లేబరేటరీ భవనంను మంత్రి ప్రారంభించారు. అలాగే వెలమ వీధి స్వర్గ ధామం రహదారి, కంద్ర వీధి, కొండ వీధి, తురక వీధి, బీసీ కాలనీ వీవర్స్ సీసీ రహదారులు మంత్రి ప్రారంభించారు. అలాగే రైతు సేవా కేంద్రం నూతన భవనం, పిఎసియస్ గోడౌన్, ప్రభుత్వ పాఠశాల లో సీసీ రహదారి,వెంకటాపురం కాలనీ సిసి రోడ్డులను మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యధి కారులు డాక్టర్ నందిని, డాక్టర్ పల్లవి, డెప్యూటీ ఎంపీడీఓ దుంపల శ్రీనివాస్, పంచాయతీ రాజ్ జేఈ అంజిత్‌కుమార్, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామపెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఉర్వి యాప్‌ను అనుసరించాలి

కోటబొమ్మాళి, మే 11 ప్రభాతవార్త : ఉర్వి యాప్‌ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వాటిలో మీ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక మండల మహిళా సమాఖ్య వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల మహిళా సంఘాలకు 'ఉర్వి యాప్'లో రైతుల వివరాలను ఏవిధంగా నమోదు చేయాలో తెలియజేయడం జరిగింది. అలాగే అడిషనల్ డి.పి.ఎం ధనుంజయ మాట్లాడుతూ మే నెలలో రైతాంగం పి.ఎం.డి.ఎస్ వేసుకోవాలని, సిబ్బంది అందరూ రైతుల పొలాల్లో పి.ఎం.డి.ఎస్ విత్తనాలు జల్లే విధంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. మండలంలో ఉన్న రైతులందరూ పచ్చిరొట్ట పైరుగా నవధాన్యాలు ఎకరానికి 15 కేజీలు వేసుకుంటే ప్రధాన పంటలో కలుపును సమర్ధవంతంగా నివారించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో అడషనల్ డి.పి.ఎం, సి.డి.ఎఫ్ మల్లేష్, మోడల్ మేకర్ పి.సింహాచలం, రెండు మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

12 -5Pg9th cheli.qxd:12 -5Pg9th cheli.qxd 1/1/02 6:05 AM Page 1

వైశాఖ బహుళ దశమి, పూర్వాభాద్రా నక్షత్రములో వైధృతి యోగములో, మధ్యాహ్న సమయములో హనుమంతుని జననం కలిగింది. అంజనాదేవి సంతానం కోసం తపస్సు చేయుచున్న సమయంలో దైవ సంకల్ప ప్రేరేపితుడైన వాయుదేవుని వలన కలిగిన కుమారుడే శ్రీహనుమంతుడు. దక్షి ణ భారతదేశములో వైశాఖ బహుళ దశమినాడు హనుమంతుని జయంతిని జరుపుకుంటారు. సీతాన్వేషణలో విశేషంగా కార్యసాధకుడని నిరూపించుకుని శ్రీరామునకు సీతమ్మ జాడ తెలియజేసి రామభక్త హనుమగా ప్రసిద్ధి చెందిన చిరంజీవి హనుమ. హనుమంతుడు అపారమైన బలశాలి మరియు శక్తిమంతుడు. పసితనంలోనే తూర్పున ఉదయిస్తున్న సూర్యుని చూసి, ఫలముగా భావించి పట్టుకునేందుకు

రామభక్త హనుమ

ప్రయత్నించినాడు. అదే సమయములో రాహువు సూర్యుని పట్టుకునే ప్రయత్నం చేయగా, హనుమంతుని చూచి, రాహువు వెనుకకు మరలి పోయెను. ఈ సమయంలో ఇంద్రుడు హనుమపై వజ్రాయుధమును ప్రయో గింపగా, ఆయన దవడకు గాయమయ్యెను. ఈ గాయము కారణముగా హనుమం తుడు పెద్ద మూతిగలవాడుగా మారెను. అందువలనే ఆయనను హనుమంతునిగా భక్తులు పిలుచుకుందురు. వజ్రాయుధ ప్రభావముచే హనుమంతుడు క్రింద పడిపోగా, అలిగిన వాయుదేవుడు గాలిని బంధించి లోకాలను తపింప చేసెను. అప్పుడు ఇంద్రుడు ఇతర దేవతలు ప్రత్యక్షమై హనుమంతునకు విశేష వరములను ప్రసాదించినారు. ఆనాటినుండి హనుమంతుడు అపార బలశాలిగా మారెను. హనుమను చూసి రాహువు మరలిపోయిన కారణంగా హనుమంతుని ఉపాసన చేయుటవలన రాహుదోషము తొలగునని భక్తుల విశ్వాసము. తనకు గలిగిన అపార శక్తులతో, హనుమంతుడు తపము చేసుకునే మునులను బాధింప సాగాడు. మునులందరు హనుమంతుడు కారణజన్ముడు శ్రీరామ కార్యార్థిగా జన్మించెనని తమ తపో బలముతో గుర్తించిరి. అందువలన హనుమను అపారశక్తి సంపన్నుడవైన నీకు నీ బలము తెలియగుండుగాక, కాని ఎవరైనా గుర్తుచేసినంతనే నీ బలశౌర్యములు నీకు తెలియునుగాక అని మునులు శపించిరి. అందువలనే హనుమంతుని పొగడిన, అమిత సంతోషముతో భక్తుల మనోరథము నెరవేర్చును. వివిధ దేవతలు ఇచ్చిన వరప్రభావముతో, ఇంద్రుని వజ్రాయుధము ఎటువంటి ప్రభావము చూపదు. సరస్వతీ వరప్రభావముచే అఖండ జ్ఞానము కలిగెను. సూర్య వరప్రభావనుచే అఖండ తేజస్సు కలిగెను. వేదవేదాంగములను అతి సల్ప సమయములో నేర్చుకొనెను. ఎక్కడ శ్రీరామనామ సంకీర్తన జరుగుతుందో అక్కడ హనుమంతుడు తిష్టవేసుకుని కూర్చుంటాడు. ఆయన హృదయఫలకముపై వెలసిన శ్రీసీతారాముల అనుగ్రహము మనకు కలుగుతుంది. ఎంత భక్తి శ్రద్ధలతో మనము హనుమంతుని పూజ చేస్తామో, అంతగా ఆంజనేయుని అనుగ్రహము మనకు కలుగుతుందనుటలో ఎటువంటి సందేహము లేదు. సూర్యుని వద్ద నవవ్యా కరణము నేర్చిన హనుమంతుడు సంగీతములో నారదుని, తుంబురుని మించినవాడు. జ్యోతిషంలోను, సాముద్రికంలోను అపారజ్ఞానము కలిగి ఇతరుల మనసును చదివే శక్తిసంపన్నుడు. అవతార మూర్తులైన సీతారాముల ఎడబాటుమయంలో, సముద్రమును లంఘించి, లంకకు చేరి, సీతాసాధ్విని కనుగొని శ్రీరామ ముద్రికను సీతాదేవికి, సీతాదేవి ఇచ్చిన చూడామణిని శ్రీరామునకు ఇచ్చి వారిని కలిపిన సంధానకర్త. సముద్ర వారధి నిర్మాత, లంకాదహన అజేయుడు. పవనతనయుని ఆశ్రయించినచో సమస్త దుఃఖములు తొలగి, సుఖసంతోషాలు కలుగుతాయి. భార్యాభర్తల మధ్య సయోధ్యకోసం ప్రతీమంగళవారము హనుమంతుని దర్శనము చేసుకుని, సుందరాకాండలోని 15వ మరియు 36వ సర్గలను పారాయణ చేసినచో అద్భుత ఫలితాలు కలిగి ఎడబాటుకు అవకాశం లేనివిధంగా అన్యోన్యత ఏర్పడుతుంది. రామస్యోపనిషత్తును పరిశీలించినచో హనుమంతుడు ఎంత గొప్ప తత్త్వవేత్తయో తెలియును. హనుమ మన మధ్యనే యున్నాడన్న సత్యమును గ్రహించిన తులసీదాసు మున్నగు మహాభక్తులు హనుమంతుని సాక్షాత్కారము చేసుకున్నారు. నేడు హనుమ జయంతి.

- డా. దేవులపల్లి పద్మజ

టీనేజీ పిల్లల్లో దుబారా ..

ఖర్చు నెలా తగ్గిం చాలో తెలియక తల్లిదండ్రులు సత మతమవు తారు. ప్రతి తల్లీ చిన్నప్పటి నుంచే పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవరచాలి అంటారు నిపుణులు. ఆదాయాన్ని బట్టే ఖర్చులుండాలన్న విషయం పెద్దవాళ్లకే కాదు, పిల్లలకూ తెలిసుండాలి. యుక్త వయసుకొచ్చేసరికి దీనిపై వారికి అవగాహన తేగలగాలి. మీరిచ్చే పాకెట్‌మనీ మొత్తం ఖర్చు చేయడానికి కాదన మొదటేచెప్పాలి. అందులో సగ భాగాన్ని పొదుపు చేసేలా ప్రోత్స హించాలి. దానివల్ల ప్రయోజ నాలేంటో, అత్యవసరానికి అదెలా ఉపయోగపడుతుందో వివరించాలి. ఈ అలవాటు ఖర్చులపై నియంత్రణ కోల్పోకుండా చేస్తుంది.

బాధ్యతలు తెలిసేలా... ఇంటి ఆర్థిక వ్యవహారాల్లో పిల్లలను భాగస్వాములను చేయాలి. అద్దె, నిత్యావసర వస్తువులు, కరెంటు.. ఇలా నెలకయ్యే మొత్తం ఖర్చును వివరంగా పుస్తకంలో పొందుపరిచి పిల్లల కివ్వాలి. మీకొచ్చే ఆదాయం, నెలవారీ ఖర్చులు పోగా మీరు చేసిన పొదుపు గురించి వారిని లెక్కించమనండి. మీరు వాటినెలా సమన్వయం చేస్తున్నారో చెప్పండి. సెలవు రోజుల్లో సరిపడినంత నగదు వారి చేతికిచ్చి.. ఒక నెల బడ్జెట్ బాధ్యత అప్పగించండి. కుటుంబ అవసరాలు సహా ఆ నెలలో వచ్చేపుట్టిన రోజులు లేదా పండుగలకయ్యే అదనపు ఖర్చును వారెలా సమన్వయం చేస్తారో చూడాలి. ఎక్కడైనా తడబడు తుంటే సూచన ల్వండి. ఇవన్నీ సర్దుబాట్లు తెలిసేలా చేస్తాయి.

ఆ గీత దాటకుండా.. స్కూల్, కాలేజీ తెరుస్తున్నప్పుడు దుస్తులు, బూట్లు వంటివి కొనడానికెళ్లేటప్పుడు ముందుగానే వారికి బడ్జెట్ ఇవ్వండి. అందులోనే అవసరాలన్నీ తీరేలా ప్రణాళిక వేసుకోమనండి. లెక్క దాటేస్తే.. ఆ డబ్బుల్ని వారి పొదుపు నుంచి తీసుకోమంటే సరి. జాగ్రత్తగా ఉంటారు. తమ కోసం దాచుకెఉన్న నగదును వినియోగించా లంటే వారిలో నియంత్రణ మొదలవు తుంది. వారి వద్ద పొదుపు చేసిన నగదు లేకపోతే తిరిగి తీర్చమని చెప్పి అప్పుగా ఇవ్వాలి. దాన్నెలా తీర్చాలో చెప్పాలి. మనీ మేనేజ్ మెంట్ నైపుణ్యాల అలవరుస్తా యవి. అంతేకాదు. వారు చేసే ప్రతి ఖర్చు రాయమంటే సరి. పునఃపరిశీలించు కోవడం ఎలానో తెలుస్తుంది. ★

అమ్మాయిలూ ఇవి పాటిస్తున్నారా?

చదువు, ఇతర వ్యక్తిగత పనుల హడావిడిలో పడిపోయి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోతే ఇటు శారీరకంగా, అటు మానసికంగా వివిధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. పైగా ఈ వేసవిలో నీటి ప్రభావం ఇంకాస్త ఎక్కువ ఉంటుంది. ఈ క్రమంలో కొన్ని టిప్స్ ఫాలో అయితే వేసవిలోనూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడిపేయచ్చు. మరి అవేంటో చూద్దాం..

ఆ నొప్పికి దూరంగా.. నెలసరి సమయంలో చాలామంది కడుపు నొప్పి, నడుంనొప్పి, ఒత్తిడి, చికాకు, ఇలా పలు రకాల సమస్యలతో సతమతమవు తుంటారు. అలాగని నీరస పడిపోతారు నడవడం, పరిగెత్తడం, ఆటలాడడం. వంటి వాటికీ ప్రాధాన్య మివ్వాలి. తద్వారా ఈ నొప్పుల నుంచి కాస్త ఉపశమనం పొందచ్చు. ఉత్సాంగానూ గడిపే యచ్చు. అలాగే ఎముకలు, వెన్నెముక, కండరాలు.. దృఢంగా మారడానికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి.

మచ్చలేని చర్మానికి... వేసవి వచ్చిందంటే చాలామంది చల్లటి పానీయాల్ని ఆశ్రయిస్తుంటారు. ఇందులోనూ ముఖ్యంగా బయటికి వెళ్లినప్పుడైతే ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. కానీ ఇవి శరీరానికి అస్సలు మంచివి కావు. కాబట్టి ఇంట్లో తయారు చేసుకొనే మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఇటు ఆరోగ్యానికి, అటు చర్మ ఆరోగ్యానికీ ఎంతో మంచిది. వీటితో పాటు కోకమ్ షర్బత్, ఆమ్ పన్నా, బెల్ షర్బతత్ వంటివి ఎక్కువగా తాగాలి. ఇవన్నీ శరీరంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు సహాయపడతాయి. అలాగే చక్కటి పోషణనందించి మచ్చలేని చర్మాన్ని సొంతం చేస్తాయి.

లేటుగా వద్దు.. చక్కటి ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని సొంతం చేసుకోవాలంటే తగినంత నిద్ర కూడా ఎంతో అవసరం. కాబట్టి ఎలాంటి ఒత్తిడి లేకుండా కంటి నిండా నిద్రపోవాలి. ఈ క్రమంలో ఎప్పుడూ లేట్ నైట్ పార్టీ లంటూ నిద్రను త్యాగం చేయకుండా రోజూ రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి. దీనివల్ల హార్మోన్ల స్థాయులు అదుపులో ఉంటాయి. అలాగే మెదడు పనితీరు మరింతగా మెరుగుపడుతుంది. రోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రకు కేటాయించడం వల్ల ఒత్తిళ్లు, ఆందోళనలకు దూరంగా ఉండచ్చు. తద్వారా ఇటు శారీరకంగా, అటు మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండవచ్చు. బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు. ★

చిట్కా

బ్రేక్ ఫాస్ట్‌లో పండ్లు పచ్చి కూరగాయలు ఆహారంగా తీసుకోండి. ఇవి ఆకలి మితంగా వుండటానికి జ్ఞాపకశక్తికి, చక్కని శరీరాకృతికి మంచి ఛాయ రావడానికి తోడ్పడుతుంది.

సేమ్యా కస్టర్డ్

కావలసిన పదార్థాలు

సేమ్యా: కప్పునెయ్యి: ఒక స్పూను
పాలు: నాలుగు కప్పులు చక్కెర: ఒకటిన్నర కప్పుకస్టర్డ్ పౌడర్: రెండు టేబుల్ స్పూన్లు కాజు, బాదం: అరకప్పు పండ్లముక్కలు: యాపిల్, అరటి పండు,దానిమ్మ గింజలు రెండు కప్పులు

తయారీ విధానం

ముందుగా బాణలి వేడిచేసి.. కొద్దిగా నెయ్యి వేసి సేమ్యా వేయించుకోవాలి. గిన్నెలో మూడు కప్పుల పాలు పోసి సేమ్యాను ఉడికించాలి. కాస్త ఉడికాక చక్కెరను కూడా కలుపుకోవాలి. మరో కప్పు పాలు విడిగా తీసుకుని కస్టర్డ్ పౌడర్‌ను అందులో వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని సేమ్యాలో పోయాలి. ఒక అయిదు నిమిషాలు ఉంచి కాస్త చిక్కబడ్డాక పొయ్యి మీద నుంచి దింపేయాలికాజు, బాదంపప్పులను ముక్కలుగా చేసి పెట్టుకోవాలి. అలాగే దానిమ్మ గింజలు ఒలిచి, మిగతా పండ్లను సన్నని ముక్కలా చేసిపెట్టుకోవాలి. ఈ తరిగిన పండ్లు,డ్రైఫ్రూట్స్‌ను చల్లారిన సేమ్యాలో వేసి కలపాలి. దీన్ని ఒక గంటసేపు ఫ్రిజ్‌లో పెట్టుకుంటే ఔతియ్యతియ్యగా, చల్లచల్లగా ఉండే సేమ్యా కస్టర్డ్‌ను ఆరగించేయొచ్చు! ★

పిల్లల్లో తరచూ చెవి ఇన్ఫెక్షనా..?

పసి తనంలో పిల్లలకు అప్పుడప్పుడూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అవి సాధారణమే అని తేలిగ్గా తీసుకుంటున్నారా.. కానీ అవి పిల్లల్లో భాషా నైపుణ్యాలు కొరవడేలా చేస్తాయని మీకు తెలుసా!

పసి పిల్లలు ముఖ్యంగా మూడేళ్ల లోపు వారిలో తరచూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటే.. వాటిని తేలిగ్గానతీసుకోవద్దని పరిశోధకులు చెబుతున్నారు. ఎందుకంటే అవి వారిలో తాత్కాలికంగా వినికిడి లోపించేలా చేసి, భాషా నైపుణ్యాలు మెరుగుపడకుండా చేస్తాయట. 5-10ఏళ్ల పిల్లలను పరిశీలించినప్పుడు వాళ్లలో మూడేళ్లలోపు ఎవరికైతే ఎక్కువ చెవి ఇన్ఫెక్షన్లు వచ్చాయో, వాళ్లలో పద ఉచ్చారణ సరిగా లేనట్లు గుర్తించారు. ఈ ఇన్ఫెక్షన్లు వారి కర్ణభేరిలో ఒక రకమైన ఫ్లూయిడ్ ఏర్పడేలా చేస్తాయట. ఇది శబ్దాలు వినపడకుండా అడ్డుకుంటుందట. అందుకే చెవి ఇన్ఫెక్షన్లు ప్రమాదకరమైనవనీ, గుర్తించిన వెంటనే చికిత్స చేయించాలనీ చెబుతున్నారు.



తెర

'నా వైఫ్ మిస్సింగ్' చిత్రం ప్రారంభం

వరుణ్ సందేశ్ హీరోగా కొమర మీడియా వర్క్స్ బ్యానర్ పై ఆహా సమర్పణలో శివ కంఠంనేని, ఆర్ వెంకటేశ్వర రావు నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ' నా వైఫ్ మిస్సింగ్'. ఇటీవలే నయనం వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్న స్వాతి ప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వంలో సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్ లో ఒక చక్కటి ప్రేమ కథగా ఈ చిత్రం రానుంది. ప్రవీణ్, మోహిత్, సత్య శ్రీ (జబర్దస్త్) తదితరులు కీలకపాత్రలు పోషించనున్నారు. సతీష్ కుమార్ ఎన్ఎస్ సినిమా టోగ్రఫీ చేయనున్న ఈ చిత్రానికి సాయి బాబు తలారి ఎడిటింగ్ చేస్తున్నారు. ఎన్నో చిత్రాలకు హిట్ మ్యూజిక్ అందించిన సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. ఉమర్జీ అనురాధ ఈ చిత్ర కథను అందించగా శ్రీనివాస్ మండల స్క్రీన్ ప్లే రైటర్‌గా ఉండగా ఆదిత్య భార్గవ్ డైలాగ్స్ అందిస్తున్నారు.ఇటీవలే ఈ చిత్రం పూజ కార్యక్రమాలతో ప్రారంభం కావడం జరిగింది. ఆహా బృందం స్క్రిప్ట్ అందించగా సీనియర్ నిర్మాత సి కళ్యాణ్ గారు మొదటి క్లాప్ కొట్టారు. నటుడు, నిర్మాత, ఫిలిం ఛాంబర్ సెక్రటరీ గౌరవనీయులు అశోక్ కుమార్ గారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా దర్శకుడు, జాతీయ అవార్డ్ గ్రహీత నీలకంఠ తొలి షాట్ కు దర్శకత్వం వహించారు. కాగా నేటి నుండి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్స్, మిస్ అయిన వైఫ్ ఎవరు? అనే విషయాలు చిత్ర బృందం క్రమంగా విడుదల చేయనుంది.

'పెద్ది' ట్రైలర్ మే 18న రిలీజ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ రూరల్ యాక్షన్‌స్పోర్ట్స్ డ్రామా ' పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌తో ఇప్పటికే స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ పోస్టర్లు, రెండు చార్ట్ బస్టర్ పాటలు, రెండు డిఫరెంట్ గ్లింప్స్ .. ప్రతి అప్‌డేట్‌కు అద్భుత మైన స్పందన లభించింది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన 'పెద్ది', జూన్ 4న పాన్‌ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుంది. ఓవర్సీస్ ప్రీమియర్లు జూన్ 3న జరగను న్నాయి.రిలీజ్ కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్న తరుణంలో చిత్ర నిర్మాతలు ఒక కీలక అప్డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న విడు దల చేయనున్నారు. ఇప్పట వరకు రామ్ చరణ్ పాత్రలోని రెండు షేడ్స్ చూపించిన టీమ్, ట్రైలర్‌లో సినిమా అసలు కథ, ప్రధాన పాత్రలను రివీల్ చేయను న్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రైలర్‌పై అంచనాలు మరింత పెరిగి పోయాయి. అంచనాలను మరింత పెంచుతూ విడుదలైన కొత్త పోస్టర్‌లో రామ్ చరణ్ పూర్తి స్థాయి 1960ల గ్రామీణ యువకుడి లుక్‌లో రైల్వే ట్రాక్‌పై నడుస్తూ కనిపిస్తున్నారు. విజువల్స్‌లోని ప్రతి చిన్న డీటైలింగ్ ఆ కాలాన్ని ఎంత సహజంగా, క్రియేటివ్‌గా రీక్రియేట్ చేశారో ఈ పోస్టర్ స్పష్టంగా చూపిస్తోంది. ఈ కొత్త గెటప్‌లో రామ్ చరణ్ అద్భుతంగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో 'పెద్ది సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ అసాధారణ వేగంతో సాగుతూ కొత్త రికార్డుల దిశగా దూసు కెళ్తున్నాయి. ఇంటర్నేషనల్ రిలీజ్ ను ప్రత్యంగిర సినిమాస్ నిర్వహిస్తోంది.



' పురుష'మే 22న విడుదల

బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు 'పురుష: సినిమాను నిర్మించారు. ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతోన్నారు. ఈ మూవీకి వీరు వులవల దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలను పోషించారు.ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా మే 22న రిలీజ్ కాబోతుందని ప్రకటిస్తూ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. .'పురుష' కోసం సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను ఇలా ఈ స్టేజ్ మీద నిల్చున్నానంటే దానికి మా నాన్న గారే కారణం. నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చిన వీరు అన్నకి థాంక్స్. నాకు యాక్టింగ్‌లో సపోర్ట్ చేసిన సప్తగిరి అన్నకి, కసిరెడ్డి అన్నకి థాంక్స్. సక్సెస్ ఫుల్‌గా ఈ మూవీని పూర్తి చేశాం. మా అందరినీ బాగా చూపించిన సతీష్ గారికి థాంక్స్. దర్శకుడు వీరు వులవల మాట్లాడుతూ.. 'పురుష' 'విషయంలో నాకు సపోర్ట్ చేసిన నిర్మాత కోటేశ్వరరావు గారికి థాంక్స్. ఈ జర్నీలో అండగా నిలిచిన మా కెమెరామెన్ సతీష్ గారికి థాంక్స్. పవన్ కళ్యాణ్ యాక్టింగ్‌కి ఆడియెన్స్ ఫిదా అవుతారు. ఈ సినిమాలో నటించిన సప్తగిరి గారు, కసిరెడ్డి, మా హీరోయిన్లకు థాంక్స్. సప్తగిరి మాట్లాడుతూ.. పురుష' సినిమా మొత్తం మా డైరెక్టర్ వీరూ పైనే ఆధారపడి ఉంది. మానుంచి మంచి నటనను రాబట్టుకున్నాడు. సినిమా ఎలా ఉంది.. స్క్రీన్ ప్లే ఎలా ఉంది అనేది తెలియాలంటే మే 22 వరకు వేయిట్ చేద్దాం..

నారా రోహిత్ రొమాంటిక్, కామెడీ చిత్రం

రోహిత్ నారా, చినిమిల్లి మణికుమార్, భరత్ చౌదరి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి ప్రొడక్షన్ నెం.5, ఆర్ఎన్23 స్టార్ డైరెక్టర్ కొరటాల శివ క్లాప్ తో గ్రాండ్ గా లాంచ్ హీరో రోహిత్ నారా తన తదుపరి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. కరణ్‌సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పితో కలిసి ఆయన చేస్తున్న ఈ కొత్త చిత్రం బ్యానర్‌కి ప్రొడక్షన్ నెం.5గా రూపొందుతోంది. ఆర్ఎన్23 ఫీల్‌గుడ్ రొమాంటిక్ కామెడీగా, ఆకట్టుకునే కుటుంబ భావోద్వేగాలతో ప్రేక్షకులను అలరించనుంది. భరత్ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ చినిమిల్లి మణికుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో పాటు పలువురు ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. ముహూర్తపు షాట్‌కు కొరటాల శివ క్లాప్ కొట్టి, మేకర్స్ కు స్క్రిప్ట్‌ను అందజేసి చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. క్రేజీ హీరోయిన్ నయన్ సారిక ఈ చిత్రంలో రోహిత్ నారాకు జోడీగా నటిస్తోంది. అలాగే నరేష్ జురీ, రోహిణి, సంపత్, అజయ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా హాస్యం, ప్రేమ, భావోద్వేగాలు, రిలేటబుల్ మూమెంట్స్‌తో ఆర్ఎన్23 రూపొందుతోంది.ఈ వినోదభరితమైన చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్‌ని త్వరలోనే మేకర్స్ వెల్లడించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో హీరో రోహిత్ నారా మాట్లాడుతూ..'అందరికీ నమస్కారం. లాంచింగ్ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ థ్యాంక్యూ. ఇది చాలా మంచి ఎంటర్‌టైనర్. టైటిల్, ఫస్ట్ లుక్ అన్నీ వచ్చినప్పుడు మీరందరూ చాలా ఎక్సైట్ అవుతారు. హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ.. చాలా ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమాఇది. నిర్మాత భరత్ చౌదరి మాట్లాడుతూ... రోహిత్ తో ఈ సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. యాక్టర్ నరేష్ వికే మాట్లాడుతూ.. నేను ఈ ఏడాది యాక్సప్ట్ చేసిన రెండో సినిమా ఇది ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు కొత్తదనం, మంచి ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అలాంటి సినిమా ఇది. అన్ని హంగులున్న సినిమా. ఇందులో నేను ఒక కీలక పాత్ర పోషిస్తున్నాను

వినోదభరితంగా 'రంగబలి'

సత్య, యోగి బాబు, పవన్ బసంశెట్టి, నాగార్జున రెడ్డి, నయవాయు చిత్రాలు, డ్రీమ్ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ నెం.1 గ్రాండ్‌గా లాంచ్, రెగ్యులర్ షూటింగ్ నేడు ప్రారంభం సత్య, యోగి బాబు ప్రధాన పాత్రలలో హిట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో పేరు పొందిన పవన్ బసంశెట్టి దర్శకత్వంలో ఓ కంప్లీట్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. ఈ ప్రాజెక్ట్‌ను నాగార్జున రెడ్డితో కలిసి పవన్ బసంశెట్టి స్వయంగా, నయవాయు చిత్రాలు, డ్రీమ్ మూవీ మేకర్స్ బ్యానర్ల పై నిర్మిస్తున్నారు. ఈ రెండు బ్యానర్లకు ఇది ప్రొడక్షన్ నెం.1. అధికారిక ప్రకటనతో పాటు, చిత్ర నిర్మాతలు గ్రాండ్ లాంచ్ ఈవెంట్ తో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో

మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి డైరెక్టర్ కిషోర్ తిరుమల క్లాప్ కొట్టారు. దర్శకుడు మహేష్ బాబు పి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకులు యధువంశీ, సందీప్ రాజ్ మేకర్స్‌కి స్క్రిప్ట్ అందించారు. సత్య, యోగి బాబులపై కీలక సన్నివేశాల చిత్రీకరణతో నేడు సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. తన తొలి చిత్రం ' రంగబలి'లో అలరించే రచనతో ప్రశంసలు అందుకున్న పవన్ బసంశెట్టి, ఇప్పుడు మరో పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి, సత్య, యోగి బాబుల అద్భుతమైన కామెడీ టైమింగ్ ని పూర్తిగా ఉపయోగించుకునేలా వారికి తగిన పాత్రలని తీర్చిదిద్దారు. సహజమైన హాస్యం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ఇద్దరు నటుల కలయికలో రాబోయే ఈ చిత్రం వినోదభరితమైన ప్రయాణంగా ఉండబోతోంది.

టి.డి.ప్రసాద్ వర్మ దర్శకత్వంలో కొత్త చిత్రం

పూజా కార్యక్రమాలతో టి.డి.ప్రసాద్ వర్మ దర్శకత్వంలో హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.1 లాంఛనంగా ప్రారంభం హన్ శివ్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టి.డి.ప్రసాద్ వర్మ దర్శకత్వంలో ఎన్. మహేశ్వరి, పి.జ్యోతి నిర్మిస్తోన్న కొత్త చిత్రం పూజా కార్యక్రమాలతో రోజున లాంఛనంగా ప్రారంభమైంది. అనురాగ్, సంతోష్, సాయి విక్రాంత్, అలీ, చమ్మక్ చంద్ర, ఆటో రాంప్రసాద్, ఫణి, వినీత రెడ్డి. ఈ కార్య క్రమంలో ప్రముఖ దర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డి, నిర్మాత కె.అచ్చిరెడ్డి, నటుడు అలీ, డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఫణి సహా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత కె.అచ్చిరెడ్డి క్లాప్ కొట్టగా, అలీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఎస్.వి.కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహిం చారు. ఈ సందర్భంగా..డైరెక్టర్ టి.డి.ప్రసాద్ వర్మ మాట్లాడుతూ అనురాగ్ హీరోగా.. ఎన్.మహేశ్వరి, పి.జ్యోతి నిర్మాతలుగా ప్రారంభమైన హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ చిత్రం ఓ డిఫరెంట్ కథాంశంతో ప్రేక్షకులను అలరించనుంది. ఈ సినిమా టీమ్‌ను ఆశీర్వదించటానికి వచ్చిన ఎస్.వి.కృష్ణారెడ్డికి, అచ్చి రెడ్డిగారికి, శ్రీనివాస రెడ్డిగారికి స్పెషల్ థాంక్స్ అలీగారు ఓ కీలక పాత్రలో మెప్పించనున్నారు. ప్రేక్షకులను ఆకట్టుకునే అన్నీ ఎలిమెంట్స్‌తో సినిమాను రూపొంది స్తున్నాం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తాం అన్నారు.హీరో మాట్లాడుతూ 'ప్రసాద్ వర్మగారు చెప్పిన పాయింట్ బాగా నచ్చింది. మంచి ప్రొడ్యూసర్ సపోర్ట్ దొరికింది. ఇందులో విలక్షణమైన పాత్రతో ఆడియెన్స్‌ను అలరించబోతున్నాను. అలీగారికి, ఎస్.వి.కృష్ణారెడ్డిగారికి, అచ్చి రెడ్డికి థాంక్స్ అన్నారు.సీనియర్ నటుడు అలీ మాట్లాడుతూ హన్ శివ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రాబోతున్న తొలి సినిమా.

ong-12_ong-12.qxd 5/11/2026 11:06 PM Page 1

విజయనగరం పార్లమెంట్ టిడిపీ కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమం

విజయనగరం, మే 11 ప్రభాతవార్త

విజయనగరం, అయ్యన్నపేట వద్ద నూతనంగా నిర్మించబడనున్న విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున మరియు విజయనగరం పార్లమెంటరీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్న విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు నారా లోకేష్ ఆదేశాలతో ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గాలలో హెడ్ క్వార్టర్‌లో నూతన టిడీపీ కార్యాలయ భవనాన్ని నిర్మించాలనే పార్టీ అధిష్టానం సూచనలు మేరకు టీడీపీ పార్టీ నవనిర్మాణ ప్రగతికై, కార్యకర్తల, నాయకుల కార్యకలాపాలుపై విజయనగరం హెడ్ క్వార్టర్‌లో పార్టీ నూతన కార్యాలయం నిర్మించుకోవడం చాలా సంతోషంగా, భావోద్వేగంగా ఉండడంతోపాటు అదే సమయంలో టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు విజయనగరం జిల్లా టీడీపీ పార్టీకి కేంద్రంగా ఉన్న పూసపాటి అశోక్ గజపతిరాజు దశాబ్దాలుగా పార్టీకి నిష్పక్షపాతంగా అనేక సేవలు చేయడంతో పాటు, పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, ఎంతోమంది ప్రజాప్రతినిధులను పార్టీకి పరిచయం చేస్తూ ముఖ్యంగా పార్టీ కార్యకలాపాలకు వారి నివాసముంటున్న బంగ్లాను కార్యాలయంగా వాడుకోవడానికి అవకాశం ఇస్తూ, పార్టీ శ్రేణులు అందరికీ నీడనిచ్చిన అశోక్ బంగ్లా నుండి పార్టీ కార్యాలయం నూతనంగా నిర్మించుకోవడం బాధగా ఉన్నప్పటికీ, మారుతున్న పరిస్థితులు దృష్ట్యా కార్యకర్తల,నాయకుల సౌలభ్యం కొరకై రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల ఆకాంక్షల నిమిత్తం పార్టీ అధిష్టానం నిర్ణయాలు మేరకు ప్రతీ జిల్లా హెడ్ క్వార్టర్‌లో పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత ప్రజలకు చేరువ చేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా కార్యరూపం దాల్చేటట్లు జిల్లా పార్టీ శ్రేణులు అందరూ నవనిర్మాణ భవనంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, శాసనసభ్యులు కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కే కే రంగారావు, (బేబీనాయన), ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఐడి వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి: వలిరెడ్డి

చీపురుపల్లి మే 11 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చీపురుపల్లి నియోజకవర్గం లో చేపట్టిన వైఎస్ఆర కాంగ్రెస్ పార్టీ ఐడి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతను పూర్తి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసు నాయుడు సోమవారం నాడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బొత్స సత్యనారాయణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర పిఏసి సభ్యులు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) వైస్సార్ పార్టీ యువ నాయకులు బొత్స అనూప్ ఆదేశముల మేరకు నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో జరుగుతున్న ఐడి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతను పూర్తి చేయాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సారథులో చీపురుపల్లి, గరివిడి, గుర్ల మరియు మెరకముడిదాం మండలముల వారికి, అలాగే అన్ని క్లస్టర్ ఇంచార్జిలకు మరియు డివిజనల్ ఇంచార్జిలు నాయకులు ఐడి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పార్టీ అధిష్టానం నుండి అందిన ఐడి వెరిఫికేషన్ ప్రక్రియ చాలా వెనుకబడి ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా పనిని పూర్తి చేయాలని వివరించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో నియోజకవర్గంలో వెనుకబడి ఉన్నందున ప్రతి ఒక్కరూ వేగవంతం చేయాలని కోరారు. అందరూ అనుబంధ విభాగాలు కమిటీలు ప్రక్రియను పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఎటువంటి అనుమానాలు ఉన్న గరివిడి క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎనిమిది మంది ఎంపిక

చీపురుపల్లి, మే 11, ప్రభాతవార్త

చీపురుపల్లిలోని శ్రీనివాస జూనియర్ కళాశాలలో ఉత్సాహంగా నిర్వహించిన జిల్లాస్థాయి15 చదరంగ పోటీల లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు ఎస్సై ఎల్ దామోదర్ రావు సోమవారం నాడు విద్యార్థులను అభినందించారు. చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో అండర్ 15 జిల్లాస్థాయి చదరంగ పోటీలు జరిపిలా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది విద్యార్థులు ఈ సెలక్షన్లలో పాల్గొన్నారు. వీరిలో ఓపెన్ కేటగిరి లో నలుగురు, మరియు బాలికల విభాగంలో నలుగురు చొప్పున మొత్తం ఎనిమిది మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు జూన్ 13 మరియు 14 వ తేదీలలో గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు చీఫ్ ఆర్బిటర్‌గా ఏ డి ఎ ఎస్ వి. ప్రసాద్ వ్యవహరించారు. పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజేతలకు చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులలో విజయనగరముకు చెందిన ఎస్ వి జె కృష్ణ మనోహర్, నెల్లిమర్లకు చెందిన ఆర్ ప్రేమ కుమార్, సారిక గ్రామానికి చెందిన ఎం ఓంకార్, విజయనగరానికి చెందిన అనురాగ్ విశ్వాస్, మరికొందరు పాల్గొన్నారు.

అమరావతి రైతులు ముద్దా జిందాల్ రైతులు వద్దా..

- ఇదేనా సమన్యాయం ఎమ్మెల్సీ ఆవేదన..

శృంగవరపుకోట, మే 11, ప్రభాతవార్త

అమరావతి రైతులు ముద్దని జిందాల్ రైతులు వద్దని ప్రభుత్వం చిన్న చూపు చూడడం సమన్యాయం పాటించకపోవడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం మండలంలోని బొడ్డవరలో ఎమ్మెల్సీ నివాసంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిందాల్ రైతులు ఉద్యమం ప్రారంభించి దాదాపు ఏడాది కావస్తోంది. అయినా ఇప్పటి వరకు జిందాల్ యాజమాన్యం,ప్రభుత్వం గాని స్పందించకపోవడం అన్యాయమన్నారు. రాజధాని పేరుతో అమరావతి రైతులకు ప్రభుత్వం న్యాయం చేసిందని మరి జిందాల్ సంస్థ పరిశ్రమ పేరిట ఎస్సీ,ఎస్టీ, బీసీ రైతులు నుంచి వేల ఎకరాల భూములు తీసుకుని పరిశ్రమ ఏర్పాటు చేయకుండా మోసం చేసిందని మరి ప్రస్తుతం ఉన్న అదే ప్రభుత్వం జిందాల్ రైతులకు ఎందుకు న్యాయం చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా స్థాయి అధికారులు రైతులకు న్యాయం చేయకపోవడం వెనుక ఏదో దురుద్దేశ్యం ఉందని బావించాల్సి వస్తుందన్నారు. జిందాల్ సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేయలేనప్పుడు రైతులకు భూములు అప్పగించాలని లేకపోతే తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులలో ఎక్కువగా ఎస్టీ రైతులు ఉన్నారని అందువలన ఈవిషయమై ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎస్టీ కమిషన్ కూడా రైతులకు అనుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఇటు జిందాల్ యాజమాన్యం అటు ప్రభుత్వం రైతులకు తగిన న్యాయం చేయక పోవడంతో కోర్టును కూడా ఆశ్రయించామని రైతులకుకోర్టు ద్వారా త్వరలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

రుణాలు మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

పాచిపెంట మే 11, ప్రభాతవార్త

వెలుగు ద్వారా మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలు స్త్రీ నిధి, సిఐఎఫ్ ఉన్నతి పీఎంఈజిపి, పి ఎం ఎఫ్ ఈ నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం రెడ్డి శ్రీరాములు తెలిపారు. మండలంలో కోటికి పెంట క్లస్టర్ మడవలసలో సోమవారము మహిళా సంఘాల సభ్యులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధులు కోసం అవసరమైన సభ్యులకు రుణాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. 2026 27 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాల్లో అవసరమైన సబ్యులకు అప్పు కావాలంటే స్త్రీ నిధి, సిఐఎఫ్, ఉన్నతి, పిఎంఈజిపి, పి ఎం ఎఫ్ ఈ, బ్యాంక్ లింకేజ్ పథకాలలో రుణాలు పొందవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

మాజీ నేరస్థలతో మమేకమైన డి.ఎస్.పి గోవిందరావు

: నేరవృత్తికి దూరమైతే కేసులు ఉండవు

తెర్లాం, మే 11 (ప్రభాతవార్త)

మాజీ నేరస్తులు దొంగతనాలు నేరాలు కు పాల్పడకుండా వాటికి దూరమైతే మీపై ఉన్న కేసులు ఎత్తివేస్తామని బొబ్బిలి డిఎస్పి గోవిందరావు ఆదేశించారు. సోమవారం సుందరాడ మాజీ నేరస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ నేరస్తులతో మమేకమై వారికి నేర ప్రవృత్తికి దూరంగా ఉండి ఉండాలని మానవ జీవనంలో సహజీవన మార్గాన్ని ఎంచుకోవాలని అలా మీ జీవితాలను మార్చుకోవాలని ఆయన మరోసారి సూచించారు .మీలో పరివర్తన కలగాలని అందుకు మీ కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఎటువంటి దొంగతనాలకు పాల్పడకుండా కష్టపడి పని చేసుకుంటే అందరితో కలిసిమెలిసి జీవించే విధంగా వ్యవహరిస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను వినియోగించుకొని మంచి జీవనం సాగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా బొబ్బిలి రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ నేరస్తులు మీపై ఉన్న నేర చరిత్రను రూపుమాపే దిశగా మీ సహజీవనం సాగించాలని ఆయన సూచించారు .అదేవిధంగా పలు విషయాలు మాజీ నేరస్థులకు సూచించారు ఈ సందర్భంగా ఎవరైతే నేర నేరానికి నేర చరిత్రకు దూరంగా ఉంటారో వారిపై రౌడీషీట్లు గాని ఎ లాంటి కేసులు గాని నమోదు చేయమని మరొకసారి సూచించారు ఈ సందర్భంగా వారితోపాటు గ్రామ పెద్దలు మాజీ నేరస్తులు పాల్గొన్నారు.

ఆర్.సి.ఎంలో దివ్య బలిపూజ

మక్కువ మే 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల పరిశుద్ధ ఫాతిమామాత మహోత్సవం రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చ్ విద్యుత్ కాంతులతో సిద్ధం చేయబడింది. విచారణ మహోత్సవంలో భాగంగా ఈ నెల 13వ తేదీ బుధవారం ముఖ్య అతిధులు మహా ఘనత ఉడుమల బాల విశాఖ అతి మెత్రనుల చే పరిశుద్ధ దివ్యబలి పూజ జరుగుతుందని అని చర్చి పెద్దలు తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం అవుతాయని ఇతర గురువుల తో రోమన్ క్యాథలిక్ మిషన్ మక్కువ విచారణ కర్తల ఆధ్వర్యంలో ఫాదర్ ఎండవ.నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి.

మై టిడిపి యాప్ వినియోగంలో రాష్ట్ర స్థాయిలో 20వ స్థానం

- పట్టణ కార్యదర్శి వెంకటేష్‌ని అభినందించిన ఎమ్మెల్యే

పార్వతిపురం, మే11, ప్రభాతవార్త

మైటిడిపి యాప్‌లో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను, సంక్షేమ పథకాల ప్రచారాన్ని, తదితర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడంలో ముందంజలో ఉండడంతో టిడిపి పార్వతీపురం పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్ ను అభినందిస్తూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నుంచి అభినందన పత్రం వచ్చింది. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో 20వ స్థానంలో ఉండడంతో స్వయంగా నారా లోకేష్ గోల్డెన్ సైకిల్ మొమెంటో, పసుపు రంగు కలర్ షర్టు పోస్టల్‌లో పంపించారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా మజ్జి వెంకటేష్ కు గోల్డెన్ సైకిల్ మొమెంటో, షర్టును అందిస్తూ ఎమ్మెల్యే ఆయన్ను అభినందించారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని మైటిడిపి యాప్ లో అప్లోడ్ చేసి రాష్ట్రస్థాయిలో పార్వతీపురం నియోజకవర్గ అభివృద్ధిని చాటి చెప్పడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్రస్థాయి టాప్ 10లో మన నియోజకవర్గ ఉండేవిధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పలువురు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మజ్జి వెంకటేష్‌ను అభినందించారు.

జనాభా గణనలో జిల్లా అగ్రస్థానం: కలెక్టర్ డా ఎన్ ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, మే 11, ప్రభాతవార్త:

భారత జనాభా గణన-2026 ప్రక్రియలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జనాభా గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో "సెల్ఫ్ ఎన్యుమరేషన్" ప్రక్రియలో ఇప్పటికే 15 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామని తెలిపారు. అలాగే ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న "హౌస్‌హోల్డ్ ఎన్యుమరేషన్" కార్యక్రమంలో కూడా జిల్లా ముందంజలో ఉందన్నారు. జనాభా గణనలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించి 33 ప్రశ్నలతో కూడిన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంపీపీ గేదెల

లక్కవరపు కోట, మే 11, ప్రభాతవార్త

మండలం లోని చందులూరు గ్రామం లో కూటమి ప్రభుత్వం వచ్చాక అధికార పార్టీ కీ చెందిన వారు అవసరం లేకున్నా పంచాయతీ అనుమతి తో సంబంధం లేకుండా వారికి నచ్చిన చోట నచ్చినట్టు పనులు చేసి ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేయడంతో పాటు చేయని పనులు చేసినట్లు చూపిస్తూ లక్షల్లో నిధులు స్వాహా చేసారని ఆరోపిస్తూసోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎంపిటీసీ కిషోర్ కుమార్ ఇతర వైసీపీ నాయకులు పిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు ఎల్ కోట లో విలేకరుల తో మాట్లాడుతూ మూడు కోట్లు వరకు ప్రజా ధనం నిరూపయోగంగా ఖర్చు చేసి పెద్ద కుంభ కోణం కీ పాల్పడ్డ అధికారులు సంబందిత కాంట్రాక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ కీ సాక్ష్యదారాలు తో విన్నవించడం జరిగింది అని తెలిపారు పంచాయతీ తీర్మానం తీసుకోకుండా పనులు చేసే సంస్కృతి కీ కూటమి ప్రభుత్వం లోని కొందరు నాయకులు తెర తీశారు అని దీనికి అధికారులు కొమ్ము కాయడం సిగ్గు చేటు గా ఎంపీపీ పేర్కొన్నారు మండలం లో అన్ని చోట్ల ఇలాగే వారికి నచ్చినట్టు పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారు అని అలాగే పనులు చేయకుండా కూడా డబ్బులు తీసుకోవడం దానికి పంచాయతీ రాజ్ అలాగే ఉపాధి హామీ అధికారులు సహకరించడం పట్ల అయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు 21 లక్షలు కుంభ కోణం ఒక్క గ్రామం లో జరిగితే మండలం మొత్తం లో ఇంకెంత జరిగిందో నిజాయితీ గా విచారణ చేస్తే తెలుస్తుంది అని అన్నారు 4 కోట్లు విలువ చేసే పనులకు గాను 2.19 కోట్లు బిల్లులు ఎటువంటి విచారణ నాణ్యత పై చేయకుండా ఇప్పటికే చెల్లించిన అధికారుల తీరును ఎంపీపీ తప్పు బట్టారు ఇప్పటికే 21 లక్షలు రికవరీ చేయాలి అని డ్వామా ఏ పి డి విచారణ సందర్భంగా అధికారులను ఆదేశించారు అని ఇలా తప్పులు చేస్తూ లక్షలు కాజేసే వారి పై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చి నట్లు ఎంపీపీ తెలిపారు ఈ కార్యక్రమం లో చందులూరు ఎంపీటీసీ కిషోర్ కుమార్ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో శ్రీ కుండలపోలమ్మ తల్లి విగ్రహప్రతిష్ట

- మాజీ డిసీఎం పీడిక.రాజన్నదొర ప్రత్యేక పూజలు

సాలూరు, మే 11, ప్రభాతవార్త

సాలూరు పట్టణ 25వ వార్డు బంగారమ్మ పేటలో నూతనంగా నిర్మించిన శ్రీ కుండలపోలమ్మ తల్లి గుడిలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని కమిటీ వారు ఎంతో వేడుకగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారి విగ్రహప్రతిష్ట చేయగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పూజలు అనంతరం శ్రీ కుండల పోలమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు. అంతేకాకుండా గుడి ప్రాంగణంలో రాజన్నదొరకు అక్కడ స్థానికులు దుశ్శాలువతో సత్కరించి వారి అభిమానం చాటుకున్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మాజీ కౌన్సలర్ ఎస్. ఈశ్వరరావు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జెవివి విజ్ఞాన ఫలితాలు సామాన్య ప్రజల చెంతకు చేర్చాలి

గరివిడి మే,11 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక శాస్త్ర విజ్ఞాన ఫలితాలు సామాన్య ప్రజానీకం చెంతకు చేర్చాలని జెవివి బాధ్యులు ఏ సత్య శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎం.వి ఎం వెంకట రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజ్ గోపాల్ అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు సమావేశం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు చైతన్య చకితులను చేసే ఉద్దేశ్యంతో పనిచేసే శాస్త్ర విజ్ఞాన ఫలితాలుసామాన్య ప్రజలు వద్దకు తీసుకువెళ్లే బాధ్యత జెవివి బాధ్యులుదేనన్నారు. రాబోయే మూడు నెలల భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహణ,పర్యావరణ పరిరక్షణ,వేసవిలో నిర్వహించే విజ్ఞాన, వినోదాత్మక కార్యక్రమాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

ప్రతీ ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

రామభద్రపురం, మే 11, ప్రభాతవార్త

సమాజంలో ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలో ఆదివారం లక్ష్మీజాకరమ్మ తల్లి ఆలయ శిఖర ప్రతిష్టా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీజాకరమ్మతల్లి ఎంతో పరమపవిత్రమైన దేవతని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలను కాపాడుతున్న జాకరమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని అన్నారు. ఈ ఆలయాన్ని నిర్మించిన త్రిపురనేని విజయచౌదరిని ఆయన అభినందించారు. అనంతరం జాకరమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మడక తిరుపతినాయుడు, కర్రోతు తిర పతిరావు, ముల్లు రాంబాబు, గ్రామ పెద్దలు బంగారు రాంబాబు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంతంలో పెద్ద ఎత్తున అన్నసమారాదన నిర్వహించారు.

శ్రీ హనుమాన్ బైక్ ర్యాలీ జయప్రదం చేయండి

బొబ్బిలి, మే 11, ప్రభాతవార్త

నేడు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించను న్నామని ఎమ్మెల్యే బేబీ నాయన తెలియజేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఆట ఎంతో ఘనంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా బొబ్బిలి రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభించి బొబ్బిలి పురవీధుల్లో రాలీగా వెళ్లి పాత బొబ్బిలి హనుమాన్ ఆలయం వద్ద ముగించడం జరుగుతుందని అన్నారు హిందూ బంధువులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు

రహదారి భద్రతా నియమాలు పాటించాలి: ఎస్సై

మక్కువ. మే 11, ప్రభాతవార్త

మండలంలో కాశీపట్నం పరిసర ప్రాంతాల్లో ఎస్సై ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలు మైనర్ల కు ఇవ్వడం వలన వాహన యజమానుల పైన కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనాలు నడిపే వాహన చోదకులకు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు.

రహదారిని మరమ్మత్తు చేయాలి గ్రీవెన్సులో కలెక్టర్‌కు ఫిర్యాదు

నెల్లిమర్ల, మే 11, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని సారిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రహదారి కుంగిపో తోందని, వెంటనే బాగు చేయాలని జిల్లా కలెక్టర్ కు పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. నగర పంచాయతీ పరిధిలోని తొంపలపేట జంక్షన్ నుంచి కుమిలి కాలువ గట్టుపై వెళ్లే తారురోడ్డు ఇప్పటికే పలుచోట్ల కుంగిపోయిందని తమ ఫిర్యాదు లో పేర్కొన్నారు. గట్టిగా వర్షాలు కురిస్తే రోడ్డు కాలువలోకి కొట్టుకుపోయే ప్రమాదముంద న్నారు. అలా జరిగితే బృందావన్ వ్యాలీ కాలనీ, జగ్గరాజు పేట, నీలంరాజుపేట, కుదిపి, సారిపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని చెప్పారు. అలాగే జంక్షన్ నుంచి బృందా వన్ కాలనీ వరకు వీధిలైట్లు లేకపోవడంతో చీకటి పడ్డాక రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో రాత్రి వేళల్లో గంజాయి, మద్యం సేవిస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి, శిథిల రహదారిని బాగు చేయా లని, వీధిలైట్లు వేయాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో జేకే పాథక్ తదితరులు ఉన్నారు.

నేడు స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతీ వేడుకలు

సాలూరు, మే 12, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాలు ఇంకా విగ్రహాలవద్ద హను మాన్ జయంతి సందర్భంగా కమిటివారు అలాగే భక్తులు ఎంతో భక్తితో వేడుకగా నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా కళ్యాణ వెంకటేశ్వర ఆలయప్రాంగణంలో ఉన్న దాసఆంజ నేయస్వామికి ప్రత్యేక పూజలు,పంచామృతం అభిషేకాలు నిర్వహిస్తారు. అలాగే ప్రజలు, భక్తులు అభిషేకాలు చేసేవారు తేనె,నెయ్యి ఇంకా పాలు,పెరుగు అలాగే స్వామికి ఇష్టమైన తమలపాకులు,గులాబీ మాలలు సమర్పించి పూజలో పాల్గొనవచ్చు. అంతేకాకుండా ఆంజ నేయ స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి తరిస్తారని ఆలయకమిటీ కోరారు.

హైవే డిమాండ్లు సానుకూలం

కొత్తవలస, మే11, ప్రభాతవార్త

రాయపూర్ టు విశాఖపట్నం నేషనల్ హైవే ప్రధానమైన మూడు డిమాండ్లు, చెరువు చుట్టూ రోడ్డ వెడల్పునకి ఒప్పుకున్నా రైతు నాయకుడు సింగంపల్లి గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రెండు డిమాండ్ కొండ నుంచి వచ్చే నీరు చెరువులోకి 20 అడు గుల డ్రైనేజీ పైనుంచి కి వచ్చినంతవరకు చేస్తానని ఒప్పుకున్నారు. అని మూడో డిమాండ్లో డబ్బులు రైతులకి ఇవ్వాల్సిందిగా అడగ్నడ జరిగింది. దానికి హైవే మేనేజర్ ఒప్పుకున్నా విలేజ్ కి సంబంధించి సమస్యను వెంటనే క్లియర్ చేస్తామని ఒప్పుకోవడం జరిగిందిని గణేష్ టెలిపార్. ఈ కార్యాక్రామమ్లో షేక్ సిధు, గాడి అప్పారావు, అప్పారావు పాల్గొన్నారు.

కరాటేలో ఉచిత శిక్షణ ప్రారంభం

నెల్లిమర్ల, మే 11, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీరామకృష్ణ ధ్యాన మందిరంలో కరాటేలో ఉచిత శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. 8 సంవత్సరాలు పైబడిన చిన్నారులకు కరాటే మాస్టర్ కాళ్ళ మహేష్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బాలికలకు స్వీయరక్షణ చాలా అవసరమన్నారు. నెల రోజుల పాటు కరాటేలో మెళకువలు నేర్పిస్తామని చెప్పారు. ఉచిత శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. శ్రీరామకృష్ణ సేవాసమితి కార్యదర్శి జగన్నాథరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

వారపు సంతలో సైబర్ నేరాలపై అవగాహన

కురుపాం, మే 11, ప్రభాతవార్త

సైబర్ నేరాలు ఇటీవల అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీలకంఠాపురం ఎస్సై నీలకంఠారావు అన్నారు. సోమవారం నీలకంఠాపురం వారపు సంతలో ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. కురుపాంలో ట్రాఫిక్ రూల్స్ పై ఆటోలో ప్రచారం. కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు చట్టాల పైన ప్రజలకు ఆటోపై ప్రచారం చేసి అవగాహన కల్పిస్తున్నామని కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు అన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలను రైతులు వినియోగించుకోవాలి

దత్తిరాజేరు మే 11, ప్రభాతవార్త

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వ్యవసాయ పరికరాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందమ్మ తెలిపారు. మండలానికి 15 20 లక్షలు వివిధ కేటగిరిలో రాయితీ లభిస్తుందని అన్నారు ఎస్సీ ఎస్టీ చిన్న సన్నకారు మహిళారైతులకు యూనిట్ ధరపై 50 శాతం వరకు ఇతర రైతులకు 40శాతం వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు. అర్హులైన రైతులు వెబ్సైట్ ద్వారా లేదా సమీప రైతు సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, రైతులు అవకాశాన్ని సద్విని చేసుకోవాలని వ్యవసాయ యాంత్రికరణ ఉత్పాదకతను పెంపొందించుకోవాలన్నారు.

ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ సన్‌రైజింగ్

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్.. సొంతగడ్డపై ఇరగదీసింది. సొంతగడ్డ ఇచ్చిన విజయాల బూస్టింగ్‌తో హైదరాబాద్ వెలుపల జరిగిన మ్యాచ్ ల్లోనూ విజయాలు అందుకుంది. ఉప్పల్ స్టేడియం ఈ సీజన్‌లో లక్కీగా నిలిచింది. 6 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు అందుకుంది. ఇక హైదరాబాద్ వెలుపల సన్‌రైజర్స్ ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడితే మూడిం టిలో నెగ్గింది. ఇంటా బయటా రెండేసి పరాజయాలు ఎదుర్కొంది. నేటి మ్యాచ్‌తో కలుపుకుని మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, అందులో ఒకటి ఉప్పల్ స్టేడియంలో, రెండు హైదరాబాద్ వెలుపల ఆడ నుంది. ఈ మూడింటిలో రెండు నెగ్గినా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్లే ఆఫ్ బెర్త్ ఖాయం.

1 **చిన్నస్వామి స్టేడియం బెంగళూర్**
ఫలితం : 6 వికెట్ల తేడాతో ఓటమి
ఆర్సీబీ-203/4, ఎస్ఆర్‌హెచ్ -201/9

2 **ఈడెన్ గార్డెన్స్ కోల్‌కతా**
ఫలితం: 65 పరుగుల తేడాతో విజయం
ఎస్ఆర్‌హెచ్-226/8, కేకేఆర్-161

3 **ఉప్పల్ స్టేడియం హైదరాబాద్**
ఫలితం: 5 వికెట్ల తేడాతో ఓటమి
ఎస్ఆర్‌హెచ్- 156/9, లక్నో-160/5

4 **న్యూ చండీఘర్ స్టేడియం**
ఫలితం: ఆరు వికెట్ల తేడాతో ఓటమి
ఎస్ఆర్‌హెచ్ -219/6, పంజాబ్-223/4

5 **ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్**
ఫలితం: 57పరుగుల తేడాతో విజయం
ఎస్ఆర్‌హెచ్-216/6, రాజస్థాన్- 159

6 **ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్**
ఫలితం: పది పరుగుల తేడాతో విజయం
ఎస్ఆర్‌హెచ్- 194/9, సీఎస్‌కే -184/8

7 **ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్**
ఫలితం: 47 పరుగుల తేడాతో విజయం
ఎస్ఆర్‌హెచ్-242/2, ఢిల్లీ- 195/9

8 **సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం, జైపూర్**
ఫలితం: 5వికెట్ల తేడాతో విజయం
రాజస్థాన్-228/6, ఎస్ఆర్‌హెచ్ 229/4

9 **వాంఖడే స్టేడియం, ముంబై**
ఫలితం: 6 వికెట్ల తేడాతో విజయం
ముంబై -243/5, ఎస్ఆర్‌హెచ్-249/4

10 **ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్**
ఫలితం: 7 వికెట్ల తేడాతో ఓటమి
ఎస్ఆర్‌హెచ్-165, కేకేఆర్: 169/3

11 **ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్**
ఫలితం: 33 పరుగుల తేడాతో విజయం
ఎస్ఆర్‌హెచ్-235/4, పంజాబ్-202/7

టాప్-2 కోసం టఫ్ ఫైట్

ఆమ్మాదాబాద్‌లో నేడు గుజరాత్ టైటాన్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్

ఆమ్మాదాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్ణ యాత్మక దశకు చేరుకుంది. ప్లే ఆఫ్ బెర్త్ దక్కిం చుకోవాలంటే ఇక ఇక్కడి నుంచి అన్ని జట్లకే గెలుపే పరమావధిగా మారింది. ఈ పరిస్థితుల్లో 14పాయింట్లతో పాయింట్లపట్టికలో రెండోస్థానం లో సన్‌రైజర్స్ హైదరాబాద్..నేడు కీలక మ్యాచ్ ఆడనుంది. ఆమ్మాదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. సొంతగడ్డపై విక్టరీతో ఆమ్మాదాబాద్ వచ్చిన పాట్ కమిన్స్ సేన... ఇక్కడా గెలుపుతో ప్లే ఆఫ్ బెర్త్ ఖాయం చేసుకోవాలన్న పట్టుదలతో ఉంది.

శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటా న్స్ ఈ సీజన్‌ను నెమ్మదిగా ప్రారంభించినప్ప టికీ... రాజస్థాన్ రాయల్స్‌పై 77పరుగుల భారీ విజయంతో సహా వరుసగా నాలుగు విజయా లతో పుంజుకుంది. ఫుల్‌జోష్‌తో సొంతగడ్డపై మ్యాచ్‌కు సిద్ధమైంది. గుజరాత్ ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో సమవుత్యంగా ఉంది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ చక్కని ఫామ్ లో ఉన్నారు. ఇద్దరూ గుజరాత్‌కు ఫ్లయింగ్ స్టార్ట్ లు అందిస్తున్నారు. మరోసారి అలాంటి శుభారం భం లభిస్తే గుజరాత్‌కు తిరుగుండదు. ఇక మిడిల్ ఆర్డర్‌లో జోస్ బట్లర్, వాషింగ్టన్ సుందర్‌లపైనే ఎక్కువగ ఆధారపడుతోంది. ఈ నలుగురిలో ఇద్దరూ విఫలమైనా బ్యాటింగ్ పేకమేడను తలం స్తోంది. వారి బౌలింగ్ దళం కూడా అంతే పటి ష్టంగా ఉంది. హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ మహ మ్మద్ సిరాజ్, రబడ పవర్ ప్లేలోనే వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్ల పతనాన్ని శాసిస్తున్నారు. మధ్య ఓవర్లలో రషీద్ ఖాన్ మ్యాచ్ మలుపు తిప్పే స్పెల్స్ చక్కగా తోడవుతున్నాయి.

ఇక పంజాబ్ కింగ్స్‌పై 4 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు సాధించి, 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం ద్వారా ఆరేంజ్ ఆర్మీ సరైన సమయంలో సరైన లయను అందుకుంది. ఇది సన్‌రైజర్స్ బ్యాటింగ్ సామ ర్థ్యాన్ని స్పష్టం చేస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిక్ క్లాసెన్‌లతో కూడిన టాప్‌ఆర్డర్ ఫైరింగ్‌లో ఉంది. అత్యంత విధ్వంసకర బ్యాటింగ్ యూనిట్లలో ఒకటిగా చాటుకుంది. అత్యంత దూకుడు వల్లే ఈ సీజ న్‌లో సన్‌రైజర్స్ 200 ప్లస్ స్కోర్లు సాధిస్తూ వస్తోంది. ముంబై ఇండియన్స్‌పై అత్యధికంగా 249 పరుగులతో సహా ఏకంగా ఎనిమిది సార్లు 200 ప్లస్ స్కోర్లు చేసింది. స్లాగ్ ఓవర్లలో సూపర్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తన బ్యాటింగ్‌తో మెస్మరైజ్ చేస్తున్నాడు. సన్‌రైజర్స్ ఓడిన మ్యాచ్‌లన్నీ దాదాపు బ్యాటింగ్ వైఫల్యం తోనే. నిర్లక్ష్యం దరిచేరకుండా బ్యాటింగ్ కొనసా గిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. బౌలింగ్ దళం ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలో ఉంది. గాయం కారణంగా మొదటి అర్ధ భాగానికి దూరమైన కమిన్స్..తిరిగి జట్టులో చేరిన తర్వాత బౌలింగ్ అటాక్ బలంగా మారింది. శ్రీలంకన్ పేసర్ మలింగ ఈసీజన్‌లో అద్భుతంగా బౌలింగ్ చేస్తూ ప్రతి మ్యాచ్‌లో వికెట్లు అందిస్తున్నాడు. యంగ్ పేస్ గన్ సాకిబ్ హుస్సేన్ అదనపు బలంగా మారాడు. శివంగ్ కుమార్, రవిచంద్రన్ రూపంలో స్పిన్ వేరియేషన్ ఉంది.

హెడ్ టు హెడ్

సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ పైచేయిగా ఉంది. ఇరుజట్లు ఏడు మ్యాచ్‌ల్లో తలపడితే గుజరాత్ అయిదింటిలో నెగ్గింది. సన్‌రైజర్స ఒకే ఒక మ్యాచ్ 2022లో గెలుపొందింది. ఒక మ్యాచ్ రద్దయింది. 2025 సీజన్‌లో రెండు సార్లు కూడా గుజరాత్ టైటాన్స్ నెగ్గింది. ఈ సీజన్‌లో ఇరు జట్లు తొలిసారి ఢీకొంటున్నాయి.

గుజరాత్ టైటాన్స్(అంచనా): సుదర్శన్, గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్, సుందర్, హోల్డర్, తెవాటియా, నిశాంత్, రషీద్ ఖాన్, అర్షద్, కగిసో రబడ, సిరాజ్; **ఇంపాక్ట్ ప్లేయర్:** కిషోర్

సన్‌రైజర్స్ హైదరాబాద్ (అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, క్లాసెన్, నితీష్ రెడ్డి, సలీల్, రవిచంద్రన్, పాట్ కమిన్స్ (కెప్టెన్), శివంగ్ కుమార్, మలింగ, సాకిబ్ హుస్సేన్; **ఇంపాక్ట్ ప్లేయర్:** హర్ష్ దూబే

వన్డే ర్యాంకుల్లో టీమిండియా టాప్

ముంబై: ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా 118పాయింట్లతో మరోసారి నెంబర్ వన్ స్థానాన్ని నిల బెట్టుకుంది. తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. న్యూజిలాండ్ 113 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా, 109 పాయింట్లతో ఆస్ట్రేలియా మూడో ప్లేస్ లో కొనసాగుతోంది. అద్భుతమైన ప్రదర్శనలతో సౌతాఫ్రికా 102 పాయింట్లతో 4వ స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో పాకి స్థాన్(98)ని వెనక్కి నెట్టింది. శ్రీలంక(96), అఫ్గానిస్థాన్(93), ఇంగ్లాండ్(89), బంగ్లాదేశ్(84), వెస్టిండీస్ (74)ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అలాగే ఐర్లాండ్ 54 పాయింట్లతో 11వ స్థానానికి చేరి జింబాబ్వేను వెనక్కి నెట్టేసింది. జింబాబ్వే 53 పాయింట్లతో 12వ స్థానంలో ఉంది. మరోవైపు అమెరికా 46 పాయిం ట్లతో 13వ స్థానానికి ఎగబాకి స్కాట్లాండ్ కంటే ముందుకు వచ్చింది. కాగా ఐసీసీ ప్రకటించిన రూల్స్ ప్రకారం 2027 మార్చి 31వ తేదీ నాటికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ -8లో నిలిచే జట్లు నేరుగా వన్డే వరల్డ్ కప్ 2027కు అర్హత సాధించనున్నాయి. ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వే ఇప్పటికే టోర్నీకి నేరుగా అర్హత పొందినప్పటికీ, దక్షిణాఫ్రికా టాప్8లోనే కొనసాగితే మరో టీమ్ కి ఛాన్స్ లభిస్తుంది.

పంజాబ్‌కు నాలుగో ఓటమి : గెలిచి నిలిచిన ఢిల్లీ

ధర్మశాల: ఐపీఎల్ 2026లో పంజాబ్ ఖాతాలో వరుసగా నాలుగో ఓటమి చేరిం ది. ఢిల్లీ క్యాపిటల్స్ కీలక పోరులో మూడు వికెట్లతో గెలుపొందింది. 211 పరుగుల భారీ టార్గెట్‌ను మరో ఓవర్ మిగిలి ఉండ గానే అందుకుని ప్లే ఆఫ్ అవకాశాలను సజీ వంగా ఉంచుకుంది. అయిదో విజయంతో పది పాయింట్లకు చేరుకుంది.

భారీ లక్ష్య చేధనలో ఢిల్లీ ఆరంభంలో తడబడింది. కేఎల్ రాహుల్(9)ను అవుట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికిన అర్ష దీప్ సింగ్.. అదే ఊపులో సాహిల్ ఫారిఖ్ (13)ను కూడా పెవిలియన్ పంపాడు. మరో ఎండ్‌లో అభిషేక్ పోరెల్(5)ను యష్ ఠాకూర్ క్లీన్ బౌల్డ్ చేయగా, ట్రిస్టన్ స్టబ్స్(13) కొన్నొలీ అద్భుత త్రోకు రనౌట్ అయ్యాడు. దీంతో ఢిల్లీ 74 రన్స్‌కే 4 వికె ట్లు కోల్పోయింది, ఈ దశలో కెప్టెన్ అక్షర్ పటేల్(30 బంతుల్లో 56), డేవిడ్ మిల్లర్ (28 బంతుల్లో 51) ధాటిగా ఆడుతూ విజ యానికి బాటలు వేశారు. చివర్లో అశుతోష్ (24), మాధవ్ తివారీ(18) మెరుపు బ్యాటిం గ్‌తో ఢిల్లీకి విజయాన్ని ఖాయం చేశారు.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్‌కు ఓపెనర్లు ప్రియాంన్ష్ ఆర్య(33 బంతుల్లో 56; 2 ఫోర్లు, 6 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(18)అదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ లోనే రెండు సిక్సర్లు, ఒక ఫోర్, 5 వైడ్లతో కలిపి ఏకంగా 22 పరుగులు రాబట్టారు. ఈ క్రమం లోనే పంజాబ్ కింగ్స్ కేవలం 2.4 ఓవర్లలోనే 50 పరుగుల మైలురాయిని అందుకుంది. ఇక క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే బాదుడు మొదలు పెట్టిన ప్రియాంష్ ఆర్య కేవలం 24 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేశాడు. ఓపెనర్లు అవుటైన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 59; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), కూపర్ కొన్నోలీ(38) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 83 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని జోడించారు. కొన్నోలీ అవుటైన తర్వాత మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్‌లను స్టార్క్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా శ్రేయస్ అయ్యర్ నిలకడగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. చివర్లో సూర్యాంశ్ షెడ్గే(8 బంతుల్లో 21) భారీ షాట్లతో విరుచుకుపడటంతో పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 210కి చేరుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, మాధవ్ తివారీ తలో రెండు వికెట్లు తీసుకోగా, ముకేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

మార్కెట్లపై ప్రధాని మోడీ ప్రకటన ఒత్తిళ్లు

జ్యుయెలరీ షేర్లు భారీ పతనం

నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్,నిఫ్టీ

ముంబయి, మే 11: ఇరాన్ శాంతిప్రతిపాదన లకు ట్రంప్ నో చెప్పడం, ప్రధాని మోడీ బంగా రం కొనవద్దని, పెట్రోడీజిల్ వాడకం పొదుపు చేయాలని కోరుతూ చేసిన ప్రకటనలు స్టాక్ మార్కెట్లను ముంచేసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1312.91 పాయింట్లు క్షీణించి 76,015.28 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 360.30 పాయింట్లు క్షీణించి 23,815.85 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది మూడు ట్రేడింగ్ సెషన్లలోను సెన్సెక్స్ 2.5శాతం, నిఫ్టీ సూచీ 2.1శాతం క్షీణించింది. భారతి ఎయిర్‌టెల్ 4.18శాతం, రిలయన్స్ 3.31 శాతం, హెచ్‌డి ఎఫ్‌సి 2.13శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ ఇలో ట్రేడింగ్ టర్నోవర్ ఒక్కరోజే ఆరులక్షలకోట్లు క్షీణించినట్లుతేలింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ కూడా 1.26శాతంక్షీణిస్తే స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 0.96శాతం దిగజారింది.

మార్కెట్లపరంగా బిఎస్ఇలో కేవలం 1358 కంపెనీలు మాత్రమే పరిగాయి. మూడువేల కంపె నీల షేర్లు క్షీణించాయి. 192షేర్లు స్థిరంగా కొనసా గాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలు వలు 95.31వద్ద ముగిసింది. ముందురోజు చెలా మణి 94.49వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ సెటిల్‌మెం ట్లు రూ.1,51,975కి చేరాయి. కమొడిటీ మార్కె ట్లలో బ్రెంట్ ముడిచమురు జులై సెటిల్‌మెంట్ దరలు 2.25 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 103.54 డాలర్లుగా కొనసాగింది. విదేశీ మార్కెట్లపరంగా ఎస్అండ్‌పి 500సూచీ 0.84శాతంపెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1.71శాతంపెరిగితే డౌజో న్స్ పారిశ్రామిక సగటు 12.19 పాయింటు పెరిగింది. వ్యవసాయేతర ఉపాధి కొలువులు 1.15 లక్షలుగా ఉన్నట్లు తేలింది. 55వేల వరకూ ఉంటాయన్న అంచనాలను అధిగమించింది. అమెరికా నిరుద్యోగిత రేటు 4.3శాతంగా ఉంది.

ఇక ప్రధానిమోడీ చేసిన ప్రకటనతో జ్యుయెలరీ షేర్లుభారీ పతనం చెందాయి. ఏడాదిపాటు బంగారం కొనవద్దంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు జ్యుయెలరీ, బంగారం కంపెనీలపై భారీ ఒత్తిడిని తెచ్చాయి. కల్యాణ్ జ్యుయెలర్స్ 9.23శాతం, సెన్‌కో గోల్డ్ 8.61శాతం క్షీణిస్తే టైటాన్ కంపెనీ 6.83శాతం, స్కై గోల్డ్ అండ్ డైమండ్స్ 6.63శాతం క్షీణించాయి. తంగమయిల జ్యుయె లరీ 5.69శాతం, పిసి జ్యుయెలరీస్ 4.94 శాతం చొప్పున క్షీణించాయి. ఎయిర్‌లైన్స్‌లో ఇండి గో స్టాక్ 4.94శాతం, స్పైస్‌జెట్ 4.72శాతం క్షీణించింది. ఎంసిఎక్స్ ఇండియా 2.92శాతం పెరిగింది. టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ 8.32శాతం, బిర్లా కార్పొరేషన్ 7.15శాతం, డ్రీండ్‌వెల్ నార్టన్ 6.61శాతం, కెనరాబ్యాంకు3.72శాతం, ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ 8.38శాతం చొప్పున క్షీణించా యి. బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్ సైతం7.40శాతం, ఆర్తి సర్ఫాక్టెంట్ 10.82శాతం పతనం అయ్యాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.97శాతం పెరిగాయి.

పెట్రోడీజిల్, గ్యాస్ ధరల పెంపు?

ముంబయి, మే 11: ఇంధనం, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించుకోవాలని, ప్రజా రవాణాను, కార్ పూలింగ్‌ను ఉపయోగించుకోవాలని ప్రధాని మోడీ చేసిన సూచనలు ఇంధన ధరల పెంపును స్పష్టంచేస్తున్నాయి. వర్క్ ఫ్రమ్ హోం, ఆన్‌లైన్ మీటింగ్స్ పెట్టు కోవాలని, ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించుకోవాలని, కార్ల వినియోగం తగ్గించుకుని మెట్రో వంటి పబ్లిక్ రవాణా వ్యవస్థల్ని వాడుకోవాలని సూచించారు. మోడీ వ్యాఖ్యల నేపథ్యంలో దేశ ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యా ధరలు పెరగబోతున్నాయని తెలిసింది. ఇక పశ్చిమాసియా యుద్ధం కారణంగా చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. చమురు సంస్థలకు రోజుకు వెయ్యి కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికే లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. దీంతో ధరలు పెంచాలని కేంద్రాన్ని ఒత్తిడి చేస్తున్నాయి. మంత్రిత్వ శాఖల మధ్య చర్చల నేపథ్యంలో ఇంధన ధరల పెంపు భారీగా ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరల పెంపుపై ఆలోచనలు ప్రారంభించింది. ప్రస్తుతం ఈ త్రైమాసికంలో ఆయిల్ కంపెనీల అండర్ రికవరీలు రూ.2 లక్షల కోట కు చేరే అవకాశం ఉందని, అందులో సుమారు రూ.1 లక్ష కోట్ల నష్టం వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. 24 గంటల్లోనే చమురు ధరలు పెరగవచ్చని వార్తలొస్తున్నాయి. ఆర్థిక, పెట్రోలియం మంత్రిత్వ శాఖలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పెంపు సమయం ప్రపంచ ముడి చమురు పోకడలు, ద్రవ్యోల్బణం, ఆర్థిక ఒత్తిళ్లు, ఇంధన ధరలను సమతుల్యం చేయడానికి ప్రభుత్వం తీసుకునే విధానంపై ఆధారపడి ఉంటుందని వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ముడి చమురు, గ్యాస్, ఎల్‌పీజీలను అధిక ధరకు కొనుగోలు చేస్తున్నప్పటికీ, వినియోగదారులను ఆదుకునేందుకు తుది ఉత్పత్తులను తక్కువ ధరకు అమ్ముతున్నాయని దీనివల్ల రోజుకు రూ. 1,000 కోట్ల వరకు నష్టాలు వస్తున్నాయని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. పెరుగుతున్న నష్టాలను పూడ్చుకోవడానికి ప్రభుత్వ రంగ ఇంధన విక్రయ సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే అవకాశం ఉందని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

28 బోగస్ యాప్‌లు తొలగించిన గూగుల్

ముంబయి, మే 11: కాల్ హిస్టరీ వెల్లడిస్తామని, మీకు కాల్ చేసిన వ్యక్తుల వివరాలను అందిస్తామనే హామీతో ఈ స్పామ్ యాప్‌లను లక్షలాది మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ నకిలీ యాప్‌లకు కాల్ ఫాంటమ్ అని నామకరణం చేసారు. ఈ యాప్‌లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి 73లక్షలకు పైగా డౌన్‌లోడ్ లు నమోదు చేశాయి. ఈ28ఆండ్రాయిడ్ యాప్‌లు ఎలా మోసం చేశాయంటే వినియోగదారుడు ఇచ్చిన ఏ ఫోన్ నెంబర్ ప్రైవేటు కాల్స్, ఎస్సెమ్మెస్ రికార్డులు, వాట్సాప్ కాల్ హిస్టరీని అయినా ఇవ్వగలమని ఈ నకిలీ యాప్స్ నమ్మించాయి. వాస్తవానికి ఈ యాప్‌లు నకిలీ డేటాను సృష్టించి, కల్పిత ఫలితాలను అందిస్తూ, సబ్‌స్క్రిప్షన్ కోసం వినియోగదారుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశాయి. భద్రతా పరి శోధక సంస్థ ఈఎస్ఈటీ వెల్లడించిన ప్రకారం, కాల్‌హిస్టరీ ఆఫ్ ఎనీ నెంబర్ అనే యాప్ గురించి రెడ్డిట్ పోస్టులో గుర్తించిన అనంతరం పూర్తి వివరాలు తెలుసుకోవడానికి విచారణ ప్రారంభించారు. ఇండియన్ గవర్నమెంట్.ఇన్ అనే డెవలపర్ పేరుతో ఈ పోస్టు ఉంది. దీని ప్రకారం వినియోగదారుడు అందించిన ఏ ఫోన్ నెంబర్ కాల్ హిస్టరీనైనా తిరిగి పొందవచ్చు. ఈ యాప్‌నకు భారత ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేదు. ఇది అందించిన కాల్ హిస్టరీ డేటా పూర్తిగా కల్పితమని కూడా రీసెర్చర్స్ గుర్తించారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఇలాంటి మరో 27 యాప్‌లను పరిసోధకులు గుర్తించారు. 2025 డిసెంబర్ 16వ తేదీన ఈ యాప్‌ల గురించి గూగుల్‌కు నివేదించినట్లు ఈఎస్ఈటీ తెలిపింది.

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన 6.6శాతం వృద్ధి

న్యూఢిల్లీ,మే 11: దేశంలోని పట్టణ ప్రాంతాల్లో జనవరి మార్చి త్రైమాసికంలో 6.6శాతం ఉపాధిపెరిగిందని కేంద్ర అర్థగణాంక, పథక అమలు విభాగం సోమవారం ప్రకటించింది. అంతకుముందు త్రైమాసికంలో 6.7శాతం మాత్రమే ఉంది. రెగ్యులర్ వేతనం, లేదా నెలసరి జీతంతో కూడిన ఉపాధి గ్రామీణ ప్రాంతా ల్లో భారీ వృద్ధితో ఉంది. 14.8శాతంనుంచి 15.5శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో 15 ఏళ్లకుపైబడిన వారు ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నట్లు తేలింది. మాధ్యమిక, ప్రాదేశిక రంగాల్లో ఉపాధి కూడా గ్రామీణప్రాంతాల్లోనే ఎక్కువ ఉంది. 15 ఏళ్లకుపైబడిన వారి కార్మిక శక్తి భాగస్వామ్యం రేట్ జనవరి మార్చి త్రైమాసికంలో 55.5శాతంగా ఉంది. అంతకుముందు త్రైమాసికంలో 55.8శాతంకంటే స్వల్పంగా తగ్గింది. మోస్పి వివరాలను బట్టిచూస్తే మహిళల కార్మికశక్తి భాగస్వామ్యం 34.7శాతంగా ఉంది. పట్టణప్రాంతాల్లో వర్కర్ జనాభా నిష్పత్తి కూడా స్థిరంగా 46.9శాతం వద్దనే ఉంది. మంత్రిత్వశాఖ విడుదలచేస్తే పీరియాడిక్ లేబర్‌ఫోర్స్ సర్వే ప్రకారంచూస్తే 15 ఏళ్లకుపైబడిన వారంతా కూడా ఉపాధిరంగంలో చొచ్చుకుపోతున్నారని తెలుస్తోంది. 2024 జనవరి నెలనుంచి పిఎల్ఎఫ్ఎస్ సర్వేకు ప్రామాణికంగా మోస్పి ప్రకటించింది.

మ్యూచువల్ ఫండ్స్‌లోకి 38వేల కోట్ల పెట్టుబడులు

ముంబయి, మే11: ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లోకి గతనెలలో రూ.38,440.20 కోట్ల పెట్టు బడులు వచ్చాయి. అదేమార్చిలో అయితే 40వేల 450.26కోట్లు రాగా ఏప్రిల్‌లో స్వల్పంగా తగ్గిం ది. మొత్తంగా మూచువల్ ఫండ్స్ రంగంలోకి రూ.3.22 లక్షలకోట్లు పెట్టుబడులు వచ్చాయని ఆంఫీ వెల్లడించింది. అదే మార్చిలో రూ.2.39 లక్షలకోట్లు మాత్రమే అందాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ లోనికే ఎక్కువ పెట్టుబడులు రాగా లార్జ్ క్యాప్ ఫండ్స్ రూ.2524.61 కోట్లు వచ్చాయి. మిడ్‌క్యాప్ కేటగిరీలో 6551.40కోట్లు వచ్చాయి. స్మాల్‌క్యాప్‌ఫండ్స్ నికరంగా రూ.6885.90 కోట్లు పెట్టుబడులు ఏప్రిల్‌లోనేవచ్చాయని ఆంఫీ ప్రకటించింది. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి 10వేల 147.85 కోట్లవరకూ నిధులు వచ్చాయి. సెక్టో

రల్, థెమాటిక్ ఫండ్స్ రూ.1949.36 కోట్లు వచ్చినట్లు మూచువల్‌ఫండ్స్ సంస్థల సంఘం ఆంఫీ తెలిపింది. డెట్స్ రంగంలోకి కూడా రూ.2.47 లక్షల కోట్లు ఏప్రిల్‌నెలలో పెట్టుబడు లుగా వచ్చాయి. రాత్రికిరాత్రే రూ.31,420.45 కోట్లు వచ్చాయి. ఇక లిక్విడ్‌ఫండ్స్ రూ.1.65 లక్షలకోట్లు రాగా సిప్ పెట్టుబడులు రూ.31,115 కోట్లుగాఉ న్నాయి. ఇక హైబ్రిడ్ పాసివ్‌ఫండ్స్ రూ.20,565.24కోట్లుగా ఉన్నట్లు ఆంఫీ ప్రక టించింది. ఆర్బిటేజ్‌ఫండ్స్ రూ.12,378.46 కోట్లుగా ఉన్నాయి గోల్డ్ ఈటిఎఫ్‌లలోకి కూడా 3040.31కోట్లు పెట్టుబడుల రూపంలో వచ్చి నట్లు తేలింది. ఇక కొత్తగా ఫండ్ ఆఫర్లు 11 వరకూ ఉన్నాయి. మొత్తం రూ.828 కోట్లు వచ్చాయి. ముందునెలతో పోలిస్తే అన్నివిభాగా ల్లోను కొంతమేర తగ్గినట్లు తేలింది. పశ్చిమాస యా ఉద్రిక్తతలు, ఇంధన పొదుపు సూత్రాలు, ధరల పెంపు సంకేతాలతో పెట్టుబడులు కొంత మేర మార్చినెలతో పోలిస్తే సన్నగిల్లాయి. ఇక పసిడిఈటిఎఫ్‌లలోకి కూడా3040.3 కోట్ల పెట్టు బడులువచ్చాయి. ఫ్రిబవరిలో ఇన్వెస్టర్లు 2266 కోట్లు పెట్టుబడులుపెడితే, నికరంగా గోల్డ్ ఇటిఎఫ్‌లలో 34శాతంపెట్టుబడులు పెరిగాయి.

86% ఉద్యోగులు ఎఐ వినియోగిస్తున్నా రాబడి తక్కువే!

ముంబయి, మే 11: భారతదేశంలోని కార్యాల యాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం గణనీయంగా పెరిగింది. దేశంలో దాదాపు 86 శాతం మంది ఉద్యోగులు తమ రోజువారీ పనిలో ఏఐని వాడుతున్నప్పటికీ, దానిపై పెట్టిన పెట్టుబ డికి తగిన రాబడి అంచనాలకు తగ్గట్టుగా ఉందని కేవలం 35 శాతం మంది మాత్రమే సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచ సగటు 22శాతం కంటే భారత్ మెరుగ్గా ఉండటం గమనార్హం. ఈ వివరా లను టెక్నాలజీ నిపుణుల సంస్థ ఇసాకా సోమ వారం వెల్లడించింది. భారత్‌లోని 49శాతం సంస్థ లు ఇప్పుడు పూర్తిస్థాయి, అధికారిక ఏఐ విధా నాన్ని కలిగి ఉన్నాయి. 2025లో ఇది 32 శాతం గా ఉండగా, ఇప్పుడు గణనీయంగా పెరిగింది. ప్రపంచ సగటు 38 శాతంతో పోలిస్తే ఇది అధి



కం. అయినప్పటికీ దేశంలోని 23శాతం సంస్థలు పరిమిత విధానాలతోనే సరిపెడుతుండగా, 20 శాతం సంస్థల్లో అసలు ఎలాంటి ఏఐ పాలసీ లేకపోవడం గమనార్హం. రోజువారీ పనుల్లో ఏఐ భాగమైనప్పటికీ పాలన, కార్యాచరణ సంసిద్ధతలో ఇంకా వెనుకబాటుతనం కనిపిస్తోందని నివేదిక పేర్కొంది. రాబడి విషయంలో ఉద్యోగుల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. 21 శాతం మంది రాబడి గురించి చెప్పడానికి ఇది చాలా తొందర పాటు అవుతుందనిచెప్పారు. మరో 21 శాతం మంది ఇప్పటివరకు పరిమిత రాబడి మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇంకో 18 శాతం మందికి రాబడిపై ఎలాంటి అవగాహన లేదని తేలింది. భారతీయ ఉద్యోగులు ప్రధానంగా ఉత్పాదకత పెంచుకోవడానికి 56శాతం, పునరావృతమయ్యే పనులను ఆటోమేట్ చేయడానికి 55శాతం, కంటెంట్ రాసేందుకు 51శాతం, భారీ డేటాను విశ్లేషించడానికి 42శాతం ఏఐని ఉపయోగిస్తు న్నట్లు సర్వేలో తేలింది. సర్వేలో పాల్గొన్న వారిలో 82 శాతం మంది తమ వృత్తికి ఏఐ నైపుణ్యాలు చాలా అవసరమని భావిస్తున్నారు. రాబోయే 12 నెలల్లో తమ సంస్థలో ఏఐ సంబంధిత ఉద్యోగాలు పెరుగుతాయని 57 శాతం మంది అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.